


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 17 | సంచిక 156
ఆదివారం | 31 మార్చి 2024 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ పంచమి సా.5.35, అనూరాధ సా.6.50 వర్జ్యం రా.12.28 నుంచి 2.06 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 నుంచి

## ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు



6 లో

● గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ దళాలు ● కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా అమెరికా ఫైటర్ జెట్‌ల సరఫరా ● వెల్లడిస్తున్న అంతర్జాతీయ నివేదికలు

## ఏపీ డీఎస్సీ వాయిదా!



2 లో

● ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని ఈసీ ఆదేశం ● దీంతో జూన్ 4 తర్వాతే డీఎస్సీ పరీక్షలు జరిగే అవకాశం ● అలాగే టెట్ పరీక్షా ఫలితాలను కూడా విడుదల చేయకూడదని ఈసీ వెల్లడి

# పీవీకి భారతరత్న

## భారతరత్న అవార్డును స్వీకరించిన పీవీ నరసింహారావు కుటుంబం

● అవార్డు స్వీకరించిన కొడుకు ప్రభాకర్ రావు ● ఈసారి ఐదుగురికి భారతరత్న ప్రదానం ● నలుగురికి మరణానంతరం భారతరత్న అవార్డు ● పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ



6 లో

దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానోత్సవం శనివారం నిర్వహించారు. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు.

## రాజ్‌నాథ్ అధ్యక్షతన బీజేపీ మేనిఫెస్టో కమిటీ



● 27 మందితో కమిటీని ప్రకటించిన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ● కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్‌గా పీయూష్ గోయెల్ ● తెలుగు రాష్ట్రాల ప్రతినిధులకు దక్కని చోటు

వివరాలు-6లో



3 లో

## సీఎం రేవంత్ రెడ్డి

# తర్జనభర్జన

● సామాజిక న్యాయంపై రేవంత్ రెడ్డి దృష్టి ● నాలుగు స్థానాలపై కొనసాగుతున్న ఉత్కంఠ ● ఆచితూచి అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి

మరో నాలుగు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం అనే అంశం తెరమీదకి రావడంతో టికెట్లు కేటాయించే విషయంలో ముఖ్యమంత్రి కర్జనభజన పడుతున్నారు.

## తెలంగాణలో భానుడి భగభగలు



3 లో

● సాధారణం కన్నా 3 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వైనం ● రేపటి నుంచి 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గాంధీజీ కలలు కన్న

# గ్రామ స్వరాజ్యం

● ప్రతి ఇంటి తలుపు తట్టి సంక్షేమం అందించాం ● గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించండి ● రైతు భరోసా, ఆర్బీకేల ద్వారా రైతన్నలకు అండగా ఉన్నాం ● నాడు-నేడుతో బడుల రూపురేఖలు మారాయి ● ప్రతీరంగంలో.. ప్రతీ దశలోనూ మార్పు కనిపిస్తోంది ● మంచి కొనసాగాలంటే మీ బిడ్డకు తోడుగా ఉండండి ● ఏపీ సీఎం వైఎస్ జగన్




2 లో

## అధికారంలోకి రాగానే

# మెగా డీఎస్సీ

● ఈసారి జగన్‌ను ప్రజలు ఓడించడం ఖాయం ● శ్రీకాళహస్తి ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగం ● ఛార్జీలు పెంచకుండా కోతలు లేని విద్యుత్ ఇచ్చామన్న టీడీపీ అధినేత ● ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపినట్లు వెల్లడి ● రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశామన్న చంద్రబాబు ● మన సభలు జనంతో కళకళ.. జగన్ సభలు వెలవెల అంటూ ఎద్దేవా

ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌దని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు.



2 లో

## అంతా ఇంతే!




వెళ్తూ వెళ్తూ ఈ పుస్తకం కూడా తీసుకెళ్లండి సార్

## వైసీపీ ఫ్యాన్‌కు

# సౌండ్ ఎక్కువ, గాలి తక్కువ

● చేబ్రోలు విజయభేరి సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ ● వారాహికి అనుమతి తీసుకోలేదంటూ అడ్డుకున్న పోలీసులు ● చిన్న వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టీకరణ ● పాదగయ క్షేత్రం శక్తిపీఠంలో వారాహి వాహనానికి పూజ కూడా వాయిదా ● ఎలాంటి రోడ్ షో లేకుండానే నేరుగా సభాస్థలికి పవన్ కళ్యాణ్

జనసేనాని ప్రచారానికి పిఠాపురం నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే మరికాసేపట్లో పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రారంభమవుతుంది అనే సమయంలో పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ప్రచార రథం వారాహికి అనుమతి లేదని పోలీసులు తెలిపారు. వారాహికి అనుమతి తీసుకోలేదని.. ప్రచారంలో చిన్న వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టం చేసిన నేపథ్యంలో పాదగయ క్షేత్రం శక్తిపీఠంలో వారాహి వాహనానికి పూజ కూడా వాయిదా పడింది.



2 లో

## రాష్ట్ర ప్రయోజనాలను

# జగన్ తాకట్టు పెట్టారు

● ఏపీలో కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలను ఆవిష్కరించిన షర్మిల ● విజయవాడలో కాంగ్రెస్ పార్టీ సమావేశం ● గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన షర్మిల ● ఏపీలో ఆ రెండు పార్టీలు మోడీకి బానిసలని విమర్శలు

కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రాంతీయ పార్టీల తరహాలో ఎంపిక జరగదని అన్నారు.



2 లో



# ఆయన నాకు దేవుడితో సమానం : విజయసాయిరెడ్డి

● నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి ● కందుకూరు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన విజయసాయి ● మహీధర్ రెడ్డి తనకు చేసిన మేలు మర్చిపోలేనని వ్యాఖ్య

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నెల్లూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో ఆయన పూర్తిగా నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని ప్రతి ఊరు తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కందుకూరులో పిలిస్తే పలికే దేవుడిగా మహీధర్ రెడ్డి అన్నను ప్రజలు కొలుస్తారని కొనియాడారు. ఆయన తనకు చేసిన మేలు జీవితంలో మర్చిపోలేనని చెప్పారు. ఆయన తనకు గురువుతో సమానమని అన్నారు. మహీధర్ రెడ్డి కందుకూరులో పోటీ చేయాలని తాను కోరుకున్నానని... అయితే సోషల్ ఇంజినీరింగ్ లో భాగంగా పార్టీ అధినేత జగన్ బీసీ అభ్యర్థికి టికెట్ కేటాయించారని విజయసాయి తెలిపారు. భవిష్యత్తులో కూడా మహీధర్ రెడ్డి ఆలోచనల మేరకే కందుకూరులో పాలన ఉంటుందని చెప్పారు. మహీధర్ రెడ్డి ప్రజా సేవలోనే ఉండాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి పార్టీ గౌరవిస్తుందని హామీ ఇచ్చారు.

# గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం

● ప్రతి ఇంటి తలుపు తట్టి సంక్షేమం అందించాం ● గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించండి ● రైతు భరోసా, ఆర్బీకేల ద్వారా రైతన్నలకు అండగా ఉన్నాం ● నాడు-నేడుతో బడుల రూపురేఖలు మారాయి ● ప్రతీరంగంలో.. ప్రతీ దశలోనూ మార్పు కనిపిస్తోంది ● మంచి కొనసాగాలంటే మీ బిడ్డకు తోడుగా ఉండండి ● ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : గతంలో లంచాల పాలన ఉండేదని, గత 58 నెలలుగా వివక్ష లేకుండా పాలన కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. ఎన్నిలక ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం సీఎం జగన్ బస్సు యాత్ర శనివారం ఉదయం తుగ్గలికి చేరుకుంది. అక్కడి ప్రజలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. ఈ 58 నెలల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగింది. తుగ్గలి, రాతన పరిధిలో 10 వేల జనాభా ఉంది. ఈ రెండు గ్రామాల సచివాలయాల పరిధిలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నగదు జమ చేశాం. గతంలో ఏ పథకం కావాలన్నా లంచాలు అడిగే పాలన చూశారు. కానీ, వైఎస్సార్‌సీపీ పాలనలో కులం, మతం, ప్రాంతం చూడకుండా సాయం చేశాం. బటన్ నొక్కడం ద్వారా నేరుగా తుగ్గలి, రతన గ్రామాల్లో 95 శాతం ఇళ్లకు లబ్ధి చేకూరింది. తుగ్గలిలో గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపట్టాం. జగనన్న విద్యాదీవెన ద్వారా రెండు గ్రామాలకు రూ.2 కోట్లకు పైగా నిధులు అందించాం. ఒక్క తుగ్గలి పరిధిలో వివిధ పథకాల రూపంలో రూ. 29 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు చేశాం. రాతన గ్రామానికి పథకాల రూపంలో రూ. 26 కోట్లు 59 లక్షలు అందజేశామని సీఎం జగన్ చెప్పారు. మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం చేసి చూపిస్తున్నా మని,వలంటీర్ల ద్వారా ప్రతీ పథకం ఇంటి వద్దకే అందేలా చూస్తున్నామన్నారు.

తెలుగుదేశం పార్టీ నుంచి భారీగా చేరికలు : పత్తికొండ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడీపీ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో టీడీపీ కీలక నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీ సీనియర్ నేత మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వై.నారాయణ, మాజీ ఎంపీపీ, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె కొల్లప్ప, టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ టి సత్యప్ప, జనరల్ సెక్రటరీ(కంబదూరు) పి ఆనంద్ చౌదరి, కళ్యాణదుర్గం రూరల్ జనరల్ సెక్రటరీ కె మల్లిఖార్జున, జనరల్ సెక్రటరీ(శెట్టూరు) ఆదిశేషు, కళ్యాణదుర్గం రూరల్ ఎంపీటీసీ బి. ఓబయ్య, కంబదూరు మాజీ జెడ్పీటీసీ అభ్యర్థి మంజునాథ్ చౌదరి, శెట్టూరు మాజీ మండల పార్టీ కన్వీనర్ పి రంగనాథ్ శెట్టి పార్టీలో చేరారు.

## ఆర్యవైశ్యులంతా సీఎం జగన్ వెంటే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం నియోజక వర్గంలోని స్థానిక 32వ డివిజన్ అయోధ్య నగర్ రామలింగేశ్వర పేట తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ కో అప్షన్ సభ్యురాలు గుండె శుభాషిణి, డివిజన్ ఇంచార్జ్ గుండె సుందర్ పాల్ మరియు తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్దిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ డివిజన్ పర్యటనలో భాగంగా 32 వ డివిజన్ లో పర్యటించడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఫ్యాన్ కి ఓటు వేస్తామని చెవ్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులంతా సీఎం జగన్ వెంటే ఉన్నారన్నారు. బోండా ఉమా కుల,మతాల మధ్య విద్వేషాలు రెచ్చకొడుతున్నాడన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ కులమతాలకు అతీతంగా పాలనందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారు

● ఏపీలో కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలను ఆవిష్కరించిన షర్మిల ● విజయవాడలో కాంగ్రెస్ పార్టీ సమావేశం ● గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన షర్మిల ● ఏపీలో ఆ రెండు పార్టీలు మోడీకి బానిసలని విమర్శలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రాంతీయ పార్టీల తరహాలో ఎంపిక జరగదని అన్నారు. విజయవాడలోని కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కాంగ్రెస్ నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ, టీడీపీ ప్రధాని మోడీకి బానిసలుగా మారాయని ఆరోపించారు. ప్రత్యేక హోదా, పోలవరం, ఏ విషయంలోనూ ఏపీకి న్యాయం జరగలేదన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్టేనన్నారు. ప్రత్యేక హోదా కోసం జగన్ మూకుమ్మడి రాజీనామాలని చెప్పి డ్రామా చేశారని విమర్శించారు. 23 మంది వైసీపీ ఎంపీలు ఒక్కరోజు కూడా హోదా గురించి మాట్లాడలేదన్నారు. రాష్ట్రాన్ని, ప్రజల ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదేళ్ల ప్రత్యేక హోదా ఇస్తుందని, ఒక్కో మహిళకు ఏడాదికి రూ.లక్ష ఇచ్చేలా మహాలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తూ పెట్టుబడిపై 50శాతం అధికంగా మద్దతు ధర ఇచ్చే పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వృ ఎద్ధులకు నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు.


## ఏపీలో పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను తప్పించిన ఈసీ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ల విషయంలో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను తప్పించింది. హైకోర్టు ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఈఓ ముకేశ్ కుమార్మీనా వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నన్ని రోజులు వాలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ లను కలెక్టర్ వద్ద డిపాజిట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నగదు పంపిణీ పథకాల్లో ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకోవాలని సూచించారు. కాగా, మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ నేతృత్వంలోని 'సిటిజన్ ఫర్ డెమోక్రసీ' (సీఎఫ్డీ) నగదు పంపిణీలో ఎట్టి పరిస్థితుల్లో వాలంటీర్ల పాత్ర లేకుండా చూడాలని హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. సీఎఫ్డీ ఫిర్యాదును కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు ముకేశ్ కుమార్మీనా తెలిపారు.

# అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ

● ఈసారి జగన్‌ను ప్రజలు ఓడించడం ఖాయం ● శ్రీకాళహస్తి ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగం ● ఛార్జీలు పెంచకుండా కోతలు లేని విద్యుత్ ఇచ్చామన్న టీడీపీ అధినేత ● ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపినట్లు వెల్లడి ● రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశామన్న చంద్రబాబు ● నెల్లూరులో ఓ ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని భావించానని వ్యాఖ్య ● మన సభలు జనంతో కళకళ.. జగన్ సభలు వెలవెల అంటూ ఎద్దేవా



శ్రీకాళహస్తి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజలు జగన్ బెండ్ తీయడం ఖాయమైందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 8 డీఎస్సీలు పెట్టా. ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ వేయలేని పాలన జగన్‌దని విమర్శించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పదవి ఉంటే ఒదిగి పనిచేసిన వ్యక్తి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. ప్రజాగళం సభలు జనంతో కళకళలాడుతుంటే సిద్ధం సభలు వెలవెలబోతున్నాయి. జగన్ ఓ విధ్వంసకారుడు, అహంకారి, అవినీతిపరుడు. రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేశాం. తిరుపతి, చెన్నైలో విమానాశ్రయాలు ఉన్నాయి. నెల్లూరులో కూడా ఓ విమానాశ్రయం నిర్మించాలని భావించా. రేణిగుంటలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేశాం. మనం పరిశ్రమలు తెస్తే వైకాపా నేతలు వాటి నుంచి వసూళ్లు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి, తిరుపతి, కాణిపాకం కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాం. స్మగ్లర్లకు వైకాపా టికెట్లు ఇచ్చింది. టీడీపీ హయాంలో కోతలు లేని కరెంట్ ఇచ్చాం. ఎస్సీ ఎమ్మెల్యేలందరినీ మార్చడం జగన్ మార్క్. తన సామాజిక వర్గానికే డబుల్ ప్రమోషన్ ఇవ్వడం ఆయన మార్క్. ఐదేళ్లుగా గాడితప్పిన పాలనను మేం వచ్చాక సరిచేస్తాం. రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. అభివృద్ధి అంటే పేదవాడి ఆదాయం పెరగాలి. మద్య నిషేధం అన్నారు. దానిపైనే రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. మా హయాంలో సంక్షేమానికి 19.5శాతం ఖర్చు చేశాం. వైసీపీ హయాంలో సంక్షేమానికి 13.5 శాతం ఖర్చు చేశారని విమర్శించారు.



అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి : జగన్ ఇంటికి పోవడం ఖాయమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. ప్రొద్దుటూరు ప్రజాగళం ప్రచార సభలో చంద్రబాబు ప్రసంగించారు. జగన్‌కు రాయలసీమ అంటే హింస, హత్యా రాజకీయాలు. టీడీపీకి సీమ అంటే నీళ్లు, ప్రాజెక్టులు, పరిశ్రమలు. రైతును రాజు చేయడం తెదేపా సంకల్పం. పులివెందుల ప్రజలు కూడా జగన్‌ను నమ్మేది లేదంటున్నారు. విపరీతమైన మార్పు వచ్చింది. ట్రెండ్ మారింది.. వైసీపీ బెండు తీస్తారు. వైసీపీ నేతల దాడులకు తెదేపా కార్యకర్తలు భయపడలేదు. కడపకు స్టీల్‌ప్లాంట్ వచ్చి ఉంటే వేలమందికి ఉద్యోగాలు వచ్చేవి. శంకుస్థాపనలు కాదు. ప్రారంభోత్సవాలు జరగాలి. రాయలసీమకు మేం కియా మోటార్స్ తీసుకొచ్చాం. కరవుసీమలో తయారైన 12 లక్షల కార్లు ప్రపంచంలో పరిగెడుతున్నాయి. నా బ్రాండ్ కియా మోటార్స్ తేవడం.. జగన్ బ్రాండ్ వేసిన స్టీల్‌ప్లాంట్‌కు మళ్లీ శంకుస్థాపన చేయడం..! పరిశ్రమలు తేకపోగా.. ఉన్నవాటిని తరిమేశారు. జగన్‌కు నీటి విలువ, ప్రాజెక్టుల గురించి తెలుసా..? రాయలసీమకు నీళ్లిస్తే కోనసీమ కంటే మిన్నగా తయారవుతుంది. కృష్ణా జలాలు రాయలసీమకు తీసుకురావాలనేది నా కల. పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లు రాయలసీమకు తీసుకురావాలి. ఆ సంకల్పంతోనే 72 శాతం పనులు పూర్తి చేశాం. ఈ ఐదేళ్లలో రాయలసీమలో ఒక్క కంపెనీ అయినా వచ్చిందా..? రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. క్విట్ జగన్.. సేవ్ రాయలసీమ నినాదం కావాలి. ఈ అసమర్థ, అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఏపీ డీఎస్సీ వాయిదా!



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) నిర్వహణపై సందిగ్ధతకు తెర పడింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో డీఎస్సీ వాయిదా పడింది. నేటి నుంచి ఏప్రిల్ 30 వరకు డీఎస్సీ ఎగ్జామ్స్ జరగాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని ఈసీ ఆదేశించింది. దీంతో జూన్ 4 తర్వాత డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 20 నుంచి పరీక్షా కేంద్రాల వెబ్ ఆప్షన్లు, 25 నుంచి హాల్ టికెట్ల డౌన్లోడ్ జరగాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు పరీక్ష కేంద్రాల వెబ్ ఆప్షన్ ఎంపికకు అవకాశం ఇవ్వలేదు. ఇక శనివారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏపీలో డీఎస్సీ వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు డీఎస్సీని వాయిదా వేయాలని సీఈసీ స్పష్టం చేసింది. అలాగే ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను కూడా విడుదల చేయకూడదని ఈసీ వెల్లడించింది.

## ఏం పాపం చేశానని నాకు టికెట్ ఇవ్వలేదు?

● 26 రోజులుగా నాకు నిద్ర లేదు ● వైసీపీ నుంచి తనకు ఆఫర్లు వచ్చాయన్న బండారు ● తన కట్టె కాలేంత వరకు టీడీపీలోనే ఉంటానని వ్యాఖ్య



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి ఈసారి టికెట్ దక్కని సంగతి తెలిసిందే. దీంతో, ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఆయన పార్టీని వీడి వైసీపీలో చేరుతున్నారనే ప్రచారం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నుంచి తనకు ఆఫర్లు వచ్చాయని... అయితే ఆ ఆఫర్లను తాను తిరస్కరించానని చెప్పారు. తాను టీడీపీలోనే కొనసాగుతానని... తన కట్టె కాలేంత వరకు తాను పసువు జెండా మోస్తూనే ఉంటానని అన్నారు. తన చితి మీద కూడా పసువు జెండా వేసి దహన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఈరోజు ఆయన టీడీపీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ రాకపోవడం బాధ కలిగించిందని బండారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానని... తాను ఏం పాపం చేశానని టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. పార్టీలు మారిన నేతలకు టికెట్ కేటాయించారని అన్నారు. తాను పోటీ చేయకుండా కొందరు నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. గత 26 రోజులుగా తనకు నిద్ర లేదని తెలిపారు. తనపై జగన్ ప్రభుత్వం 11 కేసులు పెట్టినా భయపడలేదని... ప్రభుత్వంపై పోరాటం చేశానని చెప్పారు. తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# వైసీపీ ఫ్యాన్‌కు సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ..

● చేబ్రోలు విజయభేరి సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ ● వారాహికి అనుమతి తీసుకోలేదంటూ అడ్డుకున్న పోలీసులు ● చిన్న వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టీకరణ ● పాదగయ క్షేత్రం శక్తిపీఠంలో వారాహి వాహనానికి పూజ కూడా వాయిదా ● ఎలాంటి రోడ్ షో లేకుండానే నేరుగా సభాస్థలికి పవన్ కళ్యాణ్



పిఠాపురం.. జనసేనాని ప్రచారానికి పిఠాపురం నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే మరికాసేపట్లో పవన్ కళ్యాణ్ ప్రచారం ప్రారంభమవుతుంది అనే సమయంలో పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. పవన్ కళ్యా ప్రచార రథం వారాహికి అనుమతి లేదని పోలీసులు తెలిపారు. వారాహికి అనుమతి తీసుకోలేదని.. ప్రచారంలో చిన్న వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తామని స్పష్టం చేసిన నేపథ్యంలో పాదగయ క్షేత్రం శక్తిపీఠంలో వారాహి వాహనానికి పూజ కూడా వాయిదా పడింది. దీంతో పవన్ కళ్యాణ్ రోడ్ షో లేకుండా చేబ్రోలు చేరుకుని విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ వేరే వాహనంపై నుంచి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై సంచలన కామెంట్స్ చేశారు.

పవన్ మాట్లాడుతూ



ఒంటరి ఉద్యమం చేస్తున్నాను దశాబ్ద కాలం నుండి చేతులు జోడించి అడుగతున్నాను నన్ను గెలిపించండి. నేను మీకోసం నిలబడతాను. సమస్యలపై వైసీపీ నేతలను నిలదీయాలి. మద్యాన్ని నేషేధిస్తామని చెప్పి జగన్ అధికారంలోకి వచ్చారు. నాణ్యమైన మద్యం అమ్మకపోవడంతో చాలా మంది చనిపోతున్నారు. ఏపీలో రోజుకు రూ.70 కోట్ల మద్యం అమ్మకాలు చేస్తున్నారు. లిక్కర్ లో జగన్, పవర్ స్టార్ బ్రాండ్స్ ఉన్నాయి మద్యం ద్వారా వచ్చిన ఆదాయం జగన్ జేబుల్లోకి వెళ్తోంది. వైసీపీ ఫ్యాన్ కు సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ. జగనే అసలు పెత్తందారు అన్నారు.

పిఠాపురంలోనే ఇల్లు తీసుకుంటాను. పిఠాపురం నియోజకవర్గం సమస్యలు తీరుస్తా. నేను పారిపోను.. సమస్యలను పరిష్కరిస్తా.. నన్ను నమ్మండి. వైసీపీ కావాలా కూటమి కావాలో మీరో నిర్ణయం తీసుకోండి. సమస్యలు పరిష్కరించి ఉంటే పవన్ వచ్చే వాడు కాదు. పొత్తు ధర్మం ప్రకారం వర్మ పోటీ నుంచి తప్పుకుని.. సహకరించినందుకు ధన్యవాదములు. నన్ను ఓడించడానికి జగన్ మండలానికో నాయకుడ్ని పెట్టాడనా విమర్శించారు. నేను మీ భావోద్వేగాలు గౌరవించే వ్యక్తిని. పిఠాపురం కేంద్రంగా రాష్ట్ర రాజకీయాలు చేస్తాను. గెలవగానే పిఠాపురంలో వైద్య వ్యవస్థ బాగు చేస్తాను. కేంద్రంలో దేవాలయాలకు ప్రత్యేక స్కీం ఉంది, కానీ మన పిఠాపురం కోసం వైసీపీ ఆ స్కీం ఉపయోగించలేదు. నేను పిఠాపురం దేవాలయాల అభివృద్ధి కోసం రూ.70 నుండి రూ.100 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాను. జాతీయ పర్యాటక ప్రాంతంగా చేస్తాను. నాకు జగన్ లా తాతగారి గనులు లేవు, సాదారణ మధ్యతరగతి కానిస్టేబుల్ కొడుకును, మా అన్నయ్య చిరంజీవి నేర్పించిన యాక్టింగ్ ట్రైనింగ్ ద్వారా కష్టపడి పనిచేసి ఈ స్థాయికి వచ్చాను. నేను ఇక్కడ ఎంఎల్ఏ అయ్యాక కాకినాడ డాన్ ఎలా పిఠాపురంలో అడుగుపెట్టి దోపిడీలు, దౌర్జన్యాలు చేస్తాడో చూద్దాం అని పవన్ అన్నారు.

మరోవైపు పోలీసుల తీరుపై జనసైనికులు మండిపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ వారాహికి ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నారు. అయితే నిర్ణీత సమయంలోగా అనుమతి చేసుకోకపోవటంతోనే వారాహికి పర్మిషన్ రాలేదని పోలీసులు చెప్తున్నారు. ఏదేమైనా పవన్ ఎన్నికల ప్రచారానికి ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా వారాహికి అనుమతి నిరాకరించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఎస్వీఎస్ఎన్ వర్మ ఇంటికి పవన్ కళ్యాణ్..**

అంతకుముందు పిఠాపురం చేరుకున్న పవన్ కళ్యాణ్.. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఇంటికి వెళ్లారు. వర్మ తల్లి దగ్గర నుంచి ఆశీస్సులు తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో పిఠాపురం సీటును వర్మ కూడా ఆశించారు. అయితే పొత్తులో భాగంగా ఈ స్థానం నుంచి జనసేనాని పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో వర్మ అసంతృప్తికి గురికాగా.. చంద్రబాబు పిలిపించి సముదాయించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ తరుఫున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వర్మ అంగీకరించారు. ఈ క్రమంలోనే వర్మ ఇంటికి వెళ్లిన పవన్ కళ్యాణ్.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తామని వర్మకు హామీ ఇచ్చారు. తన కోసం వర్మ త్యాగం చేశారని చెప్పుకొచ్చారు.

## ప్రజా ప్రతినిధులు ప్రశ్నించాలి



పశ్చిమగోదావరి: ప్రజా ప్రతినిధులు ప్రశ్నించాలని వ్యాపార ధోరణితో ఉండడం సరైన పద్ధతి కాదని స్వతంత్ర అభ్యర్థి తెలుగుదేశం పార్టీ రెబల్ వేటుకూరి వెంకట శివరామరాజు విమర్శించారు. ఆకివీడు మండలం పెదకాపవరంలో స్వతంత్ర అభ్యర్థి వేటుకూరు వెంకట శివరామరాజు విస్తృతగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గతంలో తాను మాజీ ఎమ్మెల్యేగా ఉండగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు.తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని 2024 ఎలక్షన్లో గెలిపించాలని అక్కడ ప్రజలను కోరారు. శివరామరాజు మాట్లాడుతూ నేడు రైతులు, భవన కార్మికులు, కూలీలు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇసుక ధర విపరీతంగా పెరిగిందని,నిత్యవసర సరుకులు సామాన్యుడికి అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. తన స్వతంత్ర అభ్యర్థిగా పేదవాడు ఇల్లునిర్మాణం చేసుకునే విధంగా పోరాడుతానని తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శివరామరాజు అనుచరులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు జిల్లాల పర్యటనకు కేసీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రేపటి నుంచి జిల్లాల్లో పర్యటించనున్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలను... అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులను పరామర్శిస్తారు. బీఆర్ఎస్ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పిస్తారు. తన పర్యటనలో భాగంగా రేపు ఆయన సూర్యాపేట, నల్గొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటిస్తారు.

కేసీఆర్ రేపటి షెడ్యూల్ ఇదీ

కేసీఆర్ ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయలుదేరుతారు. మొదట జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంటపొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1:30 గంటలకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో లంచ్ చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి నల్గొండ జిల్లాకు బయలుదేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని అక్కడ ఎండిపోయిన పంటలను పరిశీలిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయలుదేరి వెళ్తారు. రోడ్డు మార్గంలోనే ప్రయాణించి రాత్రి ఏడు గంటలకు ఎర్రవెల్లి చేరుకుంటారు.

# కరెంటు కోత ఉండొద్దు

● తాగునీటి కొరతను అధిగమించాలి ● వేసవికి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలి

● అధికారులకు ముఖ్యమంత్రి అత్యవసర ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్ కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకు ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని అభినందించారు.

గత ఏడాదితో పోలిస్తే డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుంది. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది (2023) జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగింది. గత ఏడాది మార్చి 14న 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడింది.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### రేపు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. కాంగ్రెస్ పార్టీ 13 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో నాలుగు పెండింగ్లో ఉన్నాయి. ఈ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులను ఫైనల్ చేయడానికి రేపు ఢిల్లీ వెళ్లనున్నారు. అధిష్ఠానంతో మాట్లాడి, ఆశావహులపై చర్చించి అభ్యర్థుల ప్రకటన చేయనున్నారు. పెండింగ్లో ఉన్న నియోజకవర్గాలకు సంబంధించి నేతల నుంచి స్క్రీనింగ్ కమిటీ అభిప్రాయాలను సేకరించింది. పోటీ ఎక్కువగా ఉండటంతో రేపు అధిష్ఠానంతో చర్చించి పేర్లు ఖరారు చేస్తారు.

# ముఖ్యమంత్రి తర్జనభర్జన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మరో నాలుగు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో సామాజిక న్యాయం అనే అంశం తెరమీదకి రావడంతో టికెట్ లు కేటాయించే విషయంలో ముఖ్యమంత్రి కర్జనభజన పడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నారు. లోక్ సభ ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ముగ్గురితో కూడిన కమిటిని రేవంత్ రెడ్డి శనివారం ప్రకటించారు. అయితే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ భారీగా పోటీ ఉంది.

కాంగ్రెస్ ఇప్పటికే 13 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే పార్టీ ఉన్నవారికి కాదని.. పారాచూట్ నేతలకు టికెట్లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంత మంది నేతలు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం లేదని మండిపడుతున్నారు. దీంతో టీపీసీసీ ఓ కమిటి వేయాలని నిర్ణయించింది. దాని ప్రకారమే కమిటీ వేశారు. అయితే 4 స్థానాలు మినహా అభ్యర్థులందరినీ ప్రకటించిన తర్వాత ఈ కమిటి ఎందుకని కొంత మంది ప్రశ్నిస్తున్నారు.

పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృాఎష్ణ, మల్కాజ్ గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి డాక్టర్ మల్లు రవి, నల్గొండ నుంచి రఘువీర్ రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కర్, మహబూబాబాద్(ఎస్టీ) నుంచి బలరామ్ నాయక్, మహబూబ్ నగర్ నుంచి వంశీ చందర్ రెడ్డి, ఆదిలాబాద్ (ఎస్టీ) నుంచి ఆత్రం సుగుణ, నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్ రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు, భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేయనున్నారు.

అయితే అభ్యర్థులు అత్యధికం రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. సామాజి వర్గాల వారిగా చూస్తే ముదిరాజ్ కు ఒకటి, మున్నూరుకాపుకు ఒకటి ఇచ్చారు. గౌడ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదు. ఇంకా కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. వరంగల్ నుంచి దొమ్మాట సాంబయ్య, నమిళ్ల శ్రీనివాస్, కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రావు, తీన్మార్ మల్లన్న పేరు వినిపిస్తోంది.

# దుర్మార్గపూరిత ప్రచారం

టీవీ, సోషల్ మీడియా ఛానళ్లకు లీగల్ నోటీసులు పంపించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేవలం తనను, తన కుటుంబాన్ని బదనాం చేయాలని కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలను, కట్టు కథలను ప్రచారం చేస్తున్న కొన్ని టీవీ ఛానళ్ళతో పాటు యూట్యూబ్ మరియు సోషల్ మీడియా సంస్థలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు లీగల్ నోటీసులు పంపించారు. కేవలం తనకు, తమ కుటుంబానికి నష్టం కలిగించాలన్న దురుద్దేశంతోనే ఈ చానళ్ళు, మీడియా సంస్థలు, పక్కా ప్రణాళిక ప్రకారం ఈ దుష్ప్రచారాన్ని చేస్తున్నాయని కేటీఆర్ తన లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఇవన్నీ కూడా ఒక పక్కా ఏజెండాలో భాగంగానే మీడియా ముసుగులో ఈ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసలు తమకు సంబంధమే లేని అనేక అంశాల్లో తమ పేరును, తమ ఫోటోలను వాడుకుంటూ అత్యంత హీనమైన తంబ్ నెయిల్స్ పెడుతూ పబ్బం గడువుతున్న ఈ ఛానళ్లపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కేవలం ఒక వ్యక్తిని, ఒక కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయాలన్న కుట్రలో భాగమైన వీరందరు చట్ట ప్రకారం శిక్ష ఎదుర్కొనక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా తమకు, తమ కుటుంబానికి సంబంధంలేని అంశాలలో దుర్మార్గపూరిత ప్రచారం చేస్తూ, పెట్టిన వీడియోలను వెంటనే తొలగించాలని వారికి పంపిన లీగల్ నోటీసుల్లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి అసత్యపూరిత అంశాలను వెంటనే తొలగించుకుంటే మరిన్ని చర్యలు కూడా తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు. కేవలం కొందరు వ్యక్తులు నడిపే యూట్యూబ్ ఛానల్ తో పాటు కొన్ని మీడియా సంస్థలు కూడా పక్కా ప్రణాళిక ప్రకారం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి వాటికి లీగల్ నోటీసులు పంపించామని కేటీఆర్ తెలిపారు. అయితే కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్ ఇప్పటికే జరిగిన తమ తప్పును సరిదిద్దుకొని, ఇలాంటి వీడియోలను, కంటెంట్ను తీసివేసినామని చెబుతూ స్పందించినట్లు కేటీఆర్ తెలిపారు. వారం రోజుల్లోగా మిగిలిన మీడియా ఛానళ్లు, యూట్యూబ్ ఛానల్స్ ఇలాంటి కంటెంట్ ని తీసివేయకుంటే మరిన్ని న్యాయపరమైన చర్యలు చేపడతామన్నారు. ఇకపైన తమకు, తమ పార్టీకి సంబంధం లేని అంశాలపైన అడ్డగోలు ప్రచారం, అసత్య ప్రచారం చేసే ప్రతి ఒక్క మీడియా సంస్థ, యూట్యూబ్ ఛానల్స్ పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని గుర్తించాలని కేటీఆర్ తెలిపారు. కేవలం ఆయా సంస్థలకే కాకుండా నేరుగా యూట్యూబ్ కి సైతం లీగల్ నోటీసులు పంపించామని కేటీఆర్ తెలిపారు.

ఇకపైన ఆయా మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్ కేవలం వాస్తవాలను మాత్రమే ప్రచారం చేయాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే అసత్యాలను, అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకుంటే మంచిదని కేటీఆర్ సూచించారు. తమ పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తూ అడ్డగోలుగా ప్రచారం చేస్తున్న సంస్థలు భవిష్యత్తులోనూ మరిన్ని లీగల్ నోటీసులకు, కేసులకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ హెచ్చరించారు.

# దండం పెట్టి అడుగుతున్నాం

● టికెట్ల కేటాయింపులలో మాదిగలకు న్యాయం చేయండి

● తెలంగాణ ఉద్యమ జేఏసీ సంఘాల చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత గజ్జల కాంతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::తెలంగాణ రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం మాదిగలు ఉంటారు అని సీనియర్ కాంగ్రెస్ నేత మరియు తెలంగాణ ఉద్యమ జేఏసీ సంఘాల చైర్మన్ గజ్జల కాంతం అన్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం పార్లమెంటు స్థానాలు కేటాయించాలని కోరుతున్నాం అని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగలకు కాంగ్రెస్ టికెట్ల కేటాయింపు విషయంలో న్యాయం చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.మా హై కమాండ్ మాట వింటాం, కానీ మా బాధను కూడా వారు వినాలి అని స్పష్టం చేశారు.అంబేద్కర్ గారి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ ఒకే కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా ఉండకూడదు. దళిత కుటుంబాల్లోనే అట్టడుగు వారికి కూడా లబ్ధి చేకూర్చాలి.రిజర్వేషన్లు అట్టడుగు వారికి అందుతెనే ఆర్థికంగా ఎదుగుతారు.తెలంగాణలో మూడు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి రిజర్వేషన్ .కడియం శ్రీహరి మాదిగ కాదు... ఆయన కులం మీద అనేక ఆరోపణలు వస్తున్నాయి.కడియం శ్రీహరి మాదిగ కోటా మీద ఇవ్వకూడదు..మాల మాదిగలకు సంబంధం ఉండదు.. మాదిగలకు కడియం శ్రీహరికి ఏమి సంబంధం లేదు.పెద్దపల్లి కంటోన్మెంట్ సీట్లు మాదిగలకు ఇవ్వాలి.రాహుల్ గాంధీ ప్రధాని కావాలని మాదిగల కోరుకుంటున్నారు.అందుకు కట్టుబడి మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దండాలు పెట్టి చెబుతున్నా.సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ ఖర్గే చొరవ తీసుకోవాలి.పిడమర్తి రవికి కంటోన్మెంట్ సీట్ కేటాయించాలి.. ఆయన ఉస్మానియా విద్యార్థి నాయకులు. ఉద్యమకాలంలో పనిచేశారుఅని గజ్జలకాంతం పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత పెడమర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చేయాలనీ కోరుతున్నాం అని పేర్కొన్నారు.గత రెండు రోజులుగా మాదిగ కులాలు ఢిల్లీలో ధర్నా చేస్తున్నారు.వరంగల్ లో కంటోన్మెంట్ మాదిగలకు కేటాయించాలని కోరుతున్నాం.తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ కన్నా ఎక్కువ సమయం జైల్లో ఉన్నాయి.మల్లు రవి, వివేక్ మాల కులం కాదు.కాంగ్రెస్ పార్టీ మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగల ఓటేశారు.60 లక్షల మాదిగల ఆత్మగౌరాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నానుఅని పిడమర్తి రవి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నేత ఊట్ల వరప్రసాద్ కాంగ్రెస్ నేత మాట్లాడుతూగత 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి నికాసైన కార్యకర్తల పనిచేస్తున్నాను అని తెలియజేశారు.గత 40 సంవత్సరాలుగా వెంకట స్వామి కుటుంబ సభ్యులకు కేటాయిస్తున్నారు,


పెద్దపల్లి నుంచి ఒక సామాన్య కార్యకర్తకు సీటు ఇస్తే బాగుంటదిపార్టీ కోసం నిరంతరయంగా పనిచేసిన ఎవరికైనా టికెట్ ఇవ్వాలని కోరుతున్నాం అని స్పష్టం చేశారు.మీడియా సమావేశంలో ఒక్కలగడ్డ చంద్రశేఖర్, దేవరకొండ నరేష్, జోగు గణేష్ మీసాల మహేష్,తెడ్డు గంగారాం ,శ్రీనివాస్, కూరపటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు. మహేశ్వర్ రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని మహేశ్వర్ రెడ్డే తమకు చెప్పారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఉందని ఎవరి అవసరమూ లేదని తాను మహేశ్వర్ రెడ్డికి స్పష్టం చేశానన్నారు.అంతకుముందు మహేశ్వర్ రెడ్డి కోమటిరెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సొంత తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డియే మంత్రితో టచ్లో లేకుండా పోయారని విమర్శించారు. భువనగిరి ఎంపీ టిక్కెట్ రాజగోపాల్ రెడ్డి భార్యకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చెబితే వెంకటరెడ్డి అడ్డుపడ్డారని ఆరోపించారు. నీకు, నీ తమ్ముడికే గొడవ అవుతుంటే ఇంకో పార్టీ నేతలు నీకు టచ్లో ఉన్నారా? అని ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో భానుడి భగభగలు..




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణలో భానుడి ప్రతాపం మొదలయింది. రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకీ ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే సాధారణం కన్నా 3 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం గమనార్హం. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రెండు నెలలు ఎండలు మండిపోవడం ఖాయం. ఇక ఆదివారం నుంచి తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే కరీంనగర్, నల్గొండ, మంచిర్యాల, ఖమ్మం, ఆదిలాబాద్, భద్రాద్రి, పెద్దపల్లి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని వాతావరణ శాఖ తెలిపింది.

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి రోహింగ్యాల అభ్యర్థి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:నిజామాబాద్ లోక్ సభ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే జీవన్ రెడ్డి రోహింగ్యాల అభ్యర్థి అని, ఆయన బంగ్లాదేశ్ ముస్లింలకు అభ్యర్థి అంటూ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. తాను భారతీయులు, హిందువుల అభ్యర్థిని అని వ్యాఖ్యానించారు. జీవన్ రెడ్డి రోహింగ్యాల కోసం మాట్లాడుతున్నారని ఆరోపించారు.

డజన్కు పైగా సీట్లు గెలుస్తాం

తెలంగాణలో డజనుకు పైగా లోక్ సభ సీట్లు గెలుస్తామని, దేశవ్యాప్తంగా 400కు పైగా గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్లో బోర్డు వల్ల పసుపు ధర పెరిగి రైతులు లాభపడ్డారని... రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని చెప్పారు. నిజామాబాద్ లోక్ సభ నుంచి మరోసారి తాను గెలవడం ఖాయమన్నారు. అవినీతి లేని పాలన అందిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇక్కడి రైతులకు ఏం చేశారో చెప్పాలన్నారు.

విపక్షాలు చేసే ఆరోపణలు పట్టించుకోవద్దని తనకు పసుపు రైతులు సూచించారన్నారు. ఈ ఎన్నికల్లో పసుపు రైతులు కూడా ప్రధాని మోదీని ఆశీర్వదించాలని కోరారు. పసుపు బోర్డు రైతులకు వరంగా మారిందన్నారు. తనకు పసుపు రైతుల ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు. ప్రధాని మోదీకి ఎవరితో పోటీ లేదు... ఆయనతో ఎవరూ పోటీ కాదని వ్యాఖ్యానించారు.

## మోడీది టాక్స్ టెర్రరిజం

ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: మోదీ టాక్స్ టెర్రరిజానికి పాల్పడుతున్నారని,మత తత్వ బీజేపీ నుండి భారత మాత ను కాపాడాలని, అందుకు గాను పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ పిలుపునిచ్చారు.కేంద్రం లో మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ అంటే బయపడుతుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ పై ఈడీ,ఐటీ దాడులు జరుపుతుందని ఆరోపించారు.ఎప్పటివో 14.4 లక్షల విరాళలకు లెక్కలు చూపించలేదనీ ఈడీ నోటీసు జారీ చేసిందని, అంతే కాక 1823.8కోట్లు ఫైన్ చెల్లించాలని నోటీసు జారీ చేసిందని మండిపడ్డారు.ఇప్పటికి పార్టీకి సంబందించిన 130 కోట్లను ఐటీ శాఖ ఫ్రీజ్ చేసిందని, మళ్ళీ ఈ నోటీసు తో పార్టీ నీ ఆర్థికంగా దెబ్బ తీసేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

అదే బీజేపీ కి సంబందించి 4617 కోట్లకు సంబందించిన టాక్స్ చెల్లించాల్సి ఉండగా బీజేపీ కి ఎందుకు నోటీసు పంపలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ కి ఒక న్యాయం,బీజేపీ కి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో భారత డిఎన్ఏ ఉందని మేమంతా భరతమాత బిడ్డలమన్నారు.ప్రస్తుతం దేశమంతా ఏక తాటిపై నడిస్తుందని బీజేపీ ఎన్ని దందాలు,ఎన్ని వసూళ్లు చేసిన రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అంటే దేశానికి స్వాతంత్ర తెచ్చిన పార్టీ అన్నారు.మహిళలు,రైతులు,యువత, కార్మికులు కాంగ్రెస్ వైపు ఉన్నారని,వారికి ఇచ్చిన హామీలను మోదీ సర్కార్ విస్మరించిందని విమర్శించారు.దేశ వ్యాప్తంగా పాంచ్ న్యాయ్ గ్యారెంటీ లతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కథన రంగం లోకి దూకిందని బీజేపీ ఇక ఇంటికే అన్నారు.బీజేపీ నుండి భరత మాతకు విముక్తి చేస్తామన్నారు.

## కడియం తీరుపై ప్రజలు ఛీఛీ అంటున్నారు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దానం నాగేందర్పై స్పీకర్ చర్యలు తీసుకుంటే ఆయన భారతదేశ చరిత్రలో నిలిచిపోతారని బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నాగేందర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని... పార్టీ ఫిరాయింపులకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్పీకర్పై ఉంటుందన్నారు. ఈ అంశంపై స్పీకర్ వెంటనే స్పందించాలని కోరారు. స్వయంగా దానం నాగేందర్ కూడా ఓ ఛానల్తో మాట్లాడుతూ తాను కాంగ్రెస్లో చేరినట్లు చెప్పారని తెలిపారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్పీకర్ను కలిసేందుకు వెళ్తే అక్కడ ఎవరూ లేరని... అటెండర్ మాత్రమే ఉన్నారన్నారు. కార్యదర్శి వద్దకు వెళ్తే ఆయన కూడా అందుబాటులోకి రాలేదన్నారు. నలుగురం ఎమ్మెల్యేలం కలిసి వెళ్తే కనీసం రిప్రజెంటేషన్ కూడా తీసుకోకుంటే ఎలా? అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదుపై చర్యలు తీసుకోని పక్షంలో కోర్టుకు వెళతామన్నారు.

గతంలో 'యూయన్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఫర్ క్లైమేట్ ఛేంజ్' సమావేశంలో ప్రపంచ దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తాము తీసుకోబోతున్న పలు చర్యలను రాతపూర్వకంగా స్పష్టం చేశాయి. నేడు వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా ప్రపంచ దేశాలు భూతాపం, వడ గాలు లు, అకాల వర్షాలు, విపత్తులు, తుఫానులు, సునామీలు, కరువుకాటకాలు లాంటి విధ్వంసాలను అనుభవిస్తూనే ఉండడం చూస్తున్నాం, వింటున్నాం. వాతావరణ మార్పులకు చెక్ పెట్టడానికి ప్రపంచ దేశాలన్నీ తాము వాగ్దానం చేసిన విధంగా చర్యలను వేగిరపరచడం తక్షణావసరంగా తోస్తున్నది. దీనికి ఆయా దేశాలు స్వచ్ఛందంగా చొరవ చూపాల్సిన అవసరం ఉన్నది.

దేశాలు చేసిన వాగ్దానాలను పాటించని యెడల ఆయా దేశాలపై ఏ చర్యలను తీసుకోవాలనే సలహా ఇవ్వాలంటూ 29 మార్చి 2023న జరిగిన ఐరాస సర్వ సభ్య సమావేశంలో తీర్మానం తీసుకుంటూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్) కోరడం సముచితంగా ఉన్నది. వాతావరణ మార్పులను తగ్గించడానికి అంతర్జాతీయ చట్టాలు, బాధ్యతల ఏ విధంగా ఉండాలనే విషయాన్ని చర్చించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించారు. వాతావరణ మార్పులకు కారణమైన దేశాల మూలంగా పలు చిన్న దేశాలు సర్వస్వం కోల్పోవలసి రావడం విచారకరమే కాదు ఖండనీయం కూడా. 2015లో చేసిన పారిస్ ఒప్పందం చేసిన నాటి నుంచి నేటి వరకు అనేక ఐరాస వేదికలు

## వాతావరణ మార్పులకు కారణం అగ్ర దేశాలు కాదా..!

వాతావరణ మార్పుల పట్ల విశ్వ దేశాలను హెచ్చరించడం, ముఖ్యంగా ప్రతికూల మార్పులకు కారణమవుతున్న అభివృద్ధి చెందిన దేశాలను ఒప్పించి రాబోయే తరం సుఖమయ జీవనానికి ధరణిని కాపాడవలసిన ఆవశ్యకతను గమనిస్తూ, దానికి అనుగుణంగా పరిస్థితులను నెలకొల్పేలా చర్యలు ప్రారంభం కావాలి.

వాతావరణ మార్పులను కట్టడి చేయడంలో కంకణబద్ధ త కలిగిన ఇండియా 2070 నాటికి జీరో కార్బన్ ఉద్గార స్థితికి చేరడమే కాకుండా 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక శక్తి వనరులను వినియోగించే స్థాయికి చేరతామని స్పష్టం చేసిన విషయం మనకు విదితమే. భూతాపాన్ని తగ్గించడంలో అభివృద్ధి చెందిన దేశాలు భాద్యత తీసుకొని నాయకత్వం వహించాలని భారతం తలుస్తున్నది. 'తాగినోడే తాళ్ళ పన్ను కట్టాలనే' చందంగా వాతావరణ ప్రతికూల మార్పులకు కారణమైన దేశాలే తిరిగి సరి చేయవలసి ఉంటుందని అందరూ సమ్మతిస్తున్నాం. తాజాగా ఐరాస తీసుకున్న తీర్మానంపై యూయస్, చైనా లాంటి అగ్ర దేశాల స్పందనను ఇండియా గమనిస్తూ వేచిచూసే ధోరణిని అవలంభిస్తున్నది. ప్రపంచ దేశాలు దౌత్య చర్చలు, న్యాయ వ్యవస్థ ప్రక్రియల ద్వారా సమర్థవంతంగా వాతావరణ మార్పుల కట్టడికి నడుం బిగించాలని యూయస్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. వాతావరణ మార్పుల కట్టడికి అగ్ర దేశాలు ముందు నడుబిగించాలని, వారి ఉద్యమానికి ఇతర చిన్న, పెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు తోడవుతాయని ఇండియా లాంటి దేశాలు అభిప్రాయ పడుతున్నది. వాతావరణ ప్రతికూల మార్పులను ప్రతిఘటిస్తూ భూతాపాన్ని 1.5 – 2 డిగ్రీ సెల్సియస్ తగించడం తక్షణ అవసరమని అన్ని దేశాలు అంగీకరిస్తున్నాయి. ప్రస్తుతం వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా పారిశ్రామిక విప్లవ కాలంతో పోల్చితే నేడు భూతాపం 1.1 డిగ్రీలు పెరిగిందని గమనించారు. హరిత గృహ వాయువు(గ్రీన్ హౌజ్ గ్యాసెస్)ల ఉద్గారాలను 2030 నాటికి సగం తగ్గించడానికి శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, తరగని శక్తి వనరులను వినియోగంలోకి తేవలసి ఉంటుందని అందరు నమ్ముతున్నారు. "వాతావరణ అత్యవసర స్థితి (క్లైమేట్ ఎమర్జెన్సీ)" వచ్చిందని, ఇప్పుడు తగిన చర్యలను ప్రపంచ దేశాలు తీసుకోని ఎడల భూమి నివాసయోగ్యతను కోల్పోయి స్మశానంగా మారుతుందంటూ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ప్రతికూల మార్పులకు కారణమైన అభివృద్ధి నిరర్థకమైనదే అని, సుస్థిరాభివృద్ధి దిశగా మానవాళి పటిష్ట అడుగులను తక్షణమే వేయాల్సిన అగత్యం ఏర్పడిందని మరిచి పోరాదు. వాతావరణ మార్పులకు పలు దేశాలు తీసుకోవలసిన చర్యలను నిర్దేశించడం, సమీక్షించడం, అవసరమైతే హెచ్చరించడానికి కూడా ఓ పటిష్ట వ్యవస్థ కావాలని, అంతర్జాతీయ న్యాయస్థాన తీర్పు చట్టబద్ధత కలిగినది కాదని, అతిక్రమించిన దేశాలను దారిని పెట్టలేదని గమనిస్తూ అన్ని దేశాలు స్వచ్ఛందంగా తమ భాద్యతలను విస్మరించక, సకాలంలో సానుకూల చర్యలకు పూనుకోవాలి. సిఓపి–28 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్–28) సూచించినట్లు మార్పుల కట్టడికి నిధుల కల్పన, వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్), నైతిక ప్రతిస్పందన అవసరమని పలు మార్లు కోరడం మనకు తెలుసు.'చేతులు కాలక ముందే ఆకులు పట్టుకోకపోతే' జీవకోటి మనుగడ ప్రమాదంలోకి నెట్టబడుతుంది. అభివృద్ధి పేరుతో వాతావరణాన్ని విధ్వం చేయరాదు. 'మనం కూర్చున్నా కొమ్మను (భూమాతను) మనమే నరుక్కోరాదు'. 'మనం తీసుకున్న గోతిలో మనమే పడతామని' తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. 'చెప్పింది వినకపోతే చెడంగ చూడాల్సిందే' అనే ఇంగిత జ్ఞానం అగ్ర దేశాలకు అవగతం కావాలి. వాతావరణ సానుకూల మార్పుల దిశగా ప్రపంచ దేశాలు అడుగులు వేయాలని ఆశిద్దాం.

# ఇక కారు గ్యారేజ్ కేనా?

■ ఎంపీ ఎన్నికలవేళ బిఆర్ఎస్ కు ఘోర అవమానం ■ పార్లమెంట్ ఎన్నికలవేళ దిగజారిపోతున్న బిఆర్ఎస్ ద ■ ఒకప్పుడు టిఆర్ఎస్ కారు బంగారం ■ నేడు బంగారం పుడితే తుప్పులా తయారైన బిఆర్ఎస్ ■ అధికారం కోల్పోయి అవమానం ఒకవైపు ■ లిక్కర్ కేసులో కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం మరొకవైపు ■ కల్వకుంట్ల కుటుంబానికి ఎంపీ ఎన్నికలవేళ అవమానాలు ■ కారు దిగిన కేకే, మేయర్ విజయలక్ష్మి ■ ఎంపీ టికెట్ నిరాకరించి కాంగ్రెస్ లో చేరెందుకు సిద్ధమైన కడియం, కూతురు కావ్య ■ ఎంపీగా పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువా?




విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో- 9391618181

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో అయినవాళ్లు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. తనకు ఎదురేలేదని తొడ కొట్టిన కేసీఆర్ నేడు తన పార్టీ వాళ్లు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతుంటే జీవించుకోలేకపోతున్నారు. బీఆర్ఎస్‌కు కాలం కలిసి రాలేదా? పేరు మార్చిన ఆ పార్టీకి కష్టాలు రెట్టింపయ్యాయా? దశాబ్దంపాటు చక్రం తిప్పిన గులాబీ బాస్ పరిస్థితి ఇప్పుడు ఏంటి? ఒకవైపు మద్యం కుంభకోణం, మరోవైపు ఫోన్ ట్యాపింగ్, ఇంకోవైపు ప్రాజెక్టుల వ్యవహారం వంటి సమస్యలు చుట్టుముట్టేశాయి. ఈ క్రమంలో నేతలు తమకున్న పరిచయాలతో వలస పోతున్నారు. నేతలు జారుకోవడంతో కారు ఖాళీ అవుతోంది. ఆ పార్టీ నుంచి చాలామంది నేతలు అధికార కాంగ్రెస్‌లోకి చేరిపోయారు. మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఈ జాబితా ఇంకా కంటిన్యూ అవుతోంది. కే కేశవరావు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ రాజ్యసభ సభ్యుడు షార్ట్‌గా కేకే అని పిలుచుకునే ఈ నేత. ఇప్పుడు ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు షాక్‌లు ఇస్తున్నారు. నిష్ఠూరంగా ఉన్నా నిజాలు ఇవేనంటూ బాంబ్‌లు పేల్చారు. ఇంతకీ కేకే చెప్పిన విషయాలేంటి? ఆయన మనోగతం వెనక రీజన్సేంటి? అదీ సంగతి. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖేల్ ఖతం. మాది థర్డ్ ప్లేసే పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని తేల్చేశారు. ఈ మాటలు చెప్తున్నది బీఆర్ఎస్ అంటే పడని నేతలు కాదు. సీఎం కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడు అంతరంగీకుడు. పార్టీలో అత్యంత సీనియర్ నేత చెప్తున్న మాటలు ఇవి అంటే సొంతగూటిలోనే ఆ పార్టీ పరిస్థితిపై ఉన్న క్లారిటీ ఇది. ఇది కేకే ఆక్రోశంతో చెబుతున్న మాటలు కాదు

ఆవేదనతో పంచుకుంటున్న మనో వేదన ఇదీ అని తెలుస్తుంది. నిజానికి ఆయనది బీఆర్ఎస్‌లో ఉన్నత పదవి కానీ పార్టీ నిర్ణయాల్లో ఆయన నిమిత్తమాత్రుడు. పార్టీ అధినేత నిర్ణయాలను ప్రకటించడమే ఆయన పని.. సింపుల్‌గా చెప్పాలంటే ఆయన ఓ ఉత్సవ విగ్రహంలా ఉన్నారు. ఇది బీఆర్ఎస్ భవన్‌లో కేకేపై ఉన్న టాక్ కానీ ఇన్నాళ్లు మౌనంగా భరించిన కేకే. ఇప్పుడు నోరు విప్పుతున్నారు. తమదే పర్మినెంట్ అధికారం అన్నట్టుగా విర్రవీగిన. బీఆర్ఎస్ పెద్దలకు కర్రకాల్చి వాత పెట్టారు ప్రజలు మరీ ఇప్పుడైనా తెలుసుకోకపోతే ఎలా? అంటున్నారు కేకే సరిగా చేయ్యరు చేప్తే వినరు. మరి పార్టీ బాగుంటాలంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. తాను ఎన్నికల ముందే కేసీఆర్‌ను వార్న్ చేశానని కానీ వినే ఉద్దేశం ఉండాలి కదా అంటూ నేరుగా పార్టీ అధినేతనే టార్గెట్ చేశారు కేకే.

బీఆర్ఎస్ ప్రజల పార్టీ కాదు. కుటుంబ పార్టీ.. ఆ కుటుంబ సభ్యులకే ప్రియారిటీ ఆ కుటుంబ సభ్యులు చెప్పిందే వేదం చేసిందే చట్టం. అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఇది ఇన్నాళ్లు ఇతర పార్టీలు చేస్తున్న విమర్శలు కానీ ఇప్పుడు కేకే కూడా ఇదే చెబుతున్నారు. యస్ బీఆర్ఎస్ కుటుంబ పార్టీనే ఇందులో ఎలాంటి డౌట్స్ లేవు.. ఇదే విషయాన్ని తాను నేరుగా కేసీఆర్‌కు కూడా చెప్పేశానన్నారు. కానీ యాస్‌జ్యువల్‌గా దాన్ని పక్కన పెట్టేశారన్నారు కేకే. ఇదొక్కటే కాదు కాళేశ్వరం పాపం కూడా కేసీఆర్‌దే అంటున్నారు కేకే.. అదేలా అనే కదా మీ డౌట్.. మా ఎక్స్‌ప్లేనేషన్ ఎందుకు అది కూడా మీరే వినేయండి. సో... కాళేశ్వరం నిర్మాణంలో కేసీఆర్ తన ఇన్‌వాల్వ్‌మెంట్ ఉండాలనుకున్నాడు. తన హయాంలో నిర్మించారన్న పేరు సరిపోదనుకున్నారు. అనింట్లో వేలు పెట్టారు. తీరా ఏం జరిగింది. మూడేళ్లకే మేడిగడ్డ మేడిపండు అని తేలింది. ఫలితం కాళేశ్వరం అప్రతిష్ఠ నెత్తిపై మోస్తున్నారు కేసీఆర్ అందుకే కేకే అంటున్నారు ఎవరి పని వాళ్లు చేయాలని

ఇవీ కేకే మాట్లాడిన విషయాలు కానీ కేకే ఎందుకలా మాట్లాడారు? ఇదే ఇప్పుడు అసలు క్వశ్చన్ నిజానికి కేకే చాలా సైలెంట్‌గా ఉంటారు. మీడియాతో ఇంటరాక్షన్ కూడా తక్కువే కానీ ఇప్పుడు సీన్ మారింది.అధికారం పోయాక ఆయనలో మార్పు వచ్చింది. బీఆర్ఎస్ ఇప్పటికీ తన తప్పు తెలుసుకోవడం లేదని. ఆయన రగిలిపోతున్నారు. ఇప్పటికీ అవే తప్పులు చేస్తున్నారంటూ ఆయన మండిపడుతున్నారు. పార్టీ గురించి ఏ టు జెడ్ తెలిసిన ఓ సీనియర్ నేతే.. పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో థర్డ్ ప్లేస్ పక్కా అన్నారంటే బీఆర్ఎస్ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ నేతలు విక్టరీ మాదే కాంగ్రెస్ అసలు ఉనికిలోనే లేదు. బీజేపీ అడ్రస్ గల్లంతే అంటూ మైక్‌లు పట్టుకొని స్పీచ్‌లు దంచుతూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. మరోవైపు పార్టీలో ఉన్న సీనియర్ నేతలేమో ఉన్నది ఉన్నట్టు కుండ బద్ధలు కొట్టినట్టు చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఉన్న నేతలు కూడా కారు దిగి వెళ్లిపోతున్నారు. ఇవన్నీ అబ్జర్వ్ చేస్తున్నారు కాబట్టే కేకే ఈ వ్యాఖ్యలు చేసినట్టు మనం అర్థం చేసుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు అవినీతి చేస్తే చర్యలు తీసుకోండి. ఆ అవినీతిలో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఉండొచ్చు నాకు పూర్తిగా తెలియదు. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించండి. కేకే చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఓ హాట్ టాపిక్ మొత్తానికి కేసీఆర్ చేసిన ఏకచత్రాధిపత్యం కేవలం కల్వకుంట్ల సర్ నేమ్ ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వడం సీనియర్ నేతల సలహాలు, సూచనలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం ఇప్పుడు పార్టీ మనుగడకే ఎసరు తెచ్చిందనడంలో ఎలాంటి డౌట్ లేదు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది

తగులుతోంది కూడా. కారు నుంచి ఎవరూ ఎప్పుడు జంప్ అవుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఆ పార్టీ నుంచి గట్టిగా మాట్లాడిన నేతలు ఒకొక్కరు జారుకుంటున్నారు. దీంతో ఆ పార్టీ ఏం జరుగుతుందోనన్న చర్చ ఇప్పుడు సాగుతోంది. మిగతా నేతలు కూడా సర్దుకునే పనిలో పడినట్టు పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వచ్చేనాటికి ఆ పార్టీ దాదాపు ఖాళీ కావడం ఖాయమని నేతలు చెప్పుకుంటున్నారు. తాజాగా మాజీ మంత్రి కడియం శ్రీహరి కూడా పార్టీ మారుబోతున్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులోభాగంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. అధ్యక్షుడు ఖర్గే ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున వరంగల్ అభ్యర్థిగా కావ్య బరిలో నిలిచే ఛాన్స్ ఉందని అంటున్నారు. కాలం కలిసొస్తే కడియం శ్రీహరికి రేవంత్ మంత్రివర్గంలో ఛాన్స్ కల్పిస్తారనే ప్రచారం లేకపోలేదు. ఇందుకు కారణాలు చాలానే ఉన్నాయని అంటున్నారు..రాజకీయాల్లో సుధీర్ఘం అనుభవమున్న నేతల్లో కడియం శ్రీహరి కూడా ఒకరు. ఎన్టీఆర్ పిలుపుతో ఎంట్రీ ఇచ్చిన ఆయన వెనుదిరిగి చూడలేదు. దాదాపు నాలుగు కిందట రాజకీయాల్లోకి వచ్చిన కడియం, కలిసి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకున్నారు. 30 ఏళ్ల కిందట స్టేషన్ ఘన్‌పూర్ నుంచి విజయం సాధించిన ఆయన.. తొలిసారి ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా చేశారు. ఆ తర్వాత చంద్రబాబు మంత్రివర్గం లోనూ కీలక బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఏర్పడి టిఆర్ఎస్ అధికారంలోకి రావడంతో టీడీపీకి గుడ్ బై చెప్పేసి అప్పటి ఉద్యమ పార్టీలోకి చేరిపోయారు కడియం శ్రీహరి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి ఎంపీగా కూడా గెలిచారు. ఆ తర్వాత మారిన రాజకీయ సమీకరణాలతో ఎంపీ పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారాయన. ఆ పార్టీలోని సీనియర్లు ఒకొక్కరుగా వెళ్లిపోవడంతో పలుమార్లు కార్యకర్తలతో చర్చించారు. చివరకు కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాత్రం ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ కప్పేసుకుందామనే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే ఓ దఫా కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో భేటీ అయ్యారు. హస్తం పార్టీలో చేరడం కోసం మాజీ మంత్రి విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే ఇదిగో అదిగో చేరిక అంటూ ఆయన అనుచరులు లీకులిస్తున్నారు. వీటన్నింటిన చూస్తున్న నిర్మల్ కాంగ్రెస్ నేతలు అలాంటి వారిని తీసుకోవడం పార్టీకి నష్టం జరుగుతుందని సుతిమెత్తగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరోవైపు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా ఇప్పటికే ప్రకటించిన మాలోత్ కవిత సైతం టికెట్ నిరాకరించేందుకు ఎత్తిస్తున్నట్లు తెలుస్తోంది. మాలోత్ కవిత తండ్రి రెడ్యా నాయక్ గతంలో సీనియర్ నాయకునిగా మంత్రిగా పనిచే శారు. 2014లో కాంగ్రెస్ పార్టీలో గెలుపొంది టిఆర్ఎస్‌లో చేరిన రెడ్యానాయకు 2019 పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించగా ఎంపీగా గెలుపొందారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో రెడ్యా నాయక్ పరాజయం పాలయ్యారు. అయితే ఆయన కుమార్తె సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకు కెసిఆర్ టిఆర్ఎస్ తరఫున ఎంపీ టికెట్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో తాజాగా జరుగుతున్న రాజకీయాలపరిణామాల నేపథ్యంలో భారత రాష్ట్రసమితి ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ వ్యవహారాలపై ఒకవైపు ఎంక్వయిరీలు జరుగుతున్న నేపథ్యం తో భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు అందులో భాగంగానే మాలోత్ కవిత సైతం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ ఎంపీ సీటు గెలవాలంటే అన్ని నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టంగా ఉండాలని హైకమాండ్ భావిస్తోంది. అక్రమార్కులు, అవినీతి పరులు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అహంకారంగా వ్యవహరించి పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టించిన వారినెలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకుంటే ఒకటి లేదంటే మరోటి అన్నట్టుగా పార్టీకి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా పరిస్థితి తయారైనట్లు తెలుస్తోంది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి ఎంపీలు ఒక్కటి కూడా గెలిచే అవకాశాలు లేవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మత్తులో నవ్యాంధ్రా - మహా విపత్తులో యువతరం

■ భవిష్యత్ కు వెలుగుదీపాలు కావాల్సిన యువత బానిసలు ■ డ్రగ్స్ రవాణాకి సేఫ్ హెవెన్‌గా మారుతున్న ఏపీ ■ గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న వ్యవహారాల వెనుక ఎవరున్నారు? ■ బిగ్ బాస్ అండ లేకుండా డ్రగ్స్ రవాణా సాధ్యమా ? ■ పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు ■ విశాఖ పోర్టులో దొరికిన 25 వేల కిలోల మత్తు పదార్థాలు ■ సిబిఐ విచారణకు పదే పదే రాష్ట్ర అధికారుల ఆటంకాలు

నీరుకొండ ప్రసాద్
9849625610

వివిద మార్గాల్లో మాదక ద్రవ్యాలు రాష్ట్ర నలుమూలలకు నిర్విఘ్నంగా చేరుతున్నాయి.రాష్ట్రంలో విరగ పండుతున్న గంజాయి, బయటినుండి వెల్లువెత్తుతున్న మత్తు మందు భవిష్యత్ కు వెలుగుదీపాలు కావాల్సిన యువతను,పచ్చని కుటుంభాలను ఛిద్రం చేస్తుంది. డ్రగ్స్ డాన్ అండతో డ్రగ్స్ రవాణాకి ఏపీ సేఫ్ హెవెన్‌గా మారింది.విశాఖ పోర్టులో బట్టబయలైన 25 వేల కిలోల భారీ డ్రగ్స్ రాకెట్ పై సమాధానం చెప్పి దోషులను కఠినంగా శిక్షించాల్సిన జగన్ ప్రభుత్వ సైంధవుడు అయిన సలహా దారుడు సజ్జలతో ఎదురు దాడి చేయిస్తుంది.ప్రభుత్వం బుకాయింపు చూస్తుంటే బిగ్ బాస్ మద్దతుతోనే అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా నడుస్తున్నట్లు అర్థం అవుతుంది. ఆపరేషన్ గరుడ పేరుతో సిబిఐ, కస్టమ్స్ అధికారులు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో 25వేల కిలోల డ్రగ్స్ దొరికినట్లు సమాచారం. దీనిని కొకైన్‌గా నిర్ధారించారు. గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఈవ్యవహారం బిగ్ బాస్ అండ లేకుండా సాధ్యం కాదు. బిగ్ బాస్ అండ లేకుండా ఇంత భారీమొత్తంలో డ్రగ్స్ రవాణా సాధ్యమా అని సామాన్యుడు ప్రశ్నిస్తు న్నాడు. సిబిఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సంధ్యా ఆక్వా అడ్రస్‌తో బ్రెజిల్‌లోని శాంతోస్ పోర్టు నుంచి విశాఖ పోర్టుకు వచ్చిన కంటెయినర్‌లో మొత్తం 20 ప్యాకెట్లలో ఒక్కోటి 25 కిలోల పరిణామం కలిగిన 1,000 బ్యాగుల్లో ఇన్ యాక్టింగ్ డ్రైడ్ ఈస్ట్ ఉంది. ఒక్కో ప్యాలెట్ నుంచి ఒక్కోటి చొప్పున ర్యాండమ్ గా మొత్తం 20 బస్తాలను సీబీఐ వారు బయటకు తీసి 49 నమూనాలు పరీక్షించగా 48 నమూనాల్లో కొకైన్, మేథక్వలోన్ ,మార్ఫిన్, హెరాయిన్, మెస్కలిన్ వంటి మాదక ద్రవ్యాలు ఉన్నట్లు వెలడైంది.ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ దొరకడం దేశంలోనే మొదటి సారి. ఇలా రవాణా జరిగిన మెటీరియల్‌లో డ్రగ్స్ ఉన్నట్లు సమాచారం అందడంతో దాడి చేసిన కస్టమ్స్ అధికారులు డ్రగ్స్‌ను గుర్తించి, మొత్తం సరుకును స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ డిపార్టుమెంట్ సహాయంతో వైజాగ్ పోర్టులోనే ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీ కంటైనర్‌ను సిబిఐ అదుపులోకి తీసుకుని డ్రగ్స్‌ను సీజ్ చేసింది. ఇంత భారీ పరిమాణంలో డ్రగ్స్ లభ్యం కావడం ఇదే తొలిసారి కావడంతో పోర్టు వర్గాల్లోనూ సంచలనం అయింది . ఈ మేరకు జరిపిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు అధికారులు పేరొన్నారు. కచ్చిత మైన సమాచారంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారుల విచారణకు రాష్ట్ర అధికారులు తమకు సహకరించకుండా ఆటంకం కలిగించడం చూస్తే బిగ్ బాస్ అండ ఉందని అర్థం అవుతుంది . ఏపీ అధికారు లు, పోర్టు ఉధ్యోగులు ఆటంకం కలిగించడం వల్ల విచారణ ఆలస్యం అయిందని సీబీఐ ఎఫ్ఐఆర్‌లో వెల్లడించింది. డ్రగ్స్ కంటైనర్లు దిగుమతి చేసుకున్న ఆక్వా కంపెనీ ఓనర్లతో తమకు సంబంధం ఉందో లేదో బిగ్ బాస్ నోరు విప్పాలి .రొయ్యల మేత పేరుతో డ్రగ్స్ దిగుమతి చేయడం బిగ్ బాస్ అండలేకుండా సాధ్యం కాదు. ఇంటర్‌పోల్ నుండి 18వ తేదీకే సమాచారం వచ్చినా అయిదు రోజులు ఎందుకు ఆలస్యం చేశారో వివరణ ఇవ్వాలి.రూ 50 వేల కోట్ల విలువైన డ్రగ్స్ విశాఖ పోర్టులో పట్టుబడటం ఆందోళనకరం. గతంలో గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో విజయవాడ చిరునామాతో రూ 25 వేల కోట్ల విలువైన హెరాయిన్ పట్టుబడింది. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా ఆంధ్రప్రదేశ్ లోనే వాటి మూలాలు బయట పడుతున్నాయి. గతంలో గుజరాత్ రాష్ట్రం ముద్రా పోర్టులో పట్టుబడిన వేల కోట్ల విలువైన హెరాయిన్ విజయవాడ చిరునామాతోనే ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చింది. అయిదేళ్లుగా గంజాయి,మత్తు మందుకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మార్చారు. డ్రగ్స్ మత్తులో యువత చిత్తు అయిపోతుంది. ఎన్నికల సమయంలో వేల కోట్ల రూపాయల మాదక ద్రవ్యాలు పట్టుబడటం అనుమానాలకు తావిస్తుంది. కంటైనర్‌ని దిగుమతి చేసుకున్న సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రయివేట్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలి.మాదక ద్రవ్యాలు వైసీపీ నాయకుడికి చెందిన కంపెనీ పేరుతో రాష్ట్రానికి తెచ్చారు. కావునా అధికార పార్టీ నాయకుల ప్రమేయం పై సీబీఐ దృష్టి పెట్టాలి

రూ 50 వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాల దందా బయట పడితే మాకు సంభందంలేదని ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూ బుకాయిస్తు న్నారు సకల శాఖా మంత్రి. విదేశాల నించి కంటెయినర్ల ద్వారా టన్నులు కొద్దీ,రూ 50 వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు జగన్ రెడ్డి జమానాలో రాష్ట్రంలో దిగుమతి అవుతుంటే సిగ్గు పడాల్సిన ప్రభుత్వం బుకాయిస్తుంది. ఆంధ్రప్రదేశ్ కి మత్తు మందు సరఫరా చేస్తే నిఘా,ఎన్ ఫోర్స్ మెంట్ వారు తమను పట్టించుకోవన్న ధీమాతోనే స్మగ్లర్లు బరితెగించి వ్యవహ రిస్తున్నారు.బ్రెజిల్ నుంచి నేరుగా విశాఖకు డ్రైడ్ ఈస్ట్ మాటున వేల కిలోల మాదక ద్రవ్యాలు దిగుమతి అయినా,గతంలో విజయవాడ అడ్రసుతో ఆఫ్గానిస్థాన్ నుంచి వేల కోట్ల విలువైన హెరాయిన్ ను తరలించినా అడిగే నాదుడే లేకపోగా మత్తుమందు స్మగ్లర్లకు సహాయ పడుతుంది జగన్ ప్రభుత్వం.డీ ఆర్ ఐ,సీబీఐ అధికారులు సమాచారం వచ్చినప్పుడు తనికీలు చేస్తేనే వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు పట్టుబడుతుంటే, నిఘా వ్యవస్థల కంటపడకుండా ఇంకా ఎంత పెద్ద ఎత్తున మత్తు మందు రాష్ట్రంలోకి దిగుమతి అవుతుందో ఎవ్వరు చెప్పగలరు.బ్రెజిల్,అఫ్గానిస్తాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్ లోకి మాదక ద్రవ్యాలను అంతర్జాతీయ మాదక ద్రవ్యాల మూటాల ప్రమేయం లేకుండా తరలించడం అసాధ్యం. ఇక్కడి ప్రభుత్వ నిర్లక్ష్యం,మాదక ద్రవ్యాలను నిరోదించాలన్న పట్టుదల లేకపోవడంతో ఏపీని స్మగ్లింగ్ కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా ఎంచుకొన్నారు.ఈ వ్యవస్థీ కృత దందా వెనుక ప్రభుత్వ పెద్ద ప్రమేయం వుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పని చేసే నిఘా ,ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు గుర్తించడంలేదని,ఎందుకు పట్టుకోవడం లేదన్నది ప్రశ్న.మాదక ద్రవ్యాలతో రాష్ట్ర ప్రభుత్వానికి సంభందం లేదని ప్రభుత్వం చేస్తున్న వాదన అసంబద్ధమైనది . డ్రగ్స్ అక్రమ రవాణాపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించి మాదక ద్రవ్యాల నుండి యువతను కాపాడాల్సి ప్రభుత్వం డ్రగ్స్ డాన్ లను కాపాడే పనిలో పడ్డాక ఇక మాదక ద్రవ్యాలు రాష్ట్ర నడి బొడ్డుకు రాకుండా ఎలా ఉంటాయి? డ్రగ్స్ డాన్ అండ లేకుండా కని,విని ఎరుగని స్థాయిలో నిషేధిత మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందా? పై వారి అండ లేకుండా ఇది సాధ్యంకాదని సామాన్యుడికి కూడా తెలుసు.డ్రగ్స్ మాఫియా పై వైసిపి ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకాలు కట్టి పెట్టాలి. డ్రగ్స్ మాఫియా పై హరిచ్చంద్రుడికి వారసులుగా, ధర్మజుడికి సోదరులుగా సలహా దారుడు బుకాయిస్తున్నారు. ప్రతిదానికి ప్రతిపక్షం పై ఎదురు దాడి చేసి తప్పించు కొన్నట్లే డ్రగ్స్ మాఫియా పై కూడా ఎదురు దాడి చేసి తప్పించుకొంటామంటే కుదరదు ప్రజలకు సమాధానం చెప్పాలి. డ్రగ్స్ బిగ్ బాస్ ఎవరని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన స్థానంలో వున్నవారు



ఎదురుదాడి చెయ్యడం ఏమిటి? తాలిబన్ దేశం నుంచి ఏపీ కి డ్రగ్స్ దిగుమతి పట్టుపడినప్పుడు కూడా ఇంతే డ్రగ్స్ మాఫియా పై పరదాలు కప్పే ప్రయత్నం చేసారు సజ్జల .

గతంల్లో బ్రెజిల్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతూ విజయ సాయిరెడ్డి ట్వీట్ చేసినట్లు సమాచారం.కావునా బ్రెజిల్ కి,విజయ సాయిరెడ్డికి సంభందం ఏమిటో ఆయన చెప్పాలి. ప్రభుత్వ సహకారం లేకుండా రూ 50 వేల కోట్ల విలువైన డ్రగ్స్ ను డ్రై ఈస్ట్ పేరుతో ట్రాన్స్ పోర్టు చెయ్యడం సాధ్యమా? జాతి పురోగతికి ఆధార భూతమైన రేపటి పౌరుల భవితను బలి పీఠం మీదకు నెడుతున్న మాదక ద్రవ్య ఉగ్రవాదంపై ప్రభుత్వానిది ప్రేక్షక పాత్రే అని చెప్పాలి. డ్రగ్స్ డాన్‌పై సజ్జల పరదాలు కప్పే ప్రయత్నం చేస్తున్నారని స్పష్ట%శీ%గా అర్థం అవుతుంది. డ్రగ్స్ మాఫియా పై ఉక్కు పాదం మోపక పొతే యువత నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి వుంది. అధికార పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనేక రూపాల్లో వెల కోట్లు ప్రజాధనం దోపిడీ చేస్తున్నా ధన దాహం తీరక డ్రగ్స్,ఎర్రచందనం, గంజాయి, మైన్,ల్యాండ్,శాండ్,వైన్ మాఫియాలకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చి ప్రజాధనం దోపిడీ చేస్తున్నారు. కొందరు అక్రమార్కులు ఎగుమతి,దిగుమతులకు విశాఖ పోర్టును ఎంచుకోవడంతో దేశ నలుదిక్కుల నుండి హెరాయిన్, కొకైన్, గంజాయి వంటి భయంకర మత్తు పదార్థాలు రాష్ట్రంలోకి చొరబడుతున్నాయి. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, దాన్ని అమలు చేసే నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి), ఇ.డి, డిఆర్ఐ వంటి సంస్థలు ఉన్నా బిగ్ బాస్ ఆదేశాలతో దూరంగా వుంటున్నాయి. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువత అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తున్న మాదకద్రవ్యాలు వ్యసన పరుల సంఖ్యను పెంచి వ్యాపారాన్ని విస్తరించుకొంటున్నారు కొందరు అంతే కాదు తమ పాలనా వైఫల్యాలను, అసమర్థతను,అవినీతిని గుర్తించకుండా,ప్రశ్నించకుండా యువతని మత్తులో ముంచే కార్యక్రమం కూడా అమలు అవుతుంది. ఏది ఏమైనా పాలకవర్గాల అండ లేకుండా మాదక ద్రవ్యాల మాఫియా డాన్ ల ఆటలు సాగవు ఇది సాధ్యం కాదు కూడా. అసలు డ్రగ్స్ బిగ్ బాస్ లను వదిలేసి చిన్న,చితక వారిని అరెస్టులు చేసి చేతులు దులుపు కొంటున్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నిషేధిత మాదక ద్రవ్యాల రవాణా జరగడం పై అసలు దోషులెవరన్నది ప్రభుత్వం నిగ్గు తేల్చాల్సి వుంది. ఏది ఏమైనా డ్రగ్స్ బిగ్ బాస్ ఎవరో సమాదానం చెప్పాల్సిన స్థానంలో వున్నవారు ఎదురుదాడి చెయ్యడం సిగ్గు చేటు.

# న్యాయమూర్తులు అందరికి అదర్శంగా ఉండాలి

ఈరోజు న్యాయవ్యవస్థ ఒక్కటిమాత్రమే అందరు నమ్మేవిధంగా పనిచేస్తుంది అనుకోవచ్చు. మిగిలినవ్యవస్థలు అన్నికుడా కలుషితం అయిపోయాయి. ముఖ్యంగా ఈ అరాచక ప్రభుత్వం వచ్చినతరువాత అన్నివ్యవస్థలు భష్టుబట్టిపోయాయి.

అయితే న్యాయవ్యవస్థలో కూదా కొన్ని చీడపురుగులున్నాయని , గాలి జనార్దనరెడ్డికి డబ్బుతీసుకొని బెయిల్ ఇచ్చినప్పుడు తెలిసింది.వాళ్ళు కూడా ఆకాశమునుండి ఊడిపడినవారుకాదుకదా అని సర్దుకపోవలసి వస్తుంది.కానీ ఈమధ్య న్యాయవ్యవస్థని కొన్నివిషయాలలో చూస్తూంటే , ఇలాఉంటే ఎలా అనిభాదకలుగుతుంది .

తీర్పు ఇవ్వవలసి వచ్చినపుడు అదేరోజు తీర్పుచెప్పవచ్చు .కాదూ మరుసటిరోజు చెప్పవచ్చు. మరి చంద్రబాబు నాయుడు గారి కేసుకు సంభందించి 17 ఏ కేసు తీర్పు రిజర్వ్ చెయ్యబడి ఎన్నాళ్ళుఅయింది ?

ఇలా జరుగుతుంటె ఎదో వత్తిడిఉంది అని జనం అనుకునేదానికీ అవకాశముంది.

అలానే కొన్నికేసులు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు రిటైర్ అయినతరువాత కెంద్రప్రభుత్వము కొన్నిపదవులు కట్టబెడుతుంది. గతంలో ఈపరిస్టితి ఎపుడులేదు . జిల్లాకోర్టులలో సంవత్సరాల తరబడి కొన్నికేసులు తీర్పుఇవ్వకుండా రిజర్వ్ లోఉంటున్నాయి. కక్షిదారులు ఈలోపు చనిపోవటం కూడా జరుగుతుంది. ఈకేసు గెలిస్తే ఆస్తిమనకువస్తుందని అప్పులుచేస్తున్నారు.

మరి అలావస్తే న్యాయవ్యవస్త మీద ప్రజలకు నమ్మకం పోదా ! ఈరోజు అదివారం వస్తే న్యాయమూర్తులు గుళ్లచుట్టుతిరుగుతున్నారు. ఆదివారి వ్యక్తిగతమే ! కానీ సమాజంపైన ఎలాంటిప్రభావం పడుతుందో అలోచించండి. ఇలాభక్తి పెంచితే శాస్త్రీయసమాజం ఎలావస్తుంది.? మీరు కష్టపడి చదువుకొని న్యాయమూర్తులు అయ్యారు. మరి మీరు ఇలాగుళ్ళచుట్టూ తిరిగిన ఫొటోలుచూసి సామన్యుడు కి కూడా భక్తిపెరిగి , అలా విద్యార్థులలోకూడా భక్తిపెరిగి , దేశమే భక్తిమయం అవుతుంది. దేశంలొ శాస్త్రీయ దృక్పధం తగ్గిపోతుంది. అంతా దేవుడిమయం. ఇంక సైన్సు ఎందుకు ? ఒకవేళ వెళ్తే అదిమీ వ్యక్తిగతంకాబట్టి పత్రికలలో రాకుండా చూడండి .ఎవరికి నష్టముండదు.

నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



## పరుగులు పెడుతున్న పసిడి.. అదే దారిలో వెండి ధరలు

మగువలకు బ్యాడ్ న్యూస్.. బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.. నిన్నటి ధరలతో పోలిస్తే నేడు మార్కెట్ లో ధరలు భారీగా పెరిగాయి.. ఈరోజు 10 గ్రాముల బంగారం ధరపై 10 రూపాయలు పెరిగింది.. అలాగే వెండి కిలో ధర పై 100 రూపాయలు పెరిగింది.. హైదరాబాద్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 61,710 ఉండగా, అదే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 67,320 ఉంది.. కిలో వెండి ధరలు రూ.80,600 ఉంది.. ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,700 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,310 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,000 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.68,730 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,510 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.68,190.ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..61,860 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.67,470 గా ఉంది. హైదరాబాద్లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.61,710, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.67,320 లుగా ఉంది.

# చమక్ నయీ సోచ్‌కి కాంపైన్ ప్రారంభించిన కోలిన్

ఇళ్లల్లో పని చేసే వారి గౌరవార్థం, వారి పట్ల చూపించే వివక్షా పద్ధతులను నివారించడంలో ప్రజలను ప్రోత్సహించడానికి కోలిన్, భారతదేశపు నంబర్ 1 గ్లాస్, ఇంటి క్లీనర్ బ్రాండ్ చమక్ నయీ సోచ్‌కి కాంపైన్‌ను ప్రారంభించింది. ఇంటి పని మనుషులకు ఇంట్లో మిగిలిపోయినవి లేదా పాత దుస్తులు ఇవ్వడం, వారికి వేరుగా పాత్రలు కేటాయించడం వంటి పద్ధతులకు స్వస్తి చెప్పి వారిని కూడా కుటుంబంలో ఒకరిగా భావించే సమానత్వం భావనను అలవరచుకోవలసిందిగా కాంపైన్ వినియోగదారులను అభ్యర్థిస్తుంది. మన మనస్థత్వాల్లో ఒక కొత్త నమ్మకం, మెరుపును తీసుకువచ్చే సామాజిక మార్పును ప్రోత్సహించడంపై చమక్ నయీ సోచ్‌కి ప్రాధాన్యతనిచ్చింది, కాగా కోలిన్ ఇళ్లల్లో పలు ఉపరితలాలు మెరిసేలా నిర్ధారిస్తుంది. నేటి కాలంలో, మన డొమెస్టిక్ హెల్ప్‌ల సాటిలేని సేవలు మన జీవితాలు కొనసాగడంలో సహాయపడుతున్నాయి, అయితే, వారి కోసం వేరుగా పాత్రలు కేటాయించడం, పాత దుస్తులు ఇవ్వడం వంటి సంప్రదాయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కాంపైన్‌ను పొడిగిస్తూ, కోలిన్ కలక్షన్ డ్రైవ్ కూడా నిర్వహిస్తుంది డిస్కార్డ్ ద కప్ – ఈ డ్రైవ్‌లో భాగంగా తమ డొమెస్టిక్ హెల్ప్స్ కోసం ఉంచిన ఉపయోగించిన పాత్రలు ఇవ్వవలసిందిగా, ఇంటి పనిమనుషుల పట్ల వివక్షను అంతం చేసి ఉద్యమంలో చేరవలసిందిగా ప్రజలను అభ్యర్థిస్తోంది. కోలిన్ ఈ డ్రైవ్ ద్వారా ఇంటి పనిమనుష్యులకు కృతజ్ఞత చూపించి, సహానుభూతి సంస్కృతిని ప్రేరేపించే లక్ష్యాన్ని కలిగి ఉంది. హైజీన్, రెకిట్–దక్షిణాసియా రీజనల్ మార్కెటింగ్ డైరెక్టర్ సౌరభ్ జైన్, మాట్లాడుతూ దశాబ్దాలుగా, కోలిన్ వినియోగదారుల ఇళ్లల్లో పలు ఉపరితలాల మెరుపును నిర్వహించడంలో సాటిలేని పేరు సంపాదించింది. ఈ మెరుపు మన వినియోగదారుల మనస్సులను, హృదయాలను కూడా ప్రకాశింపచేసే మరింత ఆధునికమైన సమానమైన ఆలోచనల వైపు అత్యధిక వినియోగదారుల మనస్సాక్షిల అభివృాఎద్ధిలో కూడా ప్రతిబింబిస్తుంది.




ఇళ్ల ఉపరితలాలను శుభ్రం చేసే బ్రాండ్ గా, డొమేస్టిక్ హెల్ప్సు మా శ్రేణిలో మరీ ప్రధానంగా మా వినియోగదారుల జీవితంలో పెద్ద బాధ్యతవహిస్తారు. కోలిన్ కొత్త కాంపైన్, చమక్ నయీ సోచ్‌కి ఇళ్లల్లో మరింత సమీకృత వాతావరణాన్ని ప్రోత్సహించడంలో ఇంటి పనిమనుష్యులకు మరింత అవసరమైన గౌరవాన్ని తీసుకురావడంలో మా నిబద్ధతకు ఒక రుజువు. చిన్న విషయాలే విజయం సాధిస్తాయి అనే సామెత నుండి ప్రేరణతో మేము మా కాంపైన్‌ను ప్రారంభించాము. ఇది మీ హౌస్ హెల్ప్ కోసం వేరుగా పాత్రలు వినియోగించే వివక్షను నిర్మూలిస్తుంది. మన ఇళ్ల వలే మన హృదయాల కూడా మెరవడానికి, మమ్మల్ని మద్దతు చేయవలసిందిగా, ఇంటి పనిమనుషుల పట్ల ఎంతో కాలంగా అనుసరిస్తున్న ప్రవర్తన నుండి బయటపడవలసిందిగా మేము ప్రజలను అభ్యర్థిస్తున్నాం అన్నారు.



## ప్రారంభమైన
## హునార్ మహోత్సవ్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, : – ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో గాంధీ స్మృతి దర్శన్ సమితి న్యూఢిల్లీ సహకారంతో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. భారతదేశపు హస్తకళలు, వంటకాలు, సంస్కృతి యొక్క మహోన్నత వారసత్వంను ప్రతిబింబించే శక్తివంతమైన ప్రదర్శనను ఇది అందిస్తుంది. మార్చి 28 నుండి ఏప్రిల్ 8 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో 12 రోజుల పాటు జరిగే ప్రదర్శనను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు డి. మధుకర్ నాయక్, సీఈఓ, ప్రారంభించారు. 25 కంటే ఎక్కువ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 350 మంది కళాకారులు, చేతివృత్తుల వారిని కలిగి ఉన్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో వివిధ రకాల చేతితో తయారు చేసిన వస్తువులను అందిస్తుంది. అప్లిక్ వర్క్ నుండి జనపనార–చెరకు హస్త కళల వరకు, ఇత్తడి ఉత్పత్తుల నుండి చెక్క బొమ్మలు, మరెన్నో వీటిలో ఉంటాయి. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన కళాకారుల యొక్క హస్తకళ, విశిష్ట సాంస్కృతిక సంప్రదాయాలను అన్వేషించే అవకాశం సందర్శకులకు ఉంటుంది. ఈ సందర్భంగా గాంధీ స్మృతి దర్శన్ సమితి, స్వయం ప్రతిపత్తి సంస్థ వైస్ చైర్మన్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం భారతదేశం న్యూఢిల్లీ విజయ్ గోయెల్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు; వైవిధ్యం, స్థిరత్వం, భారతీయ చేతిపనులు సంస్కృతి యొక్క వేడుక. మీరు సంప్రదాయ కళల అభిమాని అయినా, ఆహార ప్రియులైనా లేదా సంగీత ప్రేమికులైనా, ప్రతి ఒక్కరూ కనుగొని, మెచ్చుకోవడానికి ఇక్కడ ఏదో ఒకటి ఉంటుంది. ఈ ప్రదర్శన సందర్శకులకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదని అన్నారు. మార్చి 28 నుండి ఏప్రిల్ 8, 2024 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో జరుగుతుంది.

## తాజ్ డెక్కన్‌లో బ్రాండెడ్
## వస్త్రాల ఎగ్జిబిషన్ ప్రారంభం



హైదరాబాద్: హోటల్ తాజ్ డెక్కన్‌లో బ్రాండెడ్ దుస్తులు, వివిధ ఉపకరణాల ఎగ్జిబిషన్, అమ్మకాలు శనివారం ప్రారంభించారు. ఖాటూ శ్యామ్ బాబా బ్రాండ్ స్టోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో 80 శాతం వరకు భారీ తగ్గింపుతో అమ్మకాలు జరుపుతున్నామని బిమల్ గోయింకా తెలిపారు. ఫ్యాక్టరీ నుండి నేరుగా బ్రాండెడ్ దుస్తులు, షూస్ హోటల్ తాజ్ డెక్కన్, రోడ్డు నెం.1, బేలాపూర్ బస్తీ, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు అమ్మకాలు కేవలం 3 రోజులు మాత్రమే ఉన్నాయన్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ప్రవేశం పార్కింగ్ ఉచితమన్నారు. మెన్స్ యూరో, కలర్ ప్లస్, పార్క్ ఎవెన్యూ షర్టు కేవలం రూ.1200/–, లేడీస్ కుర్తీ కేవలం రూ. 600/–, పిల్లల దుస్తులు రూ.300–600/–, లేడీస్ మిక్స్ గార్మెంట్స్ కేవలం రూ.300–600/–, మెన్స్ యూరో, కలర్ ప్లస్, పార్క్ ఎవెన్యూ టి–షర్ట్ కేవలం రూ.550–800/–, మెన్స్ బ్రాండెడ్ జీన్స్ కేవలం రూ.1500/–, లేడీస్ బ్రాండెడ్ జీన్స్ కేవలం రూ.600/– 35 పైగా కౌంటర్లలో 30000కి పైగా దుస్తులు ప్రదర్శించబడుచున్నవన్నారు. ప్రత్యేక కౌంటర్‌లో పురుషుల బూట్లు పూమా, ఆదిడాస్, ఫీలా, క్లార్క్స్, హెచ్ ఆర్ ఎక్స్ మిక్స్ బ్రాండ్లు కూడా అనేక రకాలు ఒరిజినల్ ధర రూ. 1000/– నుండి రూ.12,000/– గలవి ఇప్పుడు కేవలం రూ.400/– నుండి రూ.2,000/– వరకు లభిస్తాయన్నారు. అన్ని రకాల కార్డులు డిజిటల్ పేమెంట్స్ స్వీకరించబడతాయని చెప్పారు.

## ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించిన ఆకాష్



వరంగల్: టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ కలలను సాకారం చేసుకునేందుకు వీలుగా 2024 ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న తమ కొత్త సెషన్ ప్రారంభానికి ముందు విద్యార్థుల కోసం వివిధ స్కాలర్షిప్లను ప్రకటించింది. మొదటి స్కాలర్‌షిప్ ఇన్‌స్టంట్ అడ్మిషన్ కమ్ స్కాలర్‌షిప్ టెస్ట్. మెడికల్, ఇంజనీరింగ్, ఫౌండేషన్ కోర్సులలో ప్రవేశానికి 90% వరకు స్కాలర్‌షిప్‌ను ఇది అందజేస్తుంది. అదనంగా, ఆకాష్ అమరవీరుల పిల్లలకు, రక్షణ సిబ్బంది, తీవ్రవాద ప్రభావిత వ్యక్తుల పిల్లలకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అనూప్ అగర్వాల్ మాట్లాడుతూ భారతదేశమంతటా విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రభావవంతమైన విద్యావకాశాలను అందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. మా స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ల వంటి కార్యక్రమాల ద్వారా, అర్హులైన విద్యార్థులకు తమ అకడమిక్, కెరీర్ ఆకాంక్షలు సాకారం చేసుకోవటానికి తగిన తోడ్పాటు అందించటం మా లక్ష్యం. మన సాహసోపేతమైన సాయుధ దళాల పిల్లల విద్యకు మద్దతిచ్చే మా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. విద్యలో శ్రేష్ఠతను, సమగ్రతను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## 3.5 లక్షల ఉద్యోగులకు ట్రైనింగ్..
# టీసీఎస్ కీలక ప్రకటన

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కు డిమాండ్ పెరుగుతున్న తరుణంలో.. ఈ టెక్నాలజీలో నైపుణ్యం ఉన్న వారికే దిగ్గజ కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడానికి సుముఖత చూపిస్తున్నాయి. ఇప్పటికే చాలామంది ఏఐలో శిక్షణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో అతిపెద్ద టెక్ కంపెనీ 'టీసీఎస్' లక్షల మంది ఉద్యోగులకు ఏఐలో ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు టీసీఎస్ దాదాపు 3.5 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ ఇప్పించినట్లు తాజాగా వెల్లడించింది. ఇప్పటి వరకు ఈ టెక్నాలజీలో ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చిన కంపెనీల జాబితాలో టీసీఎస్ ముందు వరుసలో నిలిచింది. టీసీఎస్ కంపెనీ ఈ ఏడాది ప్రారంభంలో 1.5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. ఆ తరువాత కూడా ఇంకొంతమందికి ట్రైనింగ్ ఇచ్చింది. మొత్తం మీద కంపెనీ ఇప్పటి వరకు ఏకంగా 3.5 లక్షల మందికి ఏఐ విభాగంలో ప్రాథమిక నైపుణ్య శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. ఏఐలో శిక్షణ పొందిన వారిలో.. సగం కంటే ఎక్కువ మంది కంపెనీకి చెందిన వారు ఈ టెక్నాలజీలో నైపుణ్యం సాధించినట్లు టీసీఎస్ పేర్కొంది. క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలో కస్టమర్ అవసరాలకు దృాఎష్టిలో ఉంచుకుని ఆయా విభాగాలలోని ప్రత్యేక యూనిట్ను ఏర్పాటు చేసిన ఘనత కూడా టీసీఎస్ సొంతం కావడం గమనార్హం. రాబోయే రోజుల్లో కంపెనీ మరింత మంది ఉద్యోగులకు ఏఐలో శిక్షణ ఇవ్వడానికి సంసిద్ధంగా ఉంది.

# క్లియర్‌ట్రిప్ బ్రాండ్ అంబాసిడర్‌గా మహేంద్ర సింగ్ ధోని

బెంగళూరు : ఫ్లిప్‌కార్ట్ కంపెనీ అయిన క్లియర్ట్రిప్ తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనిని ఎంచుకుంది. ఈ భాగస్వామ్యం క్లియర్ట్రిప్‌కి ఒక చారిత్రాత్మక మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే ఇది మహేంద్ర సింగ్ ధోనితో జత కట్టడం ఒకటి అయితే, ప్రయాణంలో సరైన ఎంపికలు చేసుకోవాలని మహేంద్ర సింగ్ ధోని సూచించడం మరోటి. క్లియర్‌చాయిస్ ప్రచారం కింద, నిర్ణయం తీసుకోవడాన్ని సులభతరం చేయడానికి , సౌకర్యవంతమైన, ఆందోళన–రహిత ప్రయాణ అనుభవాలను అందించడానికి ప్రయాణికులను ప్రేరేపించడం బ్రాండ్ లక్ష్యం. క్లియర్ట్రిప్ బ్రాండ్ అంబాసిడర్ మహేంద్ర సింగ్ ధోని మాట్లాడుతూ, నా కెరీర్ మొత్తంలో, ఖండాలు దాటి ప్రయాణించాను.

నేను నిజమైన గ్లోబ్ట్రాటర్గా ఉన్నాను. ప్రయాణం పట్ల నాకున్న ప్రేమను కనుగొన్నాను. చాలా సంవత్సరాల తర్వాత, నేను ఆసక్తిగా ఎదురుచూసే విషయంగా ప్రయాణం మారింది. ఆహ్లాదకరమైన, చిరస్మరణీయమైన, అర్థవంతమైన ప్రయాణం ఎలా ఉండాలో ప్రతిబింబించే బ్రాండ్ అయిన క్లియర్ట్రిప్ బోర్డులోకి వచ్చినందుకు నేను మరింత సంతోషంగా వున్నాను. నా కెరీర్‌లో నేను ప్రతిరోజూ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాను, కానీ క్లియర్ట్రిప్‌తో, నిర్ణయం తీసుకోవడం సులభం, సూటిగా ఉంటుంది. పారదర్శకత పట్ల వారి నిబద్ధత ఎంపికలను సులభతరం చేస్తుంది .




ఎవరైనా తమ కలల ప్రయాణంలో నమ్మకంగా వెళ్లేలా చేస్తుంది... అని అన్నారు. ఈ భాగస్వామ్యంపై క్లియర్ట్రిప్ సిఇఒ, అయ్యప్పన్ ఆర్ మాట్లాడుతూ మహేంద్ర సింగ్ ధోనిని క్లియర్ట్రిప్ కుటుంబానికి స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. అతను గౌరవనీయమైన క్రీడాకారుడు మాత్రమే కాదు ఆయన మొత్తం తరానికి స్ఫూర్తినిచ్చారు. విలువలకు ప్రసిద్ధి చెందిన ధోనీ, తరచుగా నమ్మకం, గొప్ప నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంతో సంబంధం కలిగి ఉన్నారు. అతనితో మా భాగస్వామ్యం ద్వారా, ప్రయాణంలో సజావుగా సరైన ఎంపికలు చేసుకునేందుకు వ్యక్తులను శక్తివంతం చేయాలని మేము ఆశిస్తున్నాము. మేము వేగంగా ఎదుగుతూనే ఉన్నందున, వారు ఎక్కడి నుండి వచ్చినా, ప్రతి ఒక్కరికీ ప్రయాణాన్ని సాధించగల ఆకాంక్షగా మార్చాలని మేము ఆశిస్తున్నాము. మహేంద్ర సింగ్ ధోనీ మాతో ఉండటంతో, పెద్ద సంఖ్యలో ప్రజలను, ఆత్మవిశ్వాసంతో బయటికి వెళ్లి ప్రపంచాన్ని అన్వేషించేలా ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకున్నాము అని అన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి ఈ క్రెడిట్ కార్డులు, వాలెట్ల రూల్స్ మారుతున్నాయ్




ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ( ప్రారంభమవుతోంది. ఈ కొత్త ఫైనాన్షియల్ ఇయర్ లో క్రెడిట్ కార్డుల రూల్స్ మారుతున్నాయి. ఎస్బీఐ, ఐసీఐసీఐ, యాక్సిస్, ఎస్ బ్యాంక్ లు క్రెడిట్ కార్డుల రివార్డ్ పాయింట్లలో మార్పులు చేస్తున్నాయి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఏప్రిల్ 1 నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాక్రెడిట్ కార్డ్ రివార్డు పాయింట్ల విధానాల్లో మార్పులు తీసుకొస్తుంది. అద్దె చెల్లింపులపై ఉన్న రివార్డు పాయింట్లను ఇకపై నిలిపివేయనుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డు దారులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఆరామ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎలైట్ సింప్లీ క్లిక్ ఎస్బిఐ కార్డ్ వాడుతున్నవారికి రివార్డు పాయింట్లు ఆగిపోనున్నాయి.

ఐసిఐసిఐ బ్యాంక్ : క్రెడిట్ కార్డు నుంచి వినియోగదారులు పొందుతున్న ప్రయోజనాలను మారుస్తున్న బ్యాంకుల్లో ఐసిఐసిఐ ఒకటి. కాంప్లిమెంటర్ ఎయిర్ పోర్టు లాంజ్ యాక్సెస్ నిబంధనలను సవరించింది. ఈ త్రైమాసికంలో ఈ అవకాశాన్ని వాడుకోవాలంటే.. గత త్రైమాసికంలో కనీసం రూ.35000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. యస్ బ్యాంక్ : ఐసిఐసిఐ మాదిరిగానే యస్ బ్యాంక్ కూడా ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ నిబంధనలను సవరించింది. ఈ సదుపాయం పొందాలంటే.. కనీసం రూ.10,000 ఖర్చు చేసి ఉండాలి. యాక్సెస్ బ్యాంక్ : రివార్డు పాయింట్లు, లాంజ్ యాక్సెస్ తో పాటు.. వార్షిక ఫీజుల్లో కీలక మార్పులు తెచ్చింది. జీవిత బీమా, గోల్డ్, ఇతర ఖర్చులను మాగ్నస్ క్రెడిట్ కార్డు ద్వారా జరిపితే.. ఎలాంటి రివార్డు పాయింట్లు ఉండవని స్పష్టం చేసింది. ఇక ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే.. గత త్రైమాసికంలో మూడు నెలల్లో కనీసం రూ.50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. అలాగే.. లాంజ్ లలో కాంప్లిమెంటరీ గెస్ట్ విజిట్ సంఖ్యను 8 నుంచి 4 కు తగ్గిస్తోంది. ఏప్రిల్ 20వ తేదీ నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఓలా మనీ : కొత్త ఆర్థిక సంవత్సరంలో ఓలా మనీ కూడా కొత్త మార్పులు చేస్తున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి వాలెట్ లోడ్ పరిమితి కనీసం గరిష్టంగా రూ.10,000 ఉండాలని తెలిపింది. నూతన ఆర్థిక సంవత్సరంలో నేషనల్ పెన్షన్ సిస్టమ్ కూడా మార్పులు చేస్తుంది. కొత్త రూల్ ప్రకారం.. వినియోగదారులంతా సిఆర్ఏ లాగిన్ సమయంలో టూ ఫాక్టర్ ఆధార్ అథెంటికేషన్ చేయవలసి ఉంటుంది. సెక్యూరిటీ కోసమే ఈ మార్పు చేసినట్లు ఎన్పిఎస్వెల్లడించింది.

# అద్దె భత్యంతో ఆదాయపు పన్ను మినహాయింపు

● ఇతరుల పాన్ కార్డులు వాడి అడ్డదారులు ● జరుగుతున్న మోసాన్ని గుర్తించిన ఐటీ శాఖ ● సదరు ఉద్యోగులపై చర్యలు షురూ

డిల్లీ: దేశంలో మరో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. ఇంటి అద్దె భత్యం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్న వైనాన్ని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది. ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. అద్దె ఇంట్లో నివసించనప్పటికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకోవడం కోసం ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా సుమారు 8–10 వేల కేసులను గుర్తించినట్లు ఐటీ శాఖ వర్గాలు తెలిపినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది. హెచ్ఆర్ఏ అనేది వేతనంలో భాగంగా ఉంటుంది. అద్దె ఇంట్లో ఉంటున్నవారు రెంటల్ అగ్రిమెంట్ చూపించి పన్ను మినహాయింపు పొందొచ్చు. కొందరు వ్యక్తులు తాము అద్దెకు లేకపోయినా అద్దె చెల్లిస్తున్నట్లు పేర్కొనడం వెలుగుచూసింది. ఇందుకోసం వారు ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా వినియోగిస్తున్నట్లు తేలింది. అంటే పాన్ కార్డుదారుడికి తన పేరుమీద అద్దె అదాయం వస్తున్నట్లు కూడా తెలీదన్నమాట. కోటి రూపాయల రెంట్ రిసిప్ట్ను ఓ వ్యక్తి పెట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. సదరు పాన్ కార్డుదారుడిని ఆరా తీస్తే తనకూ ఎలాంటి అద్దె రావడం లేదని పేర్కొనడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది.

ఆదాయపు పన్ను మినహాయింపు కోసమే కొందరు ఉద్యోగులు ఈ తరహాలో అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలిసింది. పాన్ కార్డు ఇలా దుర్వినియోగం అవుతుండడంతో ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తునకు సిద్ధమైంది. ఎవరైతే తప్పుడు ట్యాక్స్ క్లెయిమ్లు దాఖలు చేశారో వారిపై గురి పెట్టనుందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది తెలియాల్సిఉంది. నెలవారీ అద్దె రూ.50 వేలు, లేదా వార్షికంగా అయితే రూ.6 లక్షలు ఉన్నప్పుడు మాత్రమే మూలం వద్ద కోత వర్తిస్తుంది. సరిగ్గా ఇదే అదునుగా అద్దె ఆదాయంపై పన్ను కట్టకుండా కొందరు దీన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. నిత్య జీవితంలో జరిగే ఆర్థిక లావాదేవీలన్నీ పాన్తో ముడిపడి ఉంటాయి. ఒకప్పటితో పోలిస్తే సాంకేతికత కూడా బాగా అభివృాఎద్ధి చెందింది. పన్ను తప్పించుకోవడానికి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఐటీ శాఖ ఇట్టే పట్టేస్తుందని నిపుణులు చెబుతున్నారు. పన్ను మాట పక్కన పెడితే.. ఒకవేళ ఆదాయపు పన్ను శాఖకు చిక్కితే భారీ జరిమానాలతోపాటు, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ తల్లిదండ్రులకు అద్దె ఆదాయం చెల్లించాల్సినవారు కూడా చెక్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ పద్ధతిలో చెల్లించాలని సూచిస్తున్నారు. అద్దె అందుకుంటున్న వారు కూడా ఈ మొత్తాన్ని తమ అద్దె ఆదాయంలో చూపించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.




# ఎఫ్‌బిఐ పెట్టుబడుల వరద

### 2023-24లో మొత్తం రూ.3.4 లక్షల కోట్లు రాక

న్యూఢిల్లీ: ఈ నెల 31తో ముగియనున్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత మార్కెట్లోకి విదేశీ పోర్ట్ఫోలియో పెట్టుబడులు (ఎఫ్పీఐ) పోటెత్తాయి. డిపాజిటరీల వద్దనున్న సమాచారం ప్రకారం.. ఈసారి ఎఫ్పీఐలు ఈక్విటీ మార్కెట్లో రూ.2.08 లక్షల కోట్లు, డెట్ మార్కెట్లోకి మరో రూ.1.2 లక్షల కోట్లు కలిపి మొత్తం రూ.3.4 లక్షల కోట్లు గుమ్మరించారు. అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉండటం ఇందుకు ప్రధానంగా దోహదపడింది. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో మాత్రం మన ఈక్విటీల నుంచి విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోయాయి. 2022–23 ఆర్థిక సంవత్సరంలో నికరంగా రూ.37,632 కోట్లు, 2021–22లో రూ.1.4 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. అయితే 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్పీఐల రాకపై మజర్స్ మేనేజింగ్ పార్ట్నర్ భరత్ ధావన్ అప్రమత్తతతో కూడిన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రగతిశీల సంస్కరణలు, ఆర్థిక స్థిరత్వం, ఆకర్షణీయ పెట్టుబడి మార్గాలు ఎఫ్పీఐల జోరు కొనసాగేందుకు దోహదపడవచ్చన్నారు. అయితే, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఆందోళనలు పెట్టుబడుల ప్రవాహంపై ప్రభావం చూపవచ్చన్నారు.

## రూ.20 లక్షల బైక్‌పై
# రూ.60 వేలు డిస్కౌంట్!




బైక్ ఎంతా.. 20 లక్షలా.. వాడియేమ్మ. రూ. 20 లక్షలైతే కారే కొనచ్చు కదా.. ఈ డైలాగ్ ఎక్కడో విన్నట్టుగా ఉంది కదూ..! గమ్యం సినిమాలో మన అల్లరి హీరో నరేష్ డైలాగ్ ఇది. డైలాగే కాదు.. నిజమే కదా.. 20 లక్షలకు బైక్ ఎందుకు భయ్యా అని అనుకుంటారు చాలా మంది. కానీ ఒక్కసారి ఆ బైక్పై రైడ్ వేస్తే ఎలా ఉంటుందో చూడండి. పోనీ ఒక్కసాని అలా రూ.20 లక్షల బైక్పై ఓ డ్రీమ్లోకి వెళ్లిరండి. స్పోర్టీ లుక్తో ఉండి మంచి పికప్, జుయ్ మనే ఇంజిన్, స్టైలిష్ బైక్ కొనాలని యువతకు చాలా కోరికగా ఉంటుంది. ఇంకా చెప్పాలంటే సిటీలో సరదాగా నడుచుకుంటూ వెళుతుంటే.. ఒక్కసారిగా జుయ్ అని సౌండ్ వినిపిస్తే.. మన చెవులు, మనసు దాన్ని ఫీల్ అవుతాయి. మీరు కూడా మంచి స్పోర్టీ లుక్ ఉన్న బైక్ కొనాలనుకుంటున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. ప్రముఖ లగ్జరీ బైక్ల తయారీ కంపెనీలు వల్కాస్ , నింజా 650పై కంపెనీలు భారీ ఆఫర్లు ప్రకటించాయి. అవేంటో చూడండి. వల్కాన్ ఎస్ మరియు నింజా కొనుగోలుపై కవాసకి ఇండియా గుడ్ టైమ్స్ వోచర్ని అందిస్తోంది. ఈ విధంగా కంపెనీ నింజా 650ని రూ.60 వేల తగ్గింపుతో విక్రయిస్తుండగా, వల్కాన్ ఎస్ మాత్రం రూ.30 వేల తగ్గింపుతో విక్రయిస్తోంది. తగ్గింపు మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ రెండు కవాసకి బైక్లలో దేనినైనా కొనుగోలు చేస్తే గరిష్టంగా రూ.60 వేల వరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, వోచర్ను పరిమిత స్టాక్పై మాత్రమే పొందవచ్చని సంస్థ తెలిపింది.

వల్కాన్ , నింజా 650 ధర

కవాసకి నింజా 650 ఎక్స్ షోరూమ్ ధర రూ. 7.16 లక్షలు, వల్కన్ ఎస్ ధర రూ. 7.10 లక్షలుగా ఉంది. రెండు మోటార్ బైకులు ఒకే 649 సిసి, లిక్విడ్–కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజన్ని కలిగి ఉన్నాయి. అయితే ఇంజిన్ భిన్నంగా ట్యూన్ చేయబడింది.

పెర్ఫార్మెన్స్

ఈ రెండు బైకుల పెర్ఫార్మెన్స్ గురించి చెప్పాలంటే.. నింజా 650 యొక్క పవర్ట్రైయిన్ 8,000 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 67 బిహెచ్పి శక్తిని 7,700 ఆర్పీఎం వద్ద 64 ఎన్ఎం గరిష్ట టార్క్ అవుట్పుట్ను ఉత్పత్తి చేస్తుంది. వల్కాన్ ఎస్ విషయానికి వస్తే.. ఇది గరిష్టంగా 7,500 ఆర్పీఎంవద్ద 60 బిహెచ్పిశక్తిని ఉత్పత్తి చేస్తుంది. అయితే టార్క్ అవుట్పుట్ 6,600 ఆర్పీఎం వద్ద 62.4 ఎన్ఎం. రెండు బైకులు 6–స్పీడ్ గేర్బాక్స్ని కలిగి ఉన్నాయి.



# కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు

● సీఎం రేవంత్ రూ. 2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపాడని కేటీఆర్ వ్యాఖ్య ● హనుమకొండ పోలీసులకు బత్తిన శ్రీనివాస్ రావు అనే కాంగ్రెస్ నేత ఫిర్యాదు ● ఐపీసీ 504,505(2) సెక్షన్ల కింద కేసు నమోదు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి రూ. 2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపాడంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ పోలీసులకు బత్తిన శ్రీనివాస్ రావు అనే కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేశారు. అయితే హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారా హిల్స్ స్టేషన్‌కు అక్కడి పోలీసులు బదిలీ చేశారు. కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 504,505(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? బీజేపీ ప్రభుత్వమా? అని అర్థం కావడం లేదన్నారు. సామంత రాజులా రేవంత్ ఢిల్లీకి రూ.2500 కోట్లు కప్పం కట్టారని ఆరోపించారు. దీనికోసం ఆయన అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి.

# పీవీకి భారతరత్న ప్రదానం

● స్వీకరించిన కుమారుడు ● పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ

ఢిల్లీ: దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానోత్సవం శనివారం నిర్వహించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్‌రావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు. పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడతల్లో భారతరత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్, భాజపా అగ్రనేత ఎల్.కె.ఆడ్వాణీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ను ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. ఇందులో నలుగురికి మరణానంతరం ఈ అవార్డు లభించగా.. నేడు వారి కుటుంబసభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరీ ఠాకుర్ తరఫున ఆయన కుమారుడు రామ్నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనవుడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యా రావు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము,



ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఆద్వాణీ ఇంటికెళ్లి భారతరత్న ప్రదానం చేయనున్నారు.




# ఒక్కసారి టచ్ చేసి చూడు

**బీజేపీ మహేశ్వర్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ కౌంటర్**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః 'మా ప్రభుత్వాన్ని ఒక్కసారి టచ్ చేసి చూడు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని హెచ్చరించారు. గాంధీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మూర్ఖులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు పాడిందే పాట అన్న సామెతలా ఉందని ఎద్దేవా చేశారు. ఆయనేమీ జ్యోతిష్యం చదవలేదన్నారు. అంతకుముందు, బీజేపీ ఎమ్మెల్యేలను టచ్ చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 48 గంటల్లో కూలిపోతుందని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తోందన్నారు.

అదే బీసీల గురించి బీఆర్ఎస్‌లో అడిగే పరిస్థితి ఉందా? అని నిలదీశారు. పార్టీ పెట్టినప్పటి నుంచి కేసీఆర్ తప్ప ఎవరైనా అధ్యక్షుడిగా ఉన్నారా? అని ప్రశ్నించారు. పార్టీ అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా... ఫ్లోర్ లీడర్, అధ్యక్ష పదవి అన్నీ వారికేనని విమర్శించారు. కనీసం కేసీఆర్ సీఎం అయినప్పుడు అయినా బీసీకి పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి ఉండవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇప్పుడైనా ఎన్నికలకు ముందు బీసీలకు మీ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని సూచించారు. కేటీఆర్‌కు చాలా తెలుసనుకున్నానని.. కానీ ఏమీ తెలియదన్నారు.

## రాజ్‌నాథ్ అధ్యక్షతన
# బీజేపీ మేనిఫెస్టో కమిటీ

● 27 మందితో కమిటీని ప్రకటించిన జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
● కన్వీనర్‌గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్‌గా పీయూష్ గోయెల్
● తెలుగు రాష్ట్రాల ప్రతినిధులకు దక్కని చోటు



న్యూఢిల్లీ: లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలలో ముందున్న భారతీయ జనతా పార్టీ కీలకమైన ఎన్నికల మేనిఫెస్టో కమిటీని శనివారంనాడు ఏర్పాటు చేసింది. కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన 27 మందితో కమిటీని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ కన్వీనర్గా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కో-కన్వీనర్గా పీయూష్ గోయెల్ను నియమించారు. కమిటీ ఇతర సభ్యులుగా ఇటీవలే ఎన్నికైన ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజీవ్ చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, రాజీవ్ చంద్రశేఖర్, స్మృతి ఇరానీ తదితరులు ఉన్నారు. ఏడుదశల్లో జరిగే లోక్సభ ఎన్నికలు ఏప్రిల్ 19న మొదలై జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## కేటీఆర్, హరీష్ రావు నీతిమంతులా



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కేటీఆర్, హరీష్ రావు నీతి మంతుల్లా మాట్లాడుతు న్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాబోతుంది. కల్వకుంట్ల కుటుంబ నేతలను మించిన పవర్ బ్రోకర్లు ఇంకెవరు లేరు.

పది సంవత్సరాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. తాము చేస్తే సంసారం..వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారం లా హరీష్ రావు, కేటీఆర్ ప్రవర్తిస్తున్నారు బిఆర్ఎస్ పాలనలో సొంత పార్టీ ఎమ్మెల్యే,ఎంపిలను కూడా కలవని నీచ చరిత్ర కేసీఆర్ ది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవలని సీఎం రేవంత్ రెడ్డి తలచుకుంటే 24గంటల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖాళీ అవుతారు. తెలంగాణ భవన్ అయిన పార్టీ ఆఫీస్ ను మూసివేసి స్టార్ హోటల్ గా మార్చి బిజినెస్ చేసుకుంటే హరీష్,కేటీఆర్ కి మంచిదని మేడిపల్లి హితవు పలికారు.

## మోడీది పెద్ద డ్రామా

**నిరంజన్ సీనియర్ ఉపాధ్యక్షులు**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల నియమ నిబంధనలకు తూట్లు పొడిచారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ఆరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ వచ్చాక ఆ పరిధిలో ఉన్న ప్రభుత్వానిది కేర్ టేకర్ ప్రభుత్వం మాత్రమే. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ప్రధాని మోడీ చాయ్ పే చర్చ చేస్తున్నాడు.

బిలిగేట్స్ తో ప్రధాని మోడీ చాయ్ పే చర్చ చేసాడు. ఎన్నికల కోడ్ కి ఇది విరుద్ధం ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా మోడీ నడుచుకుంటున్నాడు. బిలిగేట్స్ తో తనకు సాన్నిహిత్యం ఉన్నదని ఓటర్లను నమ్మించే డ్రామా కి మోడీ తెరలేపారని నిరంజన్ విమర్శించారు.

# ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు

**మరో ఆప్ మంత్రికి ఈడీ సమన్లు**




ఢిల్లీ .. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో డొంక కదులుతోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు.. ఇటీవలే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కవిత తీహార్ జైల్‌లో జ్యుడిషియల్ రిమాండ్ లో ఉండగా.. కేజ్రీవాల్ కు ఈడీ కస్టడీని పొడిగించింది రౌస్ అవెన్యూ కోర్టు. ఏప్రిల్ 1 వరకూ ఆయన ఈడీ కస్టడీ లోనే ఉంటారు. తాజాగా.. ఢిల్లీ మద్యం కేసుకు లింకై ఉన్న మనీలాండరింగ్ కేసులో మరో ఆప్ మంత్రికి ఈడీ సమన్లు జారీ చేసింది. ఢిల్లీ హోం, రవాణా, న్యాయశాఖ మంత్రి అయిన కైలాష్ గెహ్లాట్ కు శనివారం నోటీసులిచ్చింది. ఈ కేసు విచారణకు ఈరోజే హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. విచారణ సమయంలో ఆయన చెప్పే సమాధానాలను ఈడీ రికార్డ్ చేయనుంది. కైలాష్ గెహ్లాట్ విచారణలో మరింత కీలక సమాచారాన్ని రాబట్టాలని ఈడీ భావిస్తోంది. కాగా.. కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నా.. ఢిల్లీ సీఎంగా పాలన కొనసాగిస్తున్నారు. దీనిపై ఇటీవలే పిటిషన్ దాఖలవ్వగా.. కేజ్రీవాల్ జైలు నుంచి పాలన కొనసాగిస్తే మీకేం ఇబ్బంది అని సుప్రీంకోర్టు పిటిషన్ దారులకు మొట్టికాయలు వేసింది. తాజాగా ఢిల్లీ హైకోర్టులో సైతం ఆయనను పదవి నుంచి తొలగించాలని మరో పిటిషన్ దాఖలైంది.

# ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు

● గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ దళాలు ● కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా అమెరికా ఫైటర్ జెట్ల సరఫరా ● వెల్లడిస్తున్న అంతర్జాతీయ నివేదికలు

మాస్కో... ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకుపడుతున్న సమయంలో ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్కు రెండు వేలకు పైగా బాంబులు, ఫైటర్ జెట్లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతే కాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది. కాగా ఇజ్రాయెల్కు ఆయుధాల బదిలీపై వైట్హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.

గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది. గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000 మంది ప్యాలస్తీనియన్లు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.



గాజాలో తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మానంపై ఓటింగ్కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్కు సైనిక నిధులు నిలిపివేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడెన్ను కోరినా ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణ, ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ అమెరికన్లు బాధపడుతున్నారని శుక్రవారం ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడెన్ అంగీకరించారు.

# కడియం కారు దిగడం ఖాయమే



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృఎద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృఎద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు.

## బీఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

**కారు దిగనున్న కాలేరు వెంకటేశ్?**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గులాబీ బాస్ కేసీఆర్‌కు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి పక్క పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు పార్టీని వీడతారంటూ ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు..



కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందచ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో ఆయన రేపు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తన భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో కాలేరు వెంకటేష్ టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గత నాలుగు రోజులుగా కాలేరు వెంకటేష్ పార్ట కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందుబాటులో లేకపోవడంతో ఇవాల్టి కేటీఆర్ అంబర్ పేట పర్యటన వాయిదా వేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు దిగి కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది.

# కోమటి రెడ్డి మరో షిండే

● ఆయన బీజేపీతో టచ్‌లో ఉన్నారు ● 48 గంటల్లో ప్రభుత్వం పడిపోతుంది ● పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని సిఎం చూస్తున్నారు ● రేవంత్ వసూళ్ల చిట్టా బీజేపీ దగ్గర ఉంది ● ఆర్-ట్యాక్స్ కింద రూ.3వేల కోట్లు వసూలు చేశారు ● బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూస్తే 48 గంటల్లో ప్రభుత్వం పడిపోతుందని బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఎవరూ ఎవరికీ అమ్ముడుపోరన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తే మాత్రం ప్రభుత్వం ఉండదని హెచ్చరించారు. మేం కనుక గేట్లు తెరిస్తే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్యయుతంగా పాలన చేస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ లోక్‌సభ ఎన్నిల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. తమ ప్రభుత్వాన్ని బీజేపీ కూలగొడతాం అంటే ప్రజలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. ఇదేమైనా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనుకుంటున్నారా? అని మండిపడ్డారు. అవసరమైతే బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రేవంత్ రెడ్డి వసూళ్ల చిట్టా తమ వద్ద ఉందన్నారు. హైదరాబాద్ డబ్బులను దేశ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ వినియోగిస్తోందని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో తన ముఖ్యమంత్రి పదవి పోతుందనే భయం రేవంత్ రెడ్డికి ఉందని విమర్శించారు. సీఎం పదవిపై పదిమంది మంత్రులు కన్నేశారన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ఇతర పార్టీల్లో చేరేవారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇప్పుడు రాజీనామా చేయకుండానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటున్నారు? అని ప్రశ్నించారు. తాను షిండే అవుతానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో గడ్కరీతో అన్నారని... ఆయన చెప్పింది వాస్తవమేనని... తమ అధిష్ఠానంతో టచ్లో ఉన్నారని చెప్పారు. విచారణల పేరుతో రేవంత్ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి వసూళ్ల చిట్టా తమ వద్ద ఉందని తెలిపారు. ఆర్-ట్యాక్స్ కింద రూ.3వేల కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. తాను షిండే పాత్ర పోషిస్తానని గతంలో కోమటిరెడ్డి అన్నది వాస్తవమే అన్నారు. తమ్ముడి భార్యకు టిక్కెట్ రాకుండా చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆరోపణలు గుప్పించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు ఉన్నాయి. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకుంటారని చెబుతున్నారు. అయితే బీజేపీ ఎమ్మెల్యేలపై మాత్రం ఎలాంటి చర్చ జరగడం లేదు. కొద్ది రోజుల కిందట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే ఆ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నేత కోనేరు కోనప్ప కాంగ్రెస్‌లో చేరడంతో పాల్వాయి హరీష్ బాబు పార్టీ మారే అవకాశం లేదని తేలిపోయింది.

## రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పటి నుంచే
# ఫోన్ ట్యాపింగ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు. ప్రభాకర్ రావు రిటైర్ అయ్యాక ఆయనను పావుగా వాడుకొని ఫోన్ ట్యాపింగ్ చేశారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. చివరకు భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్ అయిదేళ్ల పాటు ట్యాపింగ్‌లో ఉందన్నారు. చివరకు కేసీఆర్ తన సన్నిహితుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో కేసీఆర్ దుర్మార్గం బయటపడిందన్నారు.

# కరెన్సీ నోటుపై అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

● నాడు అంబేద్కర్ లేకుంటే నేడు ఆర్బిఐ లేదు
● బీసీ నేత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఏప్రిల్ 1న 89వ వార్షికోత్సవాలను నిర్వహిస్తుంది దానికి సంతోషిస్తున్నాం కానీ ఆర్బిఐ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టి ఆయన చరిత్రను పౌర సమాజానికి తెలియజేయకపోవడం చాలా బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విద్యానగర్ ఆయన క్యాంప్ ఆఫీసు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సి ఏ పీ ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ ఆర్బిఐ 89వ వార్షికోత్సవాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్బిఐ చరిత్ర ఆయన రూపొందించిన వాల్ పోస్టర్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో కృష్ణయ్య మాట్లాడుతూ మొదటి స్వాతంత్ర పోరాటం, స్వదేశీ ఉద్యమం, మొదటి ప్రపంచ యుద్ధం, జలియన్వాలాబాగ్ సంఘటన, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధించుకుంటామని ఈ యొక్క పోరాటాల ద్వారా మన దేశంలో కోటి 50 లక్షల మంది చనిపోయారు. దీని కారణంగా రూపాయి విలువ పడిపోయింది పేదవాడికి అన్నం దొరకడం లేదు ఈ దేశమే ఆర్థిక సంక్షోభంలో నిట్టబడింది బ్యాంకులన్నీ మూతపడ్డాయి ఈ యొక్క నష్టాన్ని పూరించడానికి గతంలో ఉన్న బ్యాంకులన్నిటినీ కలిపి బ్రిటిష్ ప్రభుత్వం 1921 జనవరి 27న ఇంపీరియల్ బ్యాంకు ను ఏర్పాటు చేసింది ఆ యొక్క బ్యాంకు విధులు నిర్వహించడం లోనే విఫలమైంది అప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం ఇండియన్ బ్యాంకింగ్ చరిత్ర పుస్తకాన్ని రాసి 1923లో హిల్టన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ కు ఇవ్వడం వల్ల ఇది వాస్తవాన్ని గ్రహించి 1934 చట్టం సెంట్రల్ లెజిస్టివ్ ఆమోదించారు 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ అమల్లోకి వచ్చింది అదేవిధంగా 1949 జనవరి 1న బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం బ్యాంకులను జాతీయ చేయడం భారత ప్రభుత్వ రంగ సంస్థలో నాలుగు సింహాల బొమ్మను రాజముద్రగ పెట్టాలని అంబేద్కర్ చెప్పడం వల్ల కరెన్సీ నోట్లపై రాజముద్ర వేశారు నాడు అంబేద్కర్ లేకుంటే నేడు ఆర్బిఐ లేదు అని అన్నారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫొటోస్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 2015 ఏప్రిల్ న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ 80 సంవత్సరాల వేడుకలు మహారాష్ట్రలో జరిగాయి ఈ యొక్క వేడుకలకు ముఖ్యఅతిథిగా ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్.బి.ఐ గవర్నర్ రఘురాం రాజన్ ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఆ వేడుకల్లో మన దేశా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ బడుగు వర్గాల బలోపేతం చేయడమే లక్ష్యంగా బ్యాంకింగ్ రంగం కృషి చేయాలి అంటూనే 2025 ఆర్బిఐ 90 సంవత్సరాల వేడుకలలో ఆర్థిక సమ్మిళిత వృద్ధిని సాధించుటకు రోడ్ మ్యాప్ రూపొందించాలని మహాత్మ గాంధీ 150వ జయంతి జరుపుకొని ఆయనను కొనియాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు నందగోపాల్, రామకృష్ణ, రాజ్ కుమార్, పృధ్వి గౌడ్, నిఖిల్, కృష్ణమూర్తి, బూడిద మధు తాడెం అనిల్, కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# గ్యాస్ గోదాం వద్ద అగ్ని మాపక అప్రమత్తత అవసరం

**పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్యాస్ సిలిండర్ల గిడ్డంగి ఉన్న ప్రాంతాల్లో చెత్తా చెదారం నిల్వ ఉండకుండా ఆయా ఏజన్సీ నిర్వాహకులు జాగ్రత్త లు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ డి టీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.

శనివారం నాడు ఆయన శంషాబాద్ లో మాట్లాడుతూ.. ప్రమాణాల ప్రకారం నిబంధనలకు అనుసారం గ్యాస్ సిలిండర్ల గోదాం లు జనావాసాలకు దూరంగా నే ఉన్నా.. ఆయా ప్రాంతాల్లో డంప్ చేసిన చెత్త ను కాల్చడం వల్ల నో, లేదా సమీపం లో ఉన్న స్క్రాప్ తగలబడటం వల్ల కూడా ఆ ధాటికి గ్యాస్ సిలిండర్లు పేలి పోయే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. అందుకే ముందస్తు జాగ్రత గా గ్యాస్ సిలిండర్ల గోదాం లకు దరి దాపుల్లో అగ్ని ప్రమాదం జరిగేందుకు ఆస్కారం లేకుండా జాగ్రత్త లు తీసుకోవడం ఎందుకైనా మంచిదని మాచన రఘునందన్ సూచించారు. ఒక వేళ గ్యాస్ సిలిండర్ల కు మంటలు అంటుకుని పేలితే ఆస్తి నష్టం తో పాటు,ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు.



# రాజకీయాలకు మాజీ మంత్రి బండారు గుడ్ బై

విశాఖపట్నం... అసెంబ్లీ ఎన్నికల ముందు టీడీపీకి బిగ్ షాక్ తగిలింది. టీడీపీ మాజీ మంత్రి, సీనియర్ నేత బండారు సత్యనారాయణ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. టీడీపీ నుంచి టికెట్ ఆశించిన ఆయనకు ఆశాభంగం కలిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆయన రాజకీయలకు గుడ్ బై చెప్పారు. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులో భాగంగా బండారు సత్యనారాయణ విశాఖ జిల్లా పెందుర్తి సీటు ఆశించారు. అయితే పొత్తులో భాగంగా ఆ సీటు జనసేన నేత పంచకర్ల రమేశ్ కు దక్కింది. దీంతో ఆయన తీవ్ర అంసత్యాప్తికి గురయ్యారు. అయితే పార్టీ తన నిర్ణయం మార్చుకుని చివరి లిస్ట్ లో అయినా తన పేరును ప్రకటిస్తుందేమోనని వేచి చూశారు. చివరి జాబితాలో కూడా ఆయనకు టీడీపీ టికెట్ కేటాయించలేదు. దీంతో పార్టీ మారడం ఇష్టం లేని ఆయన రాజకీయలకు స్వస్థి పలికారు.

ఇటీవలే పెందుర్తి టికెట్ జనసేన నేతకు కేటాయించడంతో ఈయన తీవ్ర మనోవేదనకు గురయ్యారు. వెంటనే అస్వస్థతకు గురయ్యారు. ఒక్కసారిగా ఆయన బీపీ, షుగర్ లెవెల్స్ పెరిగాయి. దీంతో వెంటనే ఆయన కుటుంబ సభ్యులు సత్యనారాయణను ఆస్పత్రిలో చేర్పించారు. అయితే టీడీపీ బండారుకు టికెట్ కేటాయించకపోవడంతో.. ఆయన వైసీపీలో చేరుతారనే ప్రచారం కూడా జరిగింది. కానీ వాటన్నింటికి బండారు సత్యనారాయణ చెక్ పెట్టారు.

విశాఖలోని పరవాడ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తాను రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు సత్యనారాయణ ప్రకటించారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

రాజకీయంగా తనకు ఇదే చివరి సమావేశం అని కూడా కార్యకర్తలకు, అభిమానులకు తెలిపారు.

తాను రాజకీయాల నుంచి తప్పుకున్నాసరే.. పార్టీ కార్యకర్తలకు మాత్రం అండగానే ఉంటానని హామీ ఇచ్చారు.

# కొడాలి కోటను బద్ధలు కొడతామంటున్న తెలుగుదేశం





● అడుగు పెట్టనివ్వనంటున్న నాని ● వరుసగా గెలుపు సాధిస్తూ వస్తున్న కొడాలి నాని

● ఈసారి గుడివాడలో ఓడించి తగిన గుణపాఠం చెప్తామన్న రాము

గుడివాడ.... కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గుడివాడ అసెంబ్లీ ఎంతో కీలకమైన నియోజకవర్గం. తెలుగువాడి కీర్తి ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన అన్న నందమూరి తారక రామారావు ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టిన నియోజకర్గం. కమ్యూనిస్టుల ఖాతాలో ఉన్న ఈ నియోజకవర్గంపై తొలుత కాంగ్రెస్పా గా వేయగా...తెలుగుదేశం( ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి కంచుకోటగా మారింది. గత రెండు దఫాలుగా వైసీపీ గెలుస్తూ వస్తోంది.

గుడివాడపై గురి

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముఖ్యంగా తెలుగుదేశం( అభిమానులు ఎదురుచూస్తున్న మరో ఫలితం గుడివాడ తెలుగుదేశానికి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ నుంచి వెళ్లి వైసీపీలో చేరిన కొడాలి నాని వరుసగా రెండుసార్లు గెలిచారు. చంద్రబాబుపై వ్యక్తిగత దూషణలకు దిగే...కొడాలినానిని ఈసారి గుడివాడలో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని తెలుగుదేశం నాలుగేళ్ల క్రితమే ప్రణాళికలు రచించింది...గెలువు గుర్రాన్ని సిద్ధం చేసింది. అసలు నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇక్కడ ఎవరెవరు గెలిచారో ఒకసారి చూద్దాం..

కమ్యూనిస్టుల కోట

1952లో ఏర్పడిన గుడివాడ నియోజకవర్గంలో తొలుత కమ్యునిస్టుల ప్రభావం ఉండేది. తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై సీపీఐ అభ్యర్థి గుంజి రామారావు విజయం సాధించారు. ఏడాదికే జరిగిన ఉప ఎన్నికల్లో సీపీఐ నుంచి కాట్రగడ్డ రాజగోపాలర్రవు గెలుపొందారు. 1955లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్పా ర్టీ నుచి వేముల కూర్మయ్య విజయం సాధించారు. 1962లో జరిగిన ఎన్నికల్లో మరోసారి సీపీఐ నుంచి గుంజి రామారావు జయకేతనం ఎగురవేశారు. 1967లోజరిగిన ఎన్నికల్లో ఎం.కె. దేవి కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో సీపీఎం( అభ్యర్థి వెంకట సుబ్బారావుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కఠారి సత్యనారాయణరావు విజయం సాధించారు. 1978లోనూ మళ్లీ వీరివురు పోటీపడగా...మళ్లీ కఠారినే గెలుపొందారు. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత తన సొంత నియోజకవర్గామైన గుడివాడ నుంచి నందమూరి తారకరామారావు భారీ మెజార్టీతో విజయం సాధించారు.

1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో గుడివాడ నుంచి మరోసారి ఎన్టీఆర్ పోటీ చేయగా...ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిల్చున్నారు. రెండోసారి గుడివాడ నుంచి ఎన్టీఆర్ విజయం సాధిచారు. ఎన్టీఆరో రెండుచోట్ల నుంచి విజయం సాధించడంతో గుడివాడలో రాజీనామా చేయగా...రావిశోభనాద్రి చౌదరి తెలుగుదేశం నుంచి గెలుపొందారు. 1989లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి రావి శోభనాద్రిచౌదరి పై కాంగ్రెస్ అభ్యర్థి కఠారి ఈశ్వర్‌కుమార్( ) కేవలం 500 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

1994లో జరిగిన ఎన్నికల్లో మరోసారి వీరిద్దరే పోటీపడగా..ఈసారి తెలుగుదేశం అభ్యర్థి రావి శోభనాద్రి చౌదరి గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి రావి హరిగోపాల్ పోటీచేయగా...కాంగ్రెస్ నుంచి శేగు వెంకటేశ్వర్లు పోటీలో నిల్చున్నారు. మరోసారి తెలుగుదేశాన్ని విజయం వరించింది. రోడ్డు ప్రమాదంలో హరిగోపాల్ మృతిచెందగా ఉపఎన్నికల్లో ఆయన సోదరుడు రావి వెంకటేశ్వరరావు విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి కొడాలి నాని , కాంగ్రెస్ నుంచి కఠారి ఈశ్వర్‌కుమార్ పోటీ చేయగా...నాని విజయం సాధించారు.

2009లోనూ గుడివాడ నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా కొడాలి నాని కాంగ్రెస్ అభ్యర్థి పిన్నమనేని వెంకటేశ్వరరావుపై గెలుపొందారు. ఆ తర్వాత కొడాలి నాని వైసీపీ లో చేరారు. 2014 ఎన్నికల్లో గుడివాడ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి రావివెంకటేశ్వర్రావుపై విజయం సాధించారు. గత ఎన్నికల్లో మరోసారి వైసీపీ తరవున కొడాలినాని పోటీ చేయగా...తెలుగుదేశం నుంచి దేవినేని అవినాష్ ) పోటీపడ్డారు. వరసగా నాల్గవసారి కొడాలి నాని గెలుపొందారు. జగన్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగానూ పనిచేశారు. ప్రస్తుతం గుడివాడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా వైసీపీ తరవున పోటీకి సిద్ధం కాగా...తెలుగుదేశం పార్టీ ఎన్నారై వెనిగండ్ల రాము కు టిక్కెట్ ఇచ్చింది. ఈసారి గుడివాడలో పోటీ నువ్వా-నేనా అన్నట్లు ఉంది.

# కాళ్యాణ దుర్గం టీడీపీలో కలకలం

## వైసీపీలో చేరిన మాదినేని ఉమామహేశ్వర నాయుడు



అనంతవురం.. ఉమ్మి అనంతవురం జిల్లాలోని క్యాణ దుర్గం నియోర్జ్గంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. అసెంబ్లీ టికెట్ విషయంలో విభేదాలు కారణంగా కీలకమైన నేత టీపీడీకి బై చెప్పారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన ఉమామహేశ్వర్‌నాయుడు ఇప్పుడు అదే పార్టీలో చేరారు. కళ్యాణదుర్గం నియోజ కవర్గం టిడిపిలో బలమైన క్యాడర్ ఉంది. అభ్యర్థులు ఎవరు వచ్చిన ఆ నియోజకవర్గానికి క్యాడర్ మాత్రం చెక్కు చెదరలేదు. అలాంటి నియోజకవర్గంలో గత కొంతకాలంగా టీడీపీ నేతల వర్గ విభేదాలు నాయకుల మధ్య పోరుతో క్యాడర్ రెండుగా చీలిపోయింది.

2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం అభ్యర్థిగా మాదినేని ఉమామహేశ్వర నాయుడు టీడీపీ నుంచి పోటీ చేశారు. వైసీపీ త్ఫున పోటీ చేసిన ఉష్రశీ చరణ్ చేతిలో ఆయ్న ఓడిపోయారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల తో కళ్యాణదుర్గంలో టిడిపి రెండు వర్గాలు చీలిపోయింది. ఈ వర్గ పోరుకు చెక్ పెట్టాల్సిన టీడీపీ అధినేత చంద్రబాబు రెండు వర్గాలకు కూడా చెక్ పెట్టారు. అప్పటి వరకు ఇన్చార్జిగా ఉన్న ఉమామహేశ్వర్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిని వ్ళ్కు పెట్టేశారు. - కేసీఆర్ ప్ర్రారాస్త్రాలు సిద్ధం? ఈ క్రమంలో వ్రుఖ కాంట్రాక్ట్ అమిలినేని సురేంద్రబాబుకు తాజా ఎన్నిక్లో కళ్యాణ్దుర్గం టికెట్ ఇ చ్చారు. ఇది తీవ్ర వివాదానికి దారి తీసింది. చంద్ర్బాబు నిర్ణ్యంతో తీవ్ర మనస్థాపానికి గుర్రైన ఉమామ హేశ్వర నాయుడు గత కొద్ది కాలంగా పార్టీకి అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తూ వచ్చారు. పలు మార్లు అనుచరులతో సమావేశమై చర్చించారు. ఒకానొక దశలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కూడా పోటీ చేయాల నే ఆలోచనకు వచ్చారు. ప్రస్తుతం టీడీపీలో తనకు అవమానం జరిగిందని భావిస్తున్న మాదినేని ఉమామహేశ్వర నాయుడు పార్టీ మారాలని నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలో శ్నివారం తెల్లారుజామున ఉమామహేశ్వర నాయుడు ఇంటికి కళ్యాణదుర్గం వైసీపీ అభ్యర్థి ఎంపీ తలారి రంగయ్య, రాప్తాడు ఎమ్మెల్యే తోవుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఇతర వైసిపి నేతలు వ్చ్చి చ్చించారు. ఈ క్రమంలో వారి పిలువు మేర్కు ఉమా వైసీపీ కండువా మార్చేసుకున్నారు. చిత్రం ఏంటంటే.. వ్రుతం పేక్కు ఉన్న క్ర్హో టీడీపీ అధినేత చంద్ర్బాబు ప్ర్శిస్తున్నారు.

# మేలు చేసిన జగన్నను...దాసన్నను గెలిపించండి

## సారవకోట ప్రచారంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు



సారవకోట, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలకు ఎంతో మేలు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగనన్నను, వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి దాసన్న ను గెలిపించాలని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు కోరారు. శనివారం సారవకోట మండలం కేలవలస , సత్రాం పంచాయితీలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మేమంతా జగనన్నతోనే ఉన్నామంటూ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా సంఖ్యలో జనాలు పైకి వచ్చి జగనన్న పాటలకు డాన్స్ లు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనం గుండెల్లో కొలువైన జగనన్నను మళ్ళీ గెలిపించుకోవాలని పిలువునిచ్చారు. జగనన్న ప్రభుత్వంలో మేలు జరిగిన వారందరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, దేవీ ప్రసాద్, వైస్ ఎంపీపీ గునువురం రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, స్థానిక సర్పంచ్ లు తంగి రమణ, రావాడ భాస్కరరావు తోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు , స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# సెంటిమెంట్ బ్రేక్ చేసిన గంటా శ్రీనివాస్

● ఒక సారి పోటీ చేసిన చోట మరోసారి పోటీ చేయని గంటా

● ఈ సారి కూడా కొత్త నియోజకవర్గంలో పోటీ చేసే చాన్స్ ఉన్నా భీమిలికే ఓటు

● భీమిలీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని గంటా భావన



విశాఖపట్నం ... గంటా శ్రీనివాసరావు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సారి కూడా ఓడిపోలేదు. అలాగని ఆయన రెండో సారి తాను గెలిచిన నియోజకవర్గంలో పోటీ చేయలేదు. తొలి సారి సెంటిమెంట్ బ్రేక్ చేశారు. గతంలో గెలిచిన భీమిలీ నుంచి మరోసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు.

ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా దాదావు రెండున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నేత గంటా శ్రీనివాసరావు. 1999లో తెలుగుదేశం పార్టీలో చేరి తొలిత అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అనంతరం 2004 లో చోడవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పట్లోనే ప్రజారాజ్యం పార్టీ రావడంతో ఆ పార్టీలో చేరారు. 2009లో పీఆర్‌పీ నుంచి అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి మళ్లీ గెలుపొందారు. ఇక్కడ ఆయనకు మరో అంశం కలిసొచ్చింది. పీఆర్‌పీ.. కాంగ్రెస్‌లో విలీనం కావడంతో పీఆర్‌పీ కోటాలో రాష్ట్ర మంత్రి అయిపోయారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ఉనికిని కోల్పోవడంతో గంటా తిరిగి సొంత గూటికి చేరారు. టీడీపీ తరవున భీమిలి టికెట్ సాధించి 2014లో మళ్లీ ఎమ్మెల్యే అయిపోయారు. అంతే కాకుండా చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కూడా సంపాదించారు. తిరిగి 2019 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే అప్పుడు టీడీపీ అధికారంలో లేనందున ఎమ్మెల్యే గానే ఉండిపోయారు.

ఈ సారి ఆయన గత ఎన్నికల్లో గెలిచిన విశాఖ నార్త్ నుంచి పోటీ చేయదల్చుకోలేదు. మరో నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. అయన కోరిక తీర్చేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స సత్యనారాయణపై పోటీ చేయాలని సూచించారు. కానీ గంటా మాత్రం.. సెంటిమెంట్ బ్రేక్ చేయడానికి సిద్ధమయ్యారు. భీమిలీ కాలని పట్టుబట్టారు. అదే నియోజకవర్గం ఖరారైంది. సెంటిమెంట్‌కు విరుద్ధంగా గంటా శ్రీనివాస్ ఈసారి పోటీకి దిగారు. పోటీ చేసిన నియోజకవర్గంలో తిరిగి పోటీ చేయని గంటా శ్రీనివాసరావు గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన భీమిలి నియోజకవర్గంలోనే రెండోసారి పోటీ చేస్తున్నారు. ఎన్నికల మేనేజ్మెంట్‌లో చాణక్యుడైన గంటా శ్రీనివాస్ రెండోసారి నెగ్గుకోస్తారా.... అన్నదే ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

గంటా శ్రీనివాసరావు భీమిలీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అక్కడ మంచి ఫలితాలు సాధించింది. గట్టి క్యాడర్ ఉంది. గంటా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే వారు లేరు. అదే సమయంలో జనసేన తో పొత్తు కలసి వస్తుంది. టీడీపీ, జనసేన కలిస్తే భీమిలీలో ఏకపక్ష ఎన్నిక జరుగుతుందన్న అభిప్రాయం ఉంది. అందుకే ఈ సారి సెంటిమెంట్ బ్రేక్ చేసినా గెలువు దగ్గరకే వెళ్తానని గంటా గట్టి నమ్మకంతో ఉన్నారు.


# వాలంటీర్లపై ఈసీ నిర్ణయం దురదృష్టకరం



పల్నాడు జిల్లా: ఏపీలో సంక్షేమ పథకాలకు వాలంటీర్లతో డబ్బులు పంపిణీ చేయవద్దని కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం దురదృష్టకరమన్నారు మంత్రి అంబటి రాంబాబు. ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయం వునరాలోచించుకోవాలని అంబటి విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ కమిషన్ నిర్ణయం వల్ల పెన్షన్ తీసుకునే అవ్వా తాతలు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు.సీఎం జగన్‌పై కక్షతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు వాలంటర్లీపై అనేక అనుచిత వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు.. నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎలక్షన్ కమిషన్‌కి ఫిర్యాదు చేయించాడు. ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వునరాలోచించుకోవాలి. పెన్షన్లు తీసుకునే వారిపై కక్షతోనే చంద్రబాబు నాయుడు ఈ రకంగా వ్యవహరిస్తున్నాడు. చంద్రబాబు నాయుడు, కుట్రలు, కుతంత్రాలతో వాలంటీర్లను బలి చేయాలనుకుంటున్నాడు. ఇక్కడ బలవుతుంది వాలంటీర్లే కాదు.. అవ్వా తాతలు, దివ్యాంగులు, సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారులు అని అంబటి స్పష్టం చేశారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు

# డీఎస్సీ వాయిదా.. : ఈసీ క్లారిటీ




అమరావతి : ఏపీ డీఎస్సీ పరీక్షలు, టెట్ పరీక్ష ఫలితాలకు ఎన్నికలు అడ్డుపడ్డాయి. ఓ వైవు టెట్ పరీక్ష 2024 ఫలితాలు వెల్లడి కావాల్సి ఉన్నాయి. మరో వైవు మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ డీఎస్సీ 2024 పరీక్షలు జరగాల్సి ఉన్నాయి. మార్చి 20 నుంచి పరీక్షా కేంద్రాల వెబ్ ఆప్షన్లు, 25 నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్ జరగాల్సి ఉంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ వాయిదా పడింది. ఇదిలా ఉండగా.. ఎన్నికల కోడ్ ముగిసే వరకు డీఎస్సీని వాయిదా వేయాలని సీఈసీ అధికారికంగా స్పష్టం చేసేంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు టెట్ పరీక్షా ఫలితాల విడుదలకు ఈసీ బ్రేక్ వేసింది.

ఏపీ విద్యాశాఖ కూడా దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా డీఎస్సీ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఓ ప్రకటన విడుదల చేసింది. డీఎస్సీ పరీక్షల నిమిత్తం ఎన్నికల కమిషన్ నుండి అనుమతి వచ్చిన తర్వాతనే డీఎస్సీ పరీక్షల నిర్వహణ కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. వీటితోపాటు సెంటర్ల ఎంపిక ఆప్షన్లను కూడా ఎలక్షన్ కమిషన్ అనుమతి వచ్చిన తర్వాతే అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం పేర్కొంది. ఎన్నికల కోడ్ కారణంతోనే వీటికి కూడా బ్రేక్ పడింది. ఏ పనులైనా కేవలం ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇస్తేనే తాము ముందుకు వెళ్లగలమని విద్యాశాఖ ప్రకటించింది. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు మే 13న జరగనున్నాయి. ఎన్నికల తరువాత డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలంటూ వేయికి పైగా ఫిర్యాదులు వచ్చాయని అన్నింటినీ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామన ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.

# గిడ్డంగుల్లో వైకాపా తాయిలాలు..

## నలుగురిపై కేసు నమోదు




తిరుపతి: సార్వత్రిక ఎన్నికల వేళ తిరుపతి జిల్లా రేణిగుంటలో వైకాపా తాయిలాలు దొరికిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేశారు. గిడ్డంగి ఇన్‌ఛార్జ్, సెక్యూరిటీ గార్డు సహా నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో వైకాపా నేతల పేర్లను మాత్రం పోలీసులు చేర్చలేదు.

ఎన్నికల్లో లబ్ధి పొందడానికి తాయిలాలు పంపిణీ చేస్తోన్న వైకాపా శ్రేణులు అందుకు తిరుపతి జిల్లా రేణిగుంటను కేంద్రంగా ఎంచుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే, ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి కుటుంబానికి చెందిన గోదాం నుంచి సామగ్రిని సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాలకు తరలించగా.. మంగళవారం (మార్చి 26న) మిగిలినవాటిని తీసుకెళ్లే క్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సలోనికి సమాచారం అందింది. వాటిని తీసుకెళ్తున్న లారీని ఆమె తన బృందంతో వచ్చి పట్టుకున్నారు. ఇదే సమయంలో అక్కడే ఉన్న గోదాంలో భారీఎత్తున సామగ్రితోపాటు డబ్బులు ఉంచినట్లు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి నరసింహయాదవ్‌తో పాటు కార్యకర్తలు ఆరోపించారు. వెంటనే గోదాం తెరవాల్సిందిగా డిమాండ్ చేశారు. పంచనామా నిర్వహించేందుకు అధికారులు రేణిగుంట తహసీల్దారుకు సమాచారమిచ్చినా.. అయిదు గంటల తరువాత ఆయన అక్కడికి చేరుకున్నారు. ఎట్టకేలకు రాత్ర 8 గంటల సమయంలో గోదాం తెరిచారు. గోదాంలో మొత్తం వివిధ వస్తువులను అధికారులు గుర్తించారు. ఓటర్లకు పంచేందుకు బొట్టు బిళ్లలు, ఫొటో కీచైన్లు, చేతి గడియారాలు, సెల్‌ఫోన్ స్టాండ్లు, టీషర్టులు, గొడుగులు, చీరలు, మైక్‌సెట్లు వంటివి ఉన్నాయి. వీటితోపాటు సీఎం జగన్, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డిల ఫొటోలున్న సంచులు పెద్దసంఖ్యలో ఉన్నాయి. కొంతమేర వైకాపా ఎన్నికల ప్రచార సామగ్రి కూడా లభించింది. ఏ నియోజకవర్గానికి ఏయే తేదీల్లో తాయిలాలు పంపించారనే వివరాలు ఒక వుస్తకంలో నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా నలుగురిపై కేసు నమోదు చేశారు.

# గన్నవరంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తా



విజయవాడ ....ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఈ క్రమంలో తమ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు అభ్యర్థులు. ఈ క్రమంలో.. టీడీపీ గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ప్రచారం నిర్వహించారు. విజయవాడ రూరల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. తాము జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేసి 4500 మంది కేసులు పెట్టించుకున్నామని పేర్కొన్నారు. తాము జగన్మోహన్ రెడ్డి కోసం పాదయాత్ర చేస్తే.. తమను ఆయన ఇబ్బంది పెట్టారే తప్పా, తాము జగన్మోహన్ రెడ్డిని ఇబ్బంది పెట్టే పరిస్థితి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ గద్దె రామ్మోహన్ రావుకి, ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు సీటు నిరాకరిస్తే ఇండిపెండెంట్ గా ఆదరించింది ఈ గన్నవరం నియోజవర్గం అని తెలిపారు. జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ మద్దతుతో.. బీజేపీ మద్దతుతో గన్నవరం నియోజవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. తాను గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత సూపర్ సిక్స్ తాను కూడా అమలు చేస్తానన్నారు. బ్రహ్మ లింగయ్య చెరువుని రిజర్వాయర్ గా మారుస్తా.. ఎయిర్ పోర్ట్ ఎదురుగా 15 ఎకరాల ఎమ్మెన్సీ కంపెనీ తెస్తానని తెలిపారు. అంతేకాకుండా.. రామవరప్పాడు దగ్గర ఒక వంతెన, ఎనికెపాడు దగ్గర ఒక వంతెన నిర్మించి తీరుతా.. 15 వేల నిరుపేదలకు ఇళ్ల పట్టాలిస్తానని చెప్పారు.



## 'మేమంతా సిద్ధం' బస్సుపైకి చెప్పు

గుత్తి ... సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో కలకలం రేగింది. గుర్తు తెలియని ఓ వ్యక్తి సీఎం బస్సుపైకి చెప్పు విసరడం సంచలనంగా మారింది. శనివారం కర్నూలు జిల్లా పర్యటన ముగించుకున్న అనంతరం సీఎం జగన్ అనంతవురం జిల్లాకు చేరుకున్నారు. గుత్తి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రోడ్ షో నిర్వహించారు. ఇదే సమయంలో ప్రజలకు అభివాదం చేస్తుండగా.. సీఎం బస్సుపైకి ఓ గుర్తు తెలియని వ్యక్తి చెప్పు విసిరాడు. అయితే, అది దూరంగా పడిపోయింది. ఈ ఘటనతో వైసీపీ నేతలు, అభిమానులు షాకయ్యారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# మచిలీపట్నం జనసేన లోక్‌సభ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి




అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : మచిలీపట్నం లోక్సభ అభ్యర్థిని జనసేన ప్రకటించింది. వల్లభనేని బాలశౌరి పేరును అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అధికారికంగా వెల్లడించినట్లు పార్టీ ఓ ప్రకటనలో పేర్కొంది. పొత్తులో భాగంగా జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్సభ స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. అవనిగడ్డ, పాలకొండ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అవనిగడ్డ నుంచి పోటీకి ఆశావహులు ఎక్కువ మంది ఉన్న నేపథ్యంలో అక్కడ సర్వే జరుగుతోందని, తర్వలోనే అభ్యర్థిని ప్రకటిస్తామని పార్టీ పేర్కొంది.

# నేతన్నలతో రాజకీయాలు మానండి

● పద్మశాలీల్లో బలమైన నాయకత్వలేమితోనే సమస్యలు

● దాసు సురేశ్ - బీసీ రాజ్యాధికార సమితి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం సిరిసిల్లలో నేత కార్మికులు ఎదుర్కుంటున్న దుర్భర పరిస్థితిలను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు..గత ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పేరిట కొంతమంది మాస్టర్ వీవర్లకు లబ్ధి చేకూర్చే విధంగా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో నేడు నేత కార్మికులు పనిలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని దాసు సురేశ్ తెలిపారు.. బతుకమ్మ చీరల పేరిట నెలకొని ఉన్న 270 కోట్ల రూపాయల బకాయిలను, చేనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన 9 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ కారణాలతోనే ప్రస్తుతం సిరిసిల్లలో కష్టాలను ఎదుర్కొంటున్న నేతన్నల పక్షాన కేటీఆర్ మాట్లాడడం లేదని వారి హయాంలో ఇచ్చిన ఆర్డర్లకు సంబంధించిన బకాయిలను రాబట్టడానికి ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని నేటికీ ఈ అంశంపై కనీసం స్పందించకపోవడం అందుకు నిదర్శనమని పేర్కొన్నారు కష్టకాలంలో ఉన్న నేతన్నలను ఓదార్చడం మాని స్థానిక కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్రెడ్డి నేతన్నల పట్ల దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటని తెలిపారు.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాలతో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలలో సాలీనా కావాల్సిన వస్త్ర వినియోగాన్ని లెక్కించి సమీకృత ప్రొడక్షన్ విధానాన్ని అధికారులు నిర్ణయించుకోకపోవడమే సమస్యకు అసలు కారణమని తెలియజేశారు.. అధికారులు వెంటనే ప్రొడక్షన్ ప్లాన్ ను తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి కావాల్సిన వ్యయం మొత్తాన్ని సమీకరించాలని కోరారు.. ఆపద కాలంలో నేతన్నలు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలకు పాల్పడకుండా ధైర్యంగా మెదలాలన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేయడంతో పాటు కార్మికులు తమ త్రిఫ్ట్ నిధినుండి లోను సౌకర్యాన్ని పొందే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు.. కార్మికులకు శీఘ్రగతిన ముద్ర లోన్ సదుపాయాన్ని కూడా అందజేసే విధంగా స్థానిక ఎంపీ బండి సంజయ్ కృషి చేయాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నేతన్నల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసురేష్ మీడియాకు తెలిపారు.



# ఎగిసిన క్షమా కేతనం

# పునరుత్థానం

## అతి గొప్ప చారిత్రాత్మిక విజయం

**ప్రపంచ చరిత్రలో క్రీస్తు పునరుత్థానం తనదైన రీతిలో ఒక అద్భుతమైన స్థానాన్ని సంపాదించుకుంది. క్రైస్తవ్యంలో కూడా క్రీస్తు యొక్క పునరుత్థానం ఒక అద్భుతమైన సంఘటన. కానీ నేటి క్రైస్తవులు దానిని కేవలం ఒక అద్భుతంగా మాత్రమే చూడడం చాలా విచారకరం. ఎందుకంటే మనం క్రీస్తు పునరుత్థానం యొక్క ప్రాముఖ్యత, అవసరత, విశిష్టతలను అర్ధం చేసుకోవడం ఎంతో ముఖ్యం. క్రైస్తవ్యంలో క్రీస్తు యొక్క పునరుత్థానం గురించిన సిద్ధాంతం కీలకమైనది. పునరుత్థానాన్ని గురించిన విషయాలు , దాని ప్రాముఖ్యత యేసు క్రీస్తు ప్రభువే స్వయంగా బోధించాడు. అపోస్తలులు క్రీస్తుని ప్రకటించేటప్పుడు కేవలం క్రీస్తు యొక్క మరణాన్ని మాత్రమే కాకుండా క్రీస్తు యొక్క పునరుత్థానాన్ని కూడా ప్రకటించారని 1 కొరింథీ 15:12, 1 కొరింథీ 15:2-3 లేఖనాలలో మనం చూడొచ్చు . పునరుత్థానం పై మరిన్ని లోతుల్లోకి వెళితే...**


క్రైస్తవ విశ్వాసములో మూడు అతి ప్రాముఖ్యమైన వేడుకలు ఉన్నాయి . 1. క్రిస్మస్- క్రీస్తు జన్మము, 2. గుడ్ ఫ్రైడే - క్రీస్తు మరణం, 3. ఈస్టర్ - క్రీస్తు పునరుత్థానం ను పురస్కరించుకొని వేడుకలు చేసుకుంటారు. ఈస్టర్‌ను వేడుకగా క్రీస్తు శకం 2 వ శతాబ్దంలో ప్రారంభించారు. ఈ ఈస్టర్ పండుగ ప్రతీ సంవత్సరం వసంత కాలం ( మొదటి పౌర్ణమి తరువాత వచ్చే ఆదివారంన జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం ఈ ఈస్టర్ వేడుకలను 95 దేశములలో సుమారు 2.38 బిలియన్ ప్రజలు వేడుకగా చేసుకుంటారు. లోకములో అన్నింటికంటే శక్తివంతమైనది మరణం అని చెప్పవచ్చు. ప్రతి సెకండ్ కి ఇద్దరు , సుమారు ప్రతి నిమిషానికి 116 మంది, ప్రతి గంటకి 6952 మంది, ప్రతి రోజు 166,859 మం ది , ప్రతి నెల 45 లక్షల మంది ప్రపంచం లో మరణమును పొందుతున్నారు. మన దేశంలో ప్రతి గంటకు 1087 మంది, ప్రతి రోజు సుమారు 26,097 మంది మరణిస్తున్నారు. 2024 సంవత్సరంలో ప్రపంచం లో సుమారు 61 కోట్ల మంది మరణిస్తారని అంచనా వేశారు. మరణం సంభవించని రోజు మరియు దేశం ఏదైనా ఉందా అని ఎవరైనా ప్రశ్నిస్తే లేదు అని ఒప్పుకోక తప్పదు. మానవ చరిత్రలో గొప్ప విజయాలు సాధించిన చక్రవర్తులు , రాజులు , ప్రసిద్ధి చెందిన శాస్త్రవేత్తలు, గొప్ప విద్యావేత్తలు, ఘనత వహించిన తత్వ వాదులు అందరూ మరణం దగ్గర ఓటమి పాలైన వారే. వివిధ రంగములలో ఖ్యాతిని ఆర్జించిన గొప్ప వ్యక్తులైన గౌతమ బుద్ధ , కన్ఫ్యూషియస్, సోక్రటీస్, అరిస్టాటిల్ , అలెగ్జాండర్ ది గ్రేట్, జూలియస్ సీజర్ , ఫైథాగరస్ , ఆర్చిమెడెస్ వంటి వారు కూడా మరణమును తప్పించుకోలేక పోయారు. ఎందుకంటే మరణం భయంకరమైన ఒక నియంత. చాలాసార్లు ప్రజలను పాలకులు ఏలుతున్నట్లు అనుకొంటాం. కానీ అందరినీ ,మరియు మన పాలకులను సహితము మరణం ఏలుతుంది. అది ఎప్పుడు పిలిస్తే అప్పటికప్పుడు అన్నింటినీ వదలి దానికి హాజరు వేసుకోవలసి ఉంటుంది . అది ఎవ రిని లెక్క చేయదు మరియు ఎవరిని విడిచి పెట్టదు. గర్భస్థ శిశువు నుండి కురు వృద్ధుల వరకు దానికి బానిసలే. ఈ మరణం అందరిని భయపెడుతుంది. మరణంనకు భయపడని వారు ఎవరు ఉండరు. మరణం ఓటమి ఎరుగని మహా రాజు. ఈ మరణము పాపమును ఆధారము చేసుకొని మనుష్యులందరినీ ఏలుతుంది అని పరిశుద్ధ బైబిల్ బోధిస్తుంది.

భారత రత్న అవార్డు గ్రహీత, పాపులర్ సింగర్ లతా మంగేష్కర్ దేశంలో అత్యున్నత స్థాయిలో హోదా సంపాదించి ఇటీవలే అనారోగ్యంతో పోరాడి ముంబైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా లతా మంగేష్కర్ మాట్లాడిన చివరి మాటలు

ఈ లోకంలో మరణాన్ని మించిన సత్యం మరేది లేదు. అత్యంత విలువైన బ్రాండ్ కారు నా ఇంటి గెరేజ్‌లో ఉంది. నేను చక్రా కుర్చిలో తిరుగుతున్నాను. విలువైన వస్త్రాలు, విలువైన అలంకార సాధనాలు, విలువైన రకరకాల పాదరక్షలు, అమూల్యమైన వస్తువులన్నీ నా ఇంట్లో పడి ఉన్నాయి. కానీ ఆసుపత్రిలో వారు ఇచ్చిన చిన్న గౌన్ వేసుకుని ఉన్నాను. నా బ్యాంకు అకౌంట్‌లో చాలా డబ్బు ఉంది. కానీ నాకు ఇప్పు డు అది ఉపయోగం లేదు. నా ఇల్లు ఒక రాజభవనంలా ఉంది. కానీ నేను ఆసుపత్రిలో ఒక చిన్న పడక మీద ఉన్నాను. ప్రపంచంలో ఉన్న పెద్ద పెద్ద స్టార్ హోటళ్ల అన్నింటికీ ప్రయాణం చేసేదాన్ని. ఆసుపత్రిలో ఆ టెస్ట్‌కు, ఈటెస్ట్‌కు ల్యాబ్‌లకు మారి మారి వెళ్లుతున్నాను. ఆనాడ నిత్యం శిరోజాలంకరణ చేసే వ్యక్తులు వచ్చి నాశిరోజాలు అలంకరించేవారు. ఈనాడు నాకు శిరస్సుపై శిరోజాలే లేవు.ప్రసిద్ధి చెందిన హోటళ్లలోని ఆహారం తింటూ ఉండే దానిని. ప్రత్యేక జెట్ విమానాలల్లో ప్రపంచమంతా తిరిగేదాన్ని. కానీ నేడు ఆసుపత్రి వరండా దాకా వెళ్లడానికి ఇద్దరూ అటెండర్లు సాయం చేస్తూ ఉన్నారు. ఏవి సంపదా, వసతులు ఏవీ నాకు సహాయపడలేదు. ఏ విధమైన ఓదార్పునివ్వలేదు. కొంత మంది ఆత్మీయుల ఆత్మీయత, ఆప్యాయత, వారి ప్రార్ధనలు నాకు జీవం పోస్తున్నాయి. ఇంతేనండి జీవితం. ఎవరికీ ఏ సాయం చేయలేని ధనం, ఆస్తులు, పదవీ ఉన్నా అంత్య దశలో ఉపయోగపడని వాటికి విలువ ఇవ్వకండి. ముఖ్యంగా మంచి మనస్సు ఉన్నవారికి విలువ నిచ్చి అందరికీ స్నేహం, ఆప్యాయతా ప్రేమ చూపించండి అని మాట్లాడినట్టు ఓ మీడియా సంస్థ వెల్లడించింది.

## పాపుల రక్షణార్ధం జన్మించి..

అయితే, ఇది అంతా దేవుని కుమారుడైన యేసు క్రీస్తు మానవ రూపములో ఈ భువి మీదకు రావటానికి పూర్వం మాత్రమే. యేసు క్రీస్తు పాపుల రక్షణార్ధం జన్మించి, ఆయన జీవితము, ఆయన బోధలు , ఆయన అద్భుత ఆశ్చర్య కార్యముల ద్వారా అనేక మందిని ప్రభావితం చేసి, చివరికి సర్వ మానవాళి పాప పరిహారం కొరకు పాప ప్రాయశ్చిత మరణమును శుభ శుక్ర వార దినమున సంతోషముగా స్వీకరించాడు. ఆ కాలమునాటి యూదా మతనాయకులు మరియు యేసునకు శిలువ శిక్ష విధించిన రోమా పాలకులు, యేసు మరణముతో యేసు క్రీస్తు వారి శకం ముగిసి పోతుందని భావించారు. సహజముగా శిలువ లో మరణించిన వారికి సమాధి కార్యము నిరాకారము. కానీ యేసు క్రీస్తు మరణించటానికి ముందు , యూదా మత నాయకులకు భయపడి, రహస్యముగా యేసును అనుసరించిన , యూదామత మహా సభ ( సెన్ హెడ్రిన్ - యూదుల అత్యున్నత న్యాయస్థానం) సభ్యులైన మరియు ధనవంతులైన అరిమత్తయి యోసేపు మరియు నికోదేములు తెగించి యేసు దేహమును తమకు ఇవ్వమని రోమా సామ్రాజ్యపు గవర్నర్ అయిన పొంతి పిలాతుని అడిగి , యేసు పార్థివ దేహమును , అరిమత్తయి యోసేపు, తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధి లో యేసు దేహమును ఉంచి సమాధి చేసెను. ఆ సమాధి కి



అడ్డుగా సుమారు 1-2 టన్నులు బరువు ఉండే బండను పొర్లించి వెళ్లిపోయారు.


## మరణించి తిరిగి మూడవ దినమున తిరిగి లేస్తానని

యేసు క్రీస్తు మరణించటానికి ముందు, ఆయన మరణించి తిరిగి మూడవ దినమున తిరిగి లేస్తానని చెప్పిన మాటలు జ్ఞాపకం ఉంచుకొనిన మత నాయకులు యేసు సమాధికి రోమాప్రభుత్వ ముద్ర (సీల్) వేసి యేసు సమాధియొద్ద మూడవ దినము వరకు సుమారు 30-50 వరకు కావలి వారిని (సెక్యూరిటీ గార్డ్స్) కూడా ఉంచారు. ఈ భూలోక చరిత్రలో ఒక సమాధికి ఇంత వరకు అంత భద్రత కల్పించిన పరిస్థితి లేదేమో. ఇంత భద్రత నడుమ మరియు తెరవటానికి అసాధ్యమైన పరిస్థితుల మధ్య , యేసు ముందుగా చెప్పిన ప్రకారమే , సమాధి ముందు ఉన్న బండను తీసుకొని బయటకు సజీవునిగా వచ్చెను. మానవ చరిత్ర లో మొట్ట మొదటి సారి మరణపు కోటకు బీటలు పడినవి. మరణపు కోటలో మొదటి సారి మరణము ఓటమి పాలైంది. మరణపు ముల్లును విరిచి యేసు క్రీస్తు సజీవునిగా బయటికి వచ్చి జయ ఉత్సవంతో పరమునకు ఆరోహణం అయ్యెను.

ఆయనను గలిలయ నుండి యేసును వెంబడించి వచ్చిన స్త్రీలు ఆదివారం తెల్లవారు జామున సమాధిలోని ఆయన దేహమునకు సుగంధ ద్రవ్యములను పూయటానికి వచ్చిన స్త్రీలు మొట్ట మొదట యేసును ఉంచిన సమాధిలో యేసుని దేహము కనిపించక రోదిస్తుండగా, దేవదూతలు వారికి అగుపడి. ఆయన సమాధి లో లేడు, ఆయన ముందుగా చెప్పిన విధమున తిరిగి లేచేనని తెలియచేశారు. వారు మిగిలిన యేసు శిష్యులకు మరియు తక్కిన వారికి తెలియ చేసి అందరికీ యేసు పునరుత్థాన శుభవార్తను తెలియ చేసారు. పునరుత్థానము అయిన యేసు ఆయన శిష్యులకు అగుపడి ,40 దినములు వారితో గడిపి, వారికి ఆయన పునరుత్థానముపై సంపూర్తి నమ్మకమును కలిగించి పరమునకు ఆరోహణమయ్యెను.

కాబట్టి క్రైస్తవ విశ్వాసము ఈ ప్రపంచములో ప్రారంభం ఆగుటకు , యేసు క్రీస్తు వారి పునరుత్థానం పునాది వేసింది. యేసు క్రీస్తు మరణించి తిరిగి లేచాడు కనుక, ఆయన ఎవరో , ఎలా మరియు ఎక్కడ జన్మించాడో, ఆయన ఏమి బోధించాడో, ఆయన ఏ కార్యములను చేసాడో, ఎలా మరణించి సమాధి చేయ బడి తిరిగి లేచాడో, ఆయన మరణ పునరుత్థానములకు సాక్షులైన ఆయన శిష్యులు

## క్రీస్తు పునరుత్థానమునకు ఋజువులు




1.ఇప్పటికీ యెరుషాలేంలో ఉన్న యేసు క్రీస్తు వారి ఖాళీ సమాధి.

2. యేసు క్రీస్తు పునరుత్థానంనకు మొదటి సాక్ష్యులైన అపోస్టులులు , ఆయన పునరుత్థానమును ప్రకటించుట ద్వారా స్థాపించబడిన క్రైస్తవ విశ్వాస సమాజములు ( చర్చీలు) రోమా సామ్రాజ్యమంత మొదటి శతాబ్దం లోనే భయంకరమైన హింసల మధ్య స్థాపించబడి, ప్రపంచ దేశములలో ఉన్న ఈనాటి క్రైస్తవ సంఘములకు మూలముగా మరియు ఆదారంగా ఉన్నవి.

3.ప్రపంచమంతా యేసు క్రీస్తును సజీవుడైన దేవునిగా ఆరాధిస్తున్న క్రైస్తవ విశ్వాస సంఘములు.

4. క్రీస్తు పునరుత్థానము చెందక ముందు , అలనాటి యూదులందరూ శనివారమున వారి విశ్రాంత దిన ఆరాధన చేసేడివారు. కాని యేసుక్రీస్తు పునరుత్థానము తర్వాత , ఆయన పునరుత్థానమును స్మరించుకొంటూ , యేసు క్రీస్తును ఆరాధిస్తూ వేడుకగా ప్రపంచమంతా ఇప్పటికీ ప్రతీ ఆదివారమున కూడుకొంటున్నారు

4. యేసు క్రీస్తు పునరుత్థానమునకు సజీవ సాక్షులైన అపోస్టులులు అందరూ యేసు క్రీస్తును గురించి వ్యతిరేక పరిస్థుతుల మధ్య క్రీస్తును ప్రకటించి , వారు నమ్మిన యేసు క్రీస్తు గురించి ప్రాణములు అర్పించి హత సాక్ష్యులు అయ్యారు.

5.మన భారత దేశమునకు , యేసు క్రీస్తు శిష్యుడైన తోమా మొదటి శతాబ్దము లోనే కేరళ రాష్ట్రమునకు వచ్చి క్రైస్తవ విశ్వాసమును ప్రకటించి క్రీస్తు సంఘములను ప్రారంభించినట్టు మరియు ఈ పరిశుద్ధ తోమా తమిళనాడు రాష్ట్రంలోని మైలాపూరు లో చంపబడి హతసాక్షి అయ్యినట్టు చరిత్రాత్మక ఋజువులు ఉన్నాయి. ఇప్పటికీ చెన్నయ్ పట్టణము సమీపములో మౌంట్ థామస్ పుణ్యక్షేత్రం అనేక మంది సందర్శకులకు నిలయంగా ఉంది. (అనేకులు భావిస్తున్నట్లు భారత దేశమునకు క్రైస్తవ్యము పాశ్చత్యులువలన రాలేదు).

(అపోస్టులులు) యేసు క్రీస్తుసువార్తను ప్రకటించి , ఆయన జీవితమును తెలియ చేయుటకు నాలుగు సువార్త పుస్తకములను మరియు ఆయన సంఘములో ఉన్న ఆయన అనుసరులు ఎలా జీవించాలో అని తెలియ చేసే బోధలతో కూడిన పత్రికలను వ్రాసినారు . ఇవియే బైబిల్ లోని క్రొత్త నిబంధన పుస్తకములు అని పిలువబడుతున్నాయి.

## క్రైస్తవ విశ్వాసము - విశిష్టత

కాబట్టి క్రైస్తవ విశ్వాస మూలము, క్రీస్తు జన్మము అయిన క్రిస్మస్ మరియు ఆయన మరణించిన శుభ శుక్ర వారము ( గుడ్ ఫ్రైడే ) అని చెప్పటం కంటే ఆయన మరణమును ఓడించి తిరిగి లేచిన ఈస్టర్ ( క్రీస్తు పునరుత్థానము) అని దృఢముగా ఒప్పుకోక తప్పదు. ఈ లోకములో ఇతర మత విశ్వాసముల నుండి క్రైస్తవ విశ్వాసము యొక్క విశిష్టత మరియు ప్రత్యేకత యేసు క్రీస్తు పునరుత్థానము పైనే ఆధారపడియుంది. క్రైస్తవ విశ్వాసము నుండి , క్రీస్తు పునరుత్థానమును తొలగిస్తే క్రైస్తవ విశ్వాసానికి ప్రత్యేకత అంటూ ఏమి ఉండదు. అది ఇతర మత విశ్వాసములలో ఒకటిగా ఎంచబడటం తప్ప, ఎటువంటి విశిష్టత దానికి ఉండదు. క్రైస్తవ విశ్వాసము నిలవబడటం లేదా కూలిపోవటం క్రీస్తు పునరుత్థానము పైనే ఆధారపడుతుంది. క్రైస్తవ విశ్వాసమునకు క్రీస్తు పునరుత్థానము ఎవరూ కదిలించలేని దృఢమైన పునాదిగా ఉండి, ఈ పునాదిపైన ఈ నాటికి నిర్మిత మగుతూ కొనసాగుతుంది నేటికి ప్రపంచములో క్రీస్తునందు విశ్వాసముంచు అనేక క్రైస్తవులు క్రీస్తు నామము కొరకు హింసించ బడుతున్నారు మరి కొంత మంది చంప బడుతున్నారు.

యేసు క్రీస్తు పునరుత్థానమును విశ్వసించిన ఆయన అనుసరులైన క్రైస్తవులు , రోజునకు సగటున 13 కంటే ఎక్కువ మంది వారి విశ్వాసము కొరకు వివిధ దేశములలో చంపబడుతున్నారు. అంటే దాదాపు ప్రతి రెండు గంటలకు ఒక యేసు అనుసరులు చంపబడతున్నారు.మానవ జీవిత అంతిమ గమ్యం, యేసు క్రీస్తు పునరుత్థానం పైన ఆధారపడిఉంది అని చెప్పవచ్చు. ఎందుకంటే, యేసు క్రీస్తు పునరుత్థానము చరిత్రాత్మకంగా నిరూపించబడి , ఆయన దైవత్వమును నిరూపించి , ఆయనను విశ్వసించి అనుసరించు ప్రతీ ఒక్కరికి పరలోక ద్వారమును (స్వర్గము) తెరిసింది. ఈ యేసు క్రీస్తు పునరుత్థానమునకు వెలుపల , మానవ ప్రపంచంనకు ఎటువంటి నిరీక్షణ లేదు. ఎందుచేతనంటే, క్రీస్తు పునరుత్థానము నిరూపితమైన ఒక చారిత్రాత్మక గొప్ప సంఘటన. ఈ యేసు క్రీస్తు ద్వారా మనము పాప క్షమాపణ పొంది, దేవునితో సమాధాన పర్చబడి, ఆయనతో కలిసి నిరంతరం నిత్యత్వంలో ఉండగలం.

యేసు క్రీస్తును అనుసరించటం అంటే , ఒక మతములో చేరటం కాదు గాని, యేసు క్రీస్తు మానవుల పాపము కొరకు మరణించి మరల తిరిగి లేచాడని విశ్వసించి ఒప్పుకోవటమే. యేసు నందు విశ్వసించిన వారికి యేసు ఇప్పటికీ సజీవుడే. యేసు క్రీస్తు కేవలం మరణించిన వాడైతే ఆయన చరిత్ర సంపూర్తి అయిపోయేది. కానీ ఆయన చనిపోయి తిరిగి లేచాడు కనుక ఆయన చరిత్ర మరియు ఆయన కార్యములు ఆయనను విశ్వసించు ఆయన అనుచరుల ద్వారా మరియు ఆయన సంఘముల ద్వారా కొనసాగుతుంది. ఈ పునరుత్థానుడైన క్రీస్తు ఇప్పటికి సజీవునిగా ఉండి, ఆయన మరణ పునరుత్థానముల యందు విశ్వసముంచు అనేక మంది హృదయ తలుపులను తెరుచుకుంటూ, వారికి పాపము పై విజయమును మరియు పరిపూర్ణ విమోచనమును అనుగ్రహించి, వారి జీవితములను ఆశ్చర్య రీతిగా నూతన పరచి ఈ భూమి మీద నివసించినంత కాలము ఆరోగ్యము, ఆనందము, శాంతి సమాధానములు మరియు ఈ భువిని విడిచి పెట్టిన తరువాత పరలోక రాజ్యములో నిత్య జీవము కలుగును అనే నిశ్చయత అనుగ్రహించుచున్నాడు.

### క్రీస్తు పునరుత్థానము యొక్క ఆత్మీయ సందేశములు:

మానవాళి పాప పరిహారము కొరకు దేవుడే బాధ్యత వహించి పాపమునకు శాశ్వత పరిష్కారమును ఆయన కుమారుడైనా యేసు క్రీస్తు పుట్టుక, జీవితము, బోధనలు, ఆశ్చర్యకార్యములు, శిలువలో పాప ప్రాయశ్చిత మరణం మరియు ఆయన పునరుత్థానం ద్వారా కలుగచేసెను.

కనుక మనుష్యులు వారి పాప క్షమాపణ కొరకు దేవుని యందు విశ్వసముంచాలి.

యేసు క్రీస్తు మరణము నుండి తిరిగి లేచుట ద్వారా , మనుష్యుల పాపము కొరకు యేసు క్రీస్తు తన ప్రాణము ద్వారా అర్పించిన శ్రేష్టమైన పాప పరిహార బలిని దేవుడు పరిపూర్ణము గా అంగీకరించి , ఇకను మానవ పాప పరిహారం నిమిత్తం బలులను అర్పించ నవసరము లేదు అని ఋజువు అయినది. క్రీస్తు పునరుత్థానము పాప పరిహారార్ధ బలులకు ముగింపును పలికింది. ఇప్పుడు మనుష్యులు యేసు క్రీస్తునందు మరణమును జయించి తిరిగి లేచేనని కేవలం నోటితో ఒప్పుకొని , హృదయమందు విశ్వాసము ఉంచుట ద్వారా సంపూర్ణ రక్షణ పొందుకొనెదరు.


అవినీతి, అన్యాయము, స్వార్ధము మరియు అబద్దము ద్వారా కలిగే విజయము శాశ్వతము కాదు. అది స్వల్ప కాలమే ఉంటుంది.

సత్యము కొన్ని సార్లు అడ్డగించబడి , అపార్థము చేయబడినప్పటికీ, సత్యమే గెలుస్తుంది మరియు సత్యమే నిలుస్తుంది.

శ్రమలు, దుఃఖములు, రోగములు మరియు కష్టములు నిత్యముఉండేవి కావు అవి ముగించబడి నిత్య సంతోషమునకు దోహదమగుతాయి.

మానవాళి దేవునిమీద నిరీక్షణతో మంచి భవిష్యత్ కొరకు మరియు నూతన సృష్టి కొరకు ఎదురు చూడాలి.

మరణము మానవులకు అంతము కాదు. మరణమును దాటి మనుష్యులు దేవుడు అనుగ్రహించు నిత్య జీవమును పరలోకములో పొందుకోవాలి.



**రెవ. డా. పాల్ శ్రీనివాస్,**
**సీనియర్ పాస్టర్, బేతనీ మిషన్ చర్చిస్, 91 94925 90177**



# రాహుల్‌పై భారం తగ్గించేందుకే కెప్టెన్‌గా వచ్చాను

ఐపీఎల్-2024లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధించి ఘనంగా బోణీ కొట్టాలని లక్నో పట్టుదలతో బరిలోకి దిగుతోంది. తొలి మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ లీగ్లో ఇప్పటివరకు రెండు మ్యాచ్లు ఆడిన పంజాబ్ కింగ్స్ ఓ విజయం సాధించింది. ఢిల్లీపై గెలిచిన పంజాబ్ బెంగళూరు చేతిలో ఓటమిపాలైంది. లక్నోపై గెలిచి తిరిగి గెలువు బాట పట్టాలని పంజాబ్ భావిస్తోంది. ఐపీఎల్లో ఇప్పటివరకు లక్నో, పంజాబ్ మూడు సార్లు తలపడ్డాయి. లక్నో రెండు మ్యాచ్లో, పంజాబ్ ఓ మ్యాచ్లో గెలిచింది. కాగా, లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే టాస్కు లక్నో తరవున కేఎల్ రాహుల్ బదులుగా నికోలస్ పూరన్ వచ్చాడు. రాహుల్ ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగుతున్నట్లు లక్నో నయా కెప్టెన్ పూరన్ పేర్కొన్నాడు. ఇటీవల గాయం నుంచి కోలుకున్న రాహుల్పై పనిభారం తగ్గించేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పూరన్ తెలిపాడు.

# చెలరేగిన లక్నో బ్యాటర్లు







ఐపీఎల్ 2024లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్లో లక్నోసూపర్ జెయింట్స్ బ్యాటర్లు చెలరేగారు. దీంతో పంజాబ్ ముందు లక్నో జట్టు 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. లక్నో జట్టులో క్వింటాన్ డికాక్(54) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. డికాక్కు తోడు నికోలస్ పూరన్(42), కృనాల్ పాండ్యా(43) ధాటిగా బ్యాటింగ్ చేశారు. పంజాబ్ పేసర్ సామ్ కర్రాన్(3/28) లక్నో బ్యాటర్లను కట్టడి చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన లక్నోసూపర్ జెయింట్స్ అర్ష్దీప్ సింగ్ వేసిన నాలుగో ఓవర్లో కేఎల్ రాహుల్(15) వికెట్ కోల్పోయింది. కేఎల్ రాహుల్ ఇన్నింగ్సును ధాటిగా ప్రారంభించినప్పటికీ ఎక్కువసేపు ఆడలేకపోయాడు. దీంతో 35 పరుగుల వద్ద లక్నో తొలి వికెట్ కోల్పోయింది. అయితే ఈ మ్యాచ్లో కేఎల్ రాహుల్ కెప్టెన్గా కాకుండా ఇంపాక్టు ప్లేయర్గా బరిలోకి దిగాడు. దీంతో ఈ మ్యాచ్లో లక్నో కెప్టెన్గా నికోలస్ పూరన్ వ్యవహరిస్తున్నాడు. ఆ కాసేపటికే దేవదత్ పడిక్కల్(9)ను సామ్ కర్రాన్ పెవిలియన్ చేర్చాడు. అనంతరం మార్కస్ స్టోయినీస్తో కలిసి ఓపెనర్ డికాక్ మూడో వికెట్కు 33 పరుగులు జోడించాడు. అయితే 9వ ఓవర్లో స్టోయినీస్ను(19) స్పిన్నర్ రాహుల్ చాహర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 78 పరుగులకు లక్నో 3 వికెట్లు కోల్పోయింది. అనంతరం డికాక్, కెప్టెన్ పూరన్ కలిసి నాలుగో వికెట్కు 27 బంతుల్లో 47 పరుగులు జోడించారు.

ఈ క్రమంలో డికాక్ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్లో డికాక్కు ఇది 21వ హాఫ్ సెంచరీ. ఈ క్రమంలో లక్నో స్కోర్ కూడా 100 పరుగులు దాటింది. మరోసారి చెలరేగిన యువ పేసర్ అర్ష్దీప్ సింగ్ ఈ భాగస్వామ్యాన్ని 14వ ఓవర్ మొదటి బంతికి విడదీశాడు. 5 ఫోర్లు, 2 సిక్సులతో 38 బంతుల్లో 54 పరుగులు చేసిన డికాక్ భారీ షాట్కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఆ కాసేపటికే 3 ఫోర్లు, 3 సిక్సులతో 21 బంతుల్లో 42 పరుగులు చేసిన పూరన్ను పేసర్ రబాడ క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 146 పరుగులకు లక్నో సగం వికెట్లు కోల్పోయింది. అనంతరం కృనాల్ పాండ్యా చెలరేగి బ్యాటింగ్ చేశాడు. హర్షల్ పటేల్ వేసిన 18వ ఓవర్లో కృనాల్ రెండు ఫోర్లు, ఓ సిక్సు బాదాడు. ఆ ఓవర్లో 20 పరుగులొచ్చాయి. దీంతో డెత్ ఓవర్లలో లక్నో స్కోర్ పరుగులు పెట్టింది. అయితే 19వ ఓవర్లో వరుస బంతుల్లో ఆయుష్ బదోని(8), రవి బిష్ణోయ్ను కర్రాన్ పెవిలియన్ చేర్చాడు. బిష్ణోయ్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. దీంతో 189 పరుగులకు లక్నో 7 వికెట్లు కోల్పోయింది. దీంతో లక్నో స్కోర్ 200 దాటడం ఖాయంగా కనిపించింది. అయితే చివరి ఓవర్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన హర్షల్ పటేల్ 8 పరుగులే ఇచ్చాడు. అలాగే మోహ్సిన్ ఖాన్(2) రనౌట్ అయ్యాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో లక్నోసూపర్ జెయింట్స్ 8 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది.



## రోహిత్ శర్మ ఫ్యాన్స్‌పై
# అశ్విన్ ఫైర్

ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ హాట్ ఫేవరెట్గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ ఇప్పటివరకూ బోణీ చేయలేదు. ఆడిన రెండింట్లోనూ తన ప్రత్యర్థుల చేతిలో చిత్తయింది. ఈ వరుస ఓటములు సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారాయి. రెండు మ్యాచ్లల్లోనూ పరాజయాలను చవి చూడటం ఆ జట్టు కాన్ఫిడెంట్ను దెబ్బ తీసినట్టయింది. ఈ ఓటముల దెబ్బకు కేప్టెన్ హార్దిక్ పాండ్యా మీమర్స్, హేటర్స్కు టార్గెట్ అయ్యాడు. విచ్చలవిడిగా అతన్ని ట్రోల్ చేశారు మీమర్స్. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు కేప్టెన్సీని అప్పగించడమే దీనికి కారణమని ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. రోహిత్ శర్మను అభిమానించే వాళ్లంతా పాండ్యాను ట్రోల్ చేయడం ద్వారా తమ కోపాన్ని, అసహనాన్ని ప్రదర్శించారు. దీనిపై రాజస్థాన్ రాయల్స్ ఆల్రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. హార్దిక్ పాండ్యాను ట్రోల్ చేయడాన్ని తప్పు పట్టాడు. ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్లో జరిగే వార్ చాలా అసహ్యంగా మారుతోందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని చెప్పాడు. క్రికెట్ అనలిస్ట్ ప్రసన్న అగోరమ్తో తన యూట్యూబ్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు. అభిమానుల మధ్య తలెత్తిన ఈ యుద్ధానికి తెర దించడానికి ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ రంగంలోకి దిగాలని అన్నాడు. ఫ్రాంచైజీకి గానీ, ప్లేయర్కు గానీ ఇందులో ఎలాంటి ప్రమేయం ఉండదని, సమయానుకూలంగా నిర్ణయాలను తీసుకుంటుంటాయని, దాన్ని ఎవరూ తప్పుపట్టలేరని చెప్పాడు. ఇలాంటి ఫ్యాన్ వార్.. అనేది మరే దేశంలోనైనా ఉండబోదని అశ్విన్ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్లో జో రూట్- జాక్ క్రాలీ, జో రూట్-జోస్ బట్లర్, ఆస్ట్రేలియాలో స్టీవ్ స్మిత్-పాట్ కమ్మిన్స్ అభిమానులు ఇలా ఎప్పుడైనా గొడవ పడటం ఎప్పుడైనా చూశారా? అని ప్రశ్నించాడు. ఇలా గొడవ పడటం వెర్రితనం అని ఘాటుగా విమర్శించాడు. అభిమానులు గొడవ పడటానికి, తిట్టుకోవడానికి ఇదేమీ సినిమా రంగం కాదని అశ్విన్ హితవు పలికాడు. అభిమానుల మధ్య జరిగే యుద్ధం ఎప్పుడూ ఇలా పక్కదారి పట్టకూడదని, ప్రతి ఒక్క ప్లేయర్ కూడా ఈ దేశానికి ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నాడనే గుర్తుంచుకోవాలని సూచించాడు. తాము ఆరాధించే ప్లేయర్ బాగా ఆడుతుంటే ఆస్వాదించాలే తప్ప మరో ఆటగాడు ఆడకపోతే ట్రోల్ చేయడం సరికాదని అన్నాడు. సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజ ప్లేయర్.. సౌరవ్ గంగూలీ కేప్టెన్సీలో ఆడాడు. వారిద్దరూ కలిసి రాహుల్ ద్రావిడ్ కెప్టెన్సీలో ఎన్నో మ్యాచ్లను గెలిపించారు. ఈ ముగ్గురూ అనిల్ కుంబ్లే సారథ్యంలో ఆడారు. తమకంటే జూనియర్ అయిన ఎంఎస్ ధోనీ కేప్టెన్సీలో వారందరూ మ్యాచ్లను ఆడినవాళ్లేనని గుర్తు చేశాడు.

# రింకూకు కోహ్లి స్పెషల్ గిఫ్ట్





ఐపీఎల్ 17వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఓటమి చవి చూసింది. సొంతమైదానంలో కోల్కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 182 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (83; 59 బంతుల్లో) టాప్ స్కోరర్. దినేశ్ కార్తీక్ (20; 8 బంతుల్లో) ఆఖర్లో దూకుడుగా ఆడాడు. అనంతరం ఛేదనలో కోల్కతా 16.5 ఓవరల్లో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. వెంకటేశ్ అయ్యర్ (50; 30 బంతుల్లో), సునిల్ నరైన్ (47; 22 బంతుల్లో), శ్రేయస్ అయ్యర్ (39; 24 బంతుల్లో) విజయంలో కీలకపాత్ర పోషించారు. అయితే ఆర్సీబీ-కేకేఆర్ మ్యాచ్ అంటే ఓ మినీవార్లా సాగుతుందనుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది. మునపటిలా కవ్వింపులు ఏమీ లేవు. ఆటగాళ్లు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సరదాగా మాట్లాడుకున్నారు.

గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లి కూడా కలిసిపోయారు. గత సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్కు గంభీర్ మెంటార్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో కోహ్లితో తీవ్ర వాగ్వాదం జరిగిన విషయం తెలిసిందే. దీంతో ఈ సీజన్లో గంభీర్, కోహ్లి ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. కానీ గొడవకు వారిద్దరు ముగింపు పలికి ఆత్మీయంగా హగ్ చేసుకున్నారు. మరోవైపు మ్యాచ్ అనంతరం రింకూ సింగ్ (5; 5 బంతుల్లో) బ్యాటును కోహ్లి పరిశీలించడం చర్చనీయాంశంగా మారింది. రింకూ బ్యాటును అనుమానించాడని కథనాలు కూడా వచ్చాయి. అయితే రింకూ బ్యాటును కోహ్లి చెక్ చేయడానికి కారణం ఏంటో తర్వాత తెలిసింది.

రింకూ సింగ్కు స్పెషల్ బ్యాటును గిఫ్ట్గా ఇవ్వడానికి కోహ్లి అలా చేశాడు. కోహ్లి తనకి కీలకమైన సలహాలు ఇచ్చాడని, అంతేగాక బ్యాటును గిఫ్ట్గా ఇచ్చాడని రింకూ సింగ్ తన ఇన్స్టాగ్రామ్ వేదికగా తెలిపాడు. ఈ విషయాన్ని కేకేఆర్ కూడా తన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఐపీఎల్లో సత్తాచాటి టీమిండియాలో చోటు దక్కించుకున్న రింకూ సింగ్ నయా ఫినిషర్గా ప్రశంసలు పొందుతున్నాడు.

## ఆర్సీబీ కప్ కొట్టేంత వరకూ
# స్కూల్‌కు వెళ్లను




ఐపీఎల్ 2024 సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఓటమిని చవి చూసింది. ఇప్పటివరకు ఆడిన మూడింట్లో రెండు ఓడిపోయిన మ్యాచ్లల్లో ఓడిపోయింది. తన సొంత గడ్డపై 182 పరుగుల భారీ స్కోర్ను చేసినా కూడా మ్యాచ్ను కాపాడుకోలేకపోయింది. బౌలర్లు అట్టర్ ఫ్లాప్ అయ్యారు. పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి దిగజారింది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో శుక్రవారం రాత్ర జరిగిన మ్యాచ్లో కోల్కత నైట్రైడర్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో మట్టికరిచింది ఆర్సీబీ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు దిగిన ఆర్సీబీ- నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 182 పరుగులు చేయగా.. ఇంకా 19 బంతులు మిగిలివుండగానే కేకేఆర్ దాన్ని అవలీలగా కొట్టేసింది. ఈ సాలా కప్ నమ్మదే అంటూ ప్రతి సంవత్సరం ఊరిస్తూ వస్తోంది ఆర్సీబీ. కొన్ని సీజన్లల్లో ఫైనల్స్కు చేరింది గానీ.. ఛాంపియన్గా మాత్రం నిలవలేకపోయింది. ఆర్సీబీ- కేకేఆర్ మ్యాచ్ నడుస్తున్నప్పుడు చిన్నస్వామి స్టేడియంలో ఓ ఫ్యాన్ గర్ల్ ప్రదర్శించిన ఓ పోస్టర్ ఆకట్టుకుంది. ఆర్సీబీ కప్ కొట్టేంత వరకూ స్కూల్కు వెళ్లను అనేది దాని సారాంశం. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

# నరైన్ బ్యాటింగ్ వల్లే ఓడాం!

కోల్కతా నైట్రైడర్స్ ఓపెనర్ సునీల్ నరైన్ విధ్వంసకర బ్యాటింగ్తోనే ఘోర పరాజాయాన్ని ఎదుర్కొన్నామని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా శుక్రవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్లో కేకేఆర్ 7 వికెట్ల తేడాతో ఆర్సీబీని చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ఫాఫ్ డుప్లెసిస్.. పిచ్ కండిషన్స్ తమకు ప్రతికూలంగా మారాయని తెలిపాడు. 'తొలి ఇన్నింగ్స్లో పిచ్ చాలా నెమ్మదిగా ఉంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది బ్యాటింగ్కు అనుకూలంగా మారింది. ఛేజింగ్లో బ్యాటింగ్ మరింత సులువు అయ్యింది. తొలి ఇన్నింగ్స్లో మాత్రం బ్యాటింగ్కు చాలా కష్టమైంది.

**పిచ్ కారణంగానే..**

క్రీజులో సెట్ అయిన విరాట్ కోహ్లీ కూడా కాస్త ఇబ్బంది పడటం చూశాం. మేం కొన్ని విషయాలను విభిన్నంగా ప్రయత్నించాల్సింది. కానీ సునీల్ నరైన్, ఫిల్ సాల్ట్ విధ్వంసకర బ్యాటింగ్తో పవర్ ప్లేలోనే మ్యాచ్ను మా నుంచి లాగేసారు. ఈ ఇద్దరూ అసాధారణ బ్యాటింగ్తో చెలరేగారు. మేం మ్యాక్స్వెల్తో పాటు ఫింగర్ స్పిన్నర్లను ప్రయత్నించాలనుకున్నాం. కానీ ఈ వికెట్పై అంతగా టర్న్ లభించలేదు. అంతేకుండా కేకేఆర్ బ్యాటర్లు లెఫ్ట్ రైట్ కాంబినేషన్తో బరిలోకి దిగడంతో స్పిన్నర్లతో బౌలింగ్ చేయించలేకపోయాం. మాకు రెండు వైపుల టర్న్ చేయగల మణికట్టు స్పిన్నర్ కావాలి. విజయ్ కుమార్ వైశాఖ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతనికి పెద్దగా అవకాశాలు రాలేదు. అయినా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. వాస్తవానికి ఇంపాక్ట్ ప్లేయర్గా లెగ్ స్పిన్నర్ కర్ణ్ శర్మను ఆడించాలనుకున్నాం.



కానీ కట్టర్స్ అద్భుతంగా వేయగల విజయ్ కుమార్ వైశాఖ్ను బరిలోకి దించాం. ఆండ్రీ రస్సెల్ 80 శాతం కట్టర్స్తో సక్సెస్ అవ్వడం చూసి ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ వ్యూహం ఫలించింది. వైశాఖ్ బౌలింగ్లో మంచి వేరియేషన్స్ ఉన్నాయి.'అని ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 182 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(59 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సతో 83) విధ్వంసకర హాఫ్ సెంచరీతో రాణించాడు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, ఆండ్రీ రస్సెల్ రెండేసి వికెట్లు తీయగా.. సునీల్ నరైన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన కేకేఆర్ 16.5 ఓవర్లలో 3 వికెట్లకు 186 పరుగులు చేసి సునాయస విజయాన్ని అందుకుంది. వెంకటేశ్ అయ్యర్(30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సతో 50 ) హాఫ్ సెంచరీతో రాణించగా.. సునీల్ నరైన్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సతో 47).



## కోహ్లి స్ట్రైక్‌రేట్
# దారుణంగా ఉంది

ఐపీఎల్ 17వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఓటమి చవిచూసింది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్లో ఒక్కపోరులోనే గెలిచింది. సొంతమైదానంలో కోల్కతా నైట్ రైడర్స్‌తో నిన్న జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 182 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (83; 59 బంతుల్లో) టాప్ స్కోరర్. దినేశ్ కార్తీక్ (20; 8 బంతుల్లో) ఆఖర్లో దూకుడుగా ఆడాడు. అనంతరం ఛేదనలో కోల్కతా 16.5 ఓవరల్లో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. వెంకటేశ్ అయ్యర్ (50; 30 బంతుల్లో), సునిల్ నరైన్ (47; 22 బంతుల్లో), శ్రేయస్ అయ్యర్ (39; 24 బంతుల్లో) విజయంలో కీలకపాత్ర పోషించారు. అయితే ఈ మ్యాచ్ గురించి విశ్లేషించిన మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కోహ్లి ఆటతీరును విమర్శించాడు.

కోహ్లి కీలక పరుగులు సాధించినప్పటికీ స్ట్రైక్రేటు దారుణంగా ఉందని అభిప్రాయపడ్డాడు. "నువ్వు నేనూ ఎప్పటికీ శాశ్వతం కాదు అన్నట్లుగా సునిల్ నరైన్ బ్యాటింగ్ చేశాడు. ఆ ఫ్యాషన్తో సిక్సర్లు సాధించాడు. ఛేజింగ్ ప్రారంభం నుంచి ఆ టెంపో కొనసాగించాడు. ప్రతి బౌలర్ బౌన్సర్లు, యార్కర్లు రిపీట్గా వేయాలని ట్రై చేస్తుంటారు. కానీ అలా బౌలింగ్ చేయడంలో విఫలమైతే తగిన మూల్యాన్ని చెల్లించుకుంటారు. ఆర్సీబీ తొలి ఆరు ఓవర్లలో అదే తప్పు చేసింది. దీంతో ఆర్సీబీ నుంచి నరైన్ మ్యాచ్ను లాగేసుకున్నాడు" "నరైన్ తరహాలోనే ఫిల్ సాల్ట్ కూడా దూకుడుగా ఆడాడు. తొలి ఓవర్లోనే 18 పరుగులు సాధించాడు. అతడు గొప్పగా ఆడాడు. ఇక కోల్కతా బౌలర్లు చక్కగా బౌలింగ్ చేశారు. అయితే కోహ్లి 83 పరుగులు చేయడానికి 59 బంతులు తీసుకున్నాడు. మరోవైపు ఛేదనలో కోల్కతా 5.5 ఓవర్లలోనే 85 పరుగులు చేసింది. అల్జారీ జోసెఫ్, మహ్మద్ సిరాజ్, యశ్ దయాల్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు" అని ఆకాశ్ చోప్రా అన్నాడు.

# దసరా త్రయో ఈజ్ బ్యాక్

## రాబిన్‌హుడ్ నితిన్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

హీరో నితిన్ తనకు బ్లాక్ బస్టర్ 'భీష్మ' అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్హుడ్' చిత్రంతో ప్రేక్షకులని అలరించడానికి రెడీ అవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ హ్యూమరస్ యాక్షన్ అడ్వెంచర్ టీజర్లో నితిన్ దొంగగా కనిపించారు. వెంకీ కుడుముల నితిన్ పాత్రను చాలా యూనిక్ ప్రజెంట్ చేశారు. నితిన్ తన పుట్టినరోజు జరుపుకుం టున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా, రాబిన్హుడ్ మేకర్స్ సరికొత్త పోస్టర్తో ముందుకు వచ్చారు. సినిమాలో ట్రెండీ లుక్ లో కనిపించిన నితిన్ బర్తే స్పెషల్ పోస్టర్లో తన అన్ బిటబుల్ స్టైల్ని చూపించారు. బ్లూటూత్ డివైజ్‌లో మాట్లాడుతూ, గ్రేస్ ఫుల్‌గా నడుస్తూ కనిపించారు. నితిన్ ప్యాంట్ పాకెట్స్‌లో గన్స్ కూడా వున్నాయి. అతను ఏజెంట్ లాగా ఉన్నాడు. టీ-షర్టుపై ఏజెంట్ రాబిన్హుడ్ అని రాసుంది. బ్లాక్ షేడ్స్, వాచ్తో



పోస్టర్ అద్భుతమైన స్వాగ్ తో కనిపించారు నితిన్. ఇది నితిన్ అభిమానులకు ప్లజంట్ సర్ ప్రైజ్ ఇచ్చింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గ్లింప్స్ కోసం అద్భుతమైన స్కోర్ను అందించారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

## లవ్ మీ చాలా కొత్త ప్రయత్నం....సాంగ్ లాంచ్

టాలెంటెడ్ యాక్టర్స్ ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం లవ్ మీ. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. ఇఫ్ యు డేర్ అనేది ఉప శీర్షిక. ఈ సినిమా నుంచి టీజర్ రీసెంట్ గా విడుదలై మంచి స్పందనను దక్కించుకుంది. ఇక ఇప్పుడు ఈ మూవీ నుంచి రావాలి రా అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్లో.. దిల్ రాజు మాట్లాడుతూ..



ఐదుగురు సింగర్లతో పాటు వైష్ణవి చేత కీరవాణి గారు ఈ పాటను పాడించారు. నేను కూడా ఇంతలా హమ్ చేశానంటే.. అందరూ ఈ పాటను హమ్ చేస్తూనే ఉంటారు. కీరవాణి గారు ఎంతో మెలోడి యస్గా ట్యూన్ చేశారు. ఈ స్టోరీ విన్నప్పుడు ఓ కొత్త కథ విన్న ఫీలింగ్ అనిపించింది. చాలా ఎగ్జైటింగ్తో ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నాను. అన్నీ కొత్త కథలు దొరకవు. కొన్ని సార్లు సేఫ్ గేమ్ ఆడుతుం డాలి. ఇది చాలా కొత్త కథ అని మాత్రం నమ్ముతున్నాను. ప్రేక్షకులు ఎలాంటి రియాక్షన్ ఇస్తారో చూడాలి. సినిమా చూస్తున్నంత సేపు కూడా నెక్స్ట సీన్ ఏంటన్నది ఊహించలేరు. సినిమా అంతా అయ్యాకే ఆడియెన్స్కు అర్థం అవుతోంది. ఇది చాలా న్యూ అటెంప్ట్. ఇండస్ట్రీలో చాలా మంది హీరోలు న్నారు. కొత్తగా ట్రై చేస్తేనే జనాలు యాక్సెప్ట్ చేశారని ఆశిష్కు సలహా ఇచ్చాను. ముందు నటుడిగా ఎదగమని సూచించాను. నా ఆలోచనను ఆశిష్ అర్థం చేసుకున్నారు. ఆశిష్ కోసం ఈ కథను అనుకోలేదు. నాగ, అరుణ్ కథ చెప్పాక.. ఆశిష్ అయితే ఎలా ఉంటుందో చూడండని చెప్పాను. ఓ వారం తరువాత వాళ్లే వచ్చి ఆశిష్ బాగుంటాడని అన్నారు. పీసీ శ్రీరామ్, కీరవాణి గారికి స్క్రిప్ట్ చెప్పి ఒప్పించారు. చాలా కొత్తగా ఉందని వారు అంగీకరించారు. బడ్జెట్ ఎంతో చెప్పండి.. ఆ బడ్జెట్లోనే తీస్తామని నాగ, అరుణ్ ఎంతో కాన్ఫిడెంట్గా చెప్పారు. ఇదో ఘోస్ట్ లవ్ స్టోరీ. సినిమాను ముందే కొంత మందికి చూపించాలని అనుకున్నాం. కానీ ట్విస్టులు రివీల్ అవుతాయని ముందుగా చూపించడం లేదు అని అన్నారు.

## వైబ్ ఫస్ట్ లుక్ పోస్టర్



కెప్టెన్ మిల్లర్, ఊరు పేరు భైరవకోన విజయాలతో క్లౌడ్ నైన్లో ఉన్న హీరో సందీప్ కిషన్, పాత్ బ్రేకింగ్ మూవీ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మేకర్స్ తో చేతులు కలిపారు. ఎస్కె31కి స్వరూప్ ఆర్ఎస్జె దర్శకత్వం వహిస్తుండగా, రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 5గా నిర్మిస్తున్నారు. తన మొదటి సినిమాతో ప్రశంసలు అందుకున్న స్వరూప్ ఆర్ఎస్జె మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్తో రాబోతున్నారు. కథ ఎంపికలో మంచి అభిరుచి తో పాటు మంచి సాంకేతిక, నిర్మాణ విలు వలతో కంటెంట్ బేస్డ్ సినిమాలను తీయడంలో పేరుగాంచిన రాహుల్ యాదవ్ నక్కిన ఈ కొత్త చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. దీంతో ఈ బ్లాక్బస్టర్ కాంబినేషన్లో వస్తున్న సినిమాపై భారీ అంచ నాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి 'వైబ్' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. టైటిల్ లోగో సినిమా నేచర్ ని సూచిస్తూ హ్యాండ్ పంచ్గా డిజైన్ చేయబడింది. యుద్ధం ఎంత పెద్దదైనా, గెలవడం ఎంత కష్టమైనదైనా, ముఖ్యమైనది ఏమిటంటే, మీ పోరాటంలో మీ కోసం కొంతమంది స్నేహితులు ఉన్నారు, ఎందుకంటే మీరు వారితో 'వైబ్' వుంది.

ఫస్ట్ లుక్లో సందీప్ కిషన్ వైల్డ్ యాక్షన్ అవతార్లో కనిపించారు. తను సిటీలో అల్లర్లలో పాల్గొన్న అతని స్నేహితుల బృఎందంతో పాటు కనిపిస్తున్నారు. సందీప్ కిషన్ రక్తపు కత్తి, మోలోటోవ్ కాక్టెయిల్ని పట్టుకొని వున్నారు. అతని స్నేహితులు కూడా గాయాలతో ఆయుధాలు పట్టుకుని కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అద్భుతంగా ఆకట్టుకుంటోంది.




శ్రీరియడ్ లవ్, మాస్ యాక్షన్ డ్రామా 'దసరా' 2023లో బిగ్గెస్ట్ హిట్లలో ఒకటి. నేచురల్ స్టార్ నానితో సహా ఈ సినిమాలో భాగమైన దాదాపు ప్రతి ఒక్కరికీ అత్యధిక వసూళ్లు రాబట్టింది. దసరా త్రయం మరోసారి చేతులు కలిపారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ ( సినిమాస్) సుధాకర్ చెరుకూరి నిర్మించనున్న కొత్త చిత్రం 33 కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టారు. శ్రీకాంత్ ఓదెల దసరాతో ఆకట్టుకునే అరంగేట్రం చేసాడు. దసరా కమర్షియల్ హిట్గా సాధించడంతో పాటు విమర్శకుల ప్రశంసలు పొందింది. రచయితగా, దర్శకుడిగా తన సత్తా చాటి ప్రశంసలు అందుకున్నారు. మునుపెన్నడూ లేని మాస్ క్యారెక్టర్ లో నానిని ప్రెజెంట్ చేశారు. అనౌన్స్ మెంట్ పోస్టర్ ఎరుపు రంగులో పెయింట్ చేయబడింది, ఇది వైలెన్స్ సూచిస్తుంది. నాని గడ్డం, మెలితిప్పిన మీసాలతో మ్యాసీవ్ అవతార్లో కనిపించారు. స్టైలిష్ షేడ్స్ ధరించి, గ్రేస్ ఫుల్ గా సిగార్ను కాలుస్తూ కనిపించారు అని పోస్టర్ పై రాసుంది. వాస్తవానికి, నాని ముఖం అతని పాత్రను సూచించే నేపథ్యంలో జనసమూహంతో డిజైన్ చేయబడింది.

నానిని పవర్ ఫుల్ క్యారెక్టర్లో ప్రెజెంట్ చేయడానికి శ్రీకాంత్ మరో విన్నింగ్ స్క్రిప్ట్ రెడీ చేశాడు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ కొత్త సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. అన్ని రకాల జోనర్స్, సబ్జెక్టతో అలరిస్తున్న నాని.. శ్రీకాంత్ ఓదెలతో కలిసి మళ్లీ పనిచేయడానికి ఉత్సాహంగా వున్నారు. ఈ క్రేజీ, బ్లాక్బస్టర్ కాంబినేషన్లో సినిమా కథా, మేకింగ్, సాంకేతిక ప్రమాణాల పరంగా బిగ్గర్ గా వుండబోతుంది.

## వర్మ దర్శకత్వంలో మరో పొలిటికల్ డ్రామా

బాహుబలి సినిమాతో జాతీయ స్థాయిలో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాకేష్ వర్రే, గతంలో ఎవ్వరికీ చెప్పొద్దు సినిమాతో హీరో, నిర్మాతగా మారిన సంగతి అందరికీ తెలిసిందే, రీసెంట్ గా నిర్మాతగా పేకమేడలు చిత్రం టీజర్ను లాంచ్ చేసి మంచి కథలు, కొత్త కథలను ప్రేక్షకులకు అందించాలని చేసే ప్రయత్నంలో భాగంగా ఇప్పుడు జితేందర్ రెడ్డి చిత్రాన్ని ప్రేక్షకుల



ముందుకు తీసుకొని వస్తున్నారు. గతంలో రిలీజ్ చేసిన ప్రోమోకి, అస్సలు ఎవరు ఈ జితేందర్ రెడ్డి అని ? అని హీరో పేస్ రెవీల్ చెయ్యకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడా మంచి ఆదరణ పొందాయి.. ముదుగంటి క్రియేషన్స్ బ్యానర్ లో రాబోతున్న ఈ జితేందర్ రెడ్డి సినిమా రిలీజ్ డేట్ ను చిత్ర యూనిట్ ఈరోజు విడుదల చేసింది. 2024 3న ఈ చిత్రం విడుదల కాబోతుంది అని చిత్ర దర్శకుడు విరించి వర్మ చెప్పారు, ఈ సందర్భంగా దర్శకుడు విరించి వర్మ మాట్లాడుతూ, ఈ సినిమా 1 లుక్ పోస్టర్ నుండి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. హీరో ఎవరో చూపించకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడా మంచి క్యూరియాసిటీని పెంచాయి.. రాకేష్ వర్రే ఫ్యామిలీ హీరో గా ఎవ్వరికీ చెప్పొద్దు లాంటి లవ్ స్టోరీని చేసినప్పటికీ ఇలాంటి ఒక ఆక్షన్ డ్రామా చెయ్యడం చాలా గొప్ప విషయం. ఈ జితేందర్ రెడ్డి జగిత్యాలలో 1980లలో యదార్ధంగా జరిగిన కథ. రియల్ స్టోరీని బాగా తియ్యడానికి చాలా రీసెర్చ్ అవసరమైంది, దాని కోసం నేను మా టీం వర్క్ ఔట్స్ చేసి, రెఫెరెన్సులు తీసుకుని, పెద్ద వారి సలహాలు తీసుకుని చాలా జెన్యూన్‌గా చేసిన సినిమా ఇది.. మే 3న రిలీజ్ అయ్యే ఈ సినిమాతో ఆరోజుల్లో విలువలతో కూడిన ఈ పాత్ర, దాని చుట్టూ తిరిగే కథని ఈ తరం ప్రేక్షకులకి అందించాలని చేసే ప్రయత్నమే ఈ జితేందర్ రెడ్డి.

## మంజుమ్మల్ బాయ్స్‌ను మైత్రీ మూవీ మేకర్స్ తెలుగులో విడుదల చేస్తుండటం గర్వంగా ఉంది.

బాక్సాఫీస్ దగ్గర రూ. 200 కోట్లు కలెక్ట్ చేసిన మొట్టమొదటి మలయాళ సినిమాగా "మంజుమ్మల్ బాయ్స్' చరిత్ర సృఎష్టించింది. ఇది యాదార్థంగా గుణ కేవ్స్లో జరిగిన సంఘటన స్ఫూర్తితో, కొచ్చికి చెందిన కొంత మంది స్నేహితుల కథను అద్భుతంగా చూపించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్. ఈ చిత్రానికి చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించారు. సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలు పోషించారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఇండియన్ బాక్సాఫీస్ సెన్సేషన్ తెలుగు హక్కులు సొంతం చేసుకుంది. ఏప్రిల్ 6న మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ చిత్రాన్ని సమ్మర్ స్పెషల్గా ఏపీ, తెలంగాణలో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు చిదంబరంతో స్పెషల్ ఇంటర్వ్యూ... మలయాళ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. అది మా టీం అందరికీ ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.



మేం మంచి సినిమా తీశాం. కంటెంట్ మీద మాకు నమ్మకం ఉంది. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్మకం ఉంది. అయితే, రూ.200కోట్ల కలెక్షన్లు వస్తాయని అసలు ఊహించలేదు. కలెక్షన్స్ కోసం మేం సినిమా తీయలేదు. నేను గానీ, నిర్మాతలు గానీ, కెమెరామెన్, మ్యూజిక్ డైరెక్టర్ గానీ కలెక్షన్స్ గురించి అసలు ఆలోచించలేదు.

నా ఫస్ట్ సినిమా 'జానెమన్' 2021లో విడుదలైంది. ఆ తర్వాత కేరళలో కొందరు స్నేహితులు గుణ కేవ్స్కి వెళ్లారని, ఈ సంఘటన జరిగిందని నాకు తెలిసింది. ఆ స్నేహితుల కథ, వాళ్ల స్నేహం నన్ను ఎగ్జైట్ చేసింది. అప్పట్నుంచి వర్క్ స్టార్ట్ చేశాను. నేను వాళ్లను కలిశా. ఆల్రెడీ నేనొక సినిమా చేశానని చెప్పారు. అందరూ తమ తమ జీవితాల్లో ఏం జరిగిందో వివరించారు. సినిమాకు కావాల్సిన మెటీరియల్ ఉందని అర్థమైంది. 'ఇది ప్రజలకు చెప్పాల్సిన కథ. సినిమా తీయాలి' అన్నాను. వాళ్ల కథను సినిమా తీస్తానని చెప్పేసరికి ఎగ్జైట్ అయ్యారు. మా సినిమా టీమ్ అంతా కమల్ సార్ ఫ్యాన్స్. ఆయన్ను కలవడం మాకొక మేజికల్ మూమెంట్. 'నాకు సినిమా బాగా నచ్చింది' అని కమల్ సార్ చెప్పడం ఇంకా ఇంకా సంతోషం. అది పెద్ద అవార్డుతో సమానం. మమ్మల్ని ఆహ్వానించి, మాతో విలువైన సమయాన్ని గడిపిన కమల్ గారికి ఎంత థాంక్స్ చెప్పినా తక్కువే. మైత్రీ మూవీ మేకర్స్ గురించి మలయాళంలో కూడా తెలుసు. 'పుష్ప' చేశారు కదా! మైత్రీ రవి గారితో నేను మాట్లాడాను. తెలుగులో ఆ సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం నాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. మా సినిమాకు మంచి సపోర్ట్ దొరికింది. ఇంత కంటే బెస్ట్ నేను ఆశించలేను.

## సుహాస్ హీరోగా ఓ భామ అయ్యో రామ ప్రారంభం

జవైవిధ్యమైన చిత్రాలతో నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక మార్కు క్రియేట్ చేసుకున్న కథానాయకుడు సుహాస్. ఆయన హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం ఓ భామ అయ్యో రామ. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ చిత్రీకరణ పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాద్లోని ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభమయ్యాయి. విఆర్టుఅండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపు రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్పై



చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్లాప్ నిచ్చారు. దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు. మరో దర్శకుడు కొలను శైలేష్ బౌండెడ్ స్క్రిప్టు దర్శకుడికి అందజేశారు. టైటిల్ పోస్టర్ను దర్శకులు విజయ్ కనకమేడల,కిషోర్ తిరుమల, నిర్మాత సుదర్శన్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ దర్శకుడు మారుతి గారి దగ్గర డైరెక్షన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నప్పటి నుంచి నాకు దర్శకుడితో పరిచయం వుంది. మంచి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. నా అభిమాన నటులతో నటించే అవకాశం నాకు ఈ సినిమాతో దొరికింది. ఎప్పుడెప్పుడు ఈ చిత్రం షూటింగ్కు వెళదామా అని ఎదురుచూస్తున్నాను అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న నువ్వునేను ఫేం అనితా హస్సానందని మాట్లాడుతూ నా సెకండ్ ఇన్నింగ్స్కు ఫర్ ఫెక్టా కుదిరిన చిత్రమిది. నన్ను ఎంతగానో ఆకర్షించిన కథ ఇది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇదొక బ్యూటిఫుల్ లవ్స్టోరీ, సుహాస్ కొత్తగా దర్శకత్వం చేసే వాళ్లకు దొరికిన వరం. ఎంతో కంఫర్టబుల్ ఆర్టిస్ట్. చాలా వైవిధ్యమైన కథలతో, సెలెక్టివ్ సినిమాలు చేస్తున్నాడు. అలాంటి సుహాస్ సినిమా చేయడం సంతోషంగా వుంది. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా మంచి టెక్నిషియన్స్ను ఇచ్చాడు. రథన్ సంగీతం చిత్రానికి అదనపు బలంగా వుంటుంది అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు రాసుకున్న కథకు తగిన విధంగా మంచి ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ కుదిరారు. అంతా ఫ్రెండ్లీ వాతావరణంలో ఈసినిమా చేస్తున్నాం. సినిమా ప్రారంభం నుంచే మంచి పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది అన్నారు.

## ప్రతి మహిళ చూడాల్సిన చిత్రం మెర్సి కిల్లింగ్

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్1గా తెరకెక్కిన సినిమా మెర్సి కిల్లింగ్ సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముం దుకు వస్తోంది.



సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు జి.అ మర్ సినిమాటోగ్రాఫి అందిస్తుండగా ఎం.ఎల్.రాజా సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, కోనా వెంకట్, పూరి ఆకాష్, యాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... మెర్సీ కిల్లింగ్ అనే సినిమా స్వేచ్ఛ అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. స్వేచ్ఛ పాత్రలో హారిక బాగా నటించింది. దర్శకుడు సూరపల్లి వెంకటరమణ చక్కటి కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. పార్వతీశం, ఐశ్వర్య పోటీ పడి నటించారు. నేను ఈ సినిమాలో మరో మంచి రోల్ లో ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ప్రతి మహిళ చూడవలసింది సినిమా మెర్సి కిల్లింగ్ అని సమాజంలో ఆడవారిపై జరుగుతున్న అక్ర్యూఎత్యాలు ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్ . స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని, అందరికి ఈ సినిమా కనెక్ట్ అవుతుందని అందరూ ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కష్టపడి పనిచేశారని సినిమా బాగుందని ప్రివ్యూ చూసిన అందరూ అంటుంటే సంతోషంగా ఉందని దర్శకుడు వెంకటరమణ ఎస్ తెలిపారు.

శ్రీలీల ఒక్క చిత్రంతోనే మంచి పేరు సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో పెద్ద హీరోలతో జతకట్టింది. అమ్మడు ఎలాంటి ఫోటో పోస్ట్ చేసినా క్షణాల్లో వైరల్ అవుతుంది. యంగ్ హీరోల నుంచి స్టార్ హీరోలకు ప్రమోట్ అవ్వడంతో సొగసరి క్రేజ్ రెట్టింపు అయింది. అమ్మడు హాట్ అప్పీరియన్స్ కి కాస్త దూరంగానే ఉంటుంది. సెగలు పుట్టించే భంగిమలు..ఫోటోలకు మాత్రం దూరంగా ఉంటుంది. అలాగని స్కిన్ షోకి దూరంకాదు. ఓ మోతాదు డోస్ లో అలరిస్తుంటుంది. వీలైనంత వరకూ డిజైనర్ దుస్తుల్లో కటౌట్ కి తగ్గ ఎంపికలతోనే హైలైట్ అవుతుంది. తాజాగా సొగసరి మరో కొత్త ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా పింక్ వర్ణం దుస్తుల్లో వావ్ అనిపించే లుక్ తో ఆకట్టుకుంటుంది. సొగసరి స్కిన్ టోన్ పై ఈ వర్ణం ఎంతో అందంగా కనిపిస్తుంది. స్కిన్ సైతం రోజ్ బ్యూటీ తలపించేలా మ్యాకప్ అయింది. హెయిర్ కి గోల్డ్ కలర్ టచప్ ఇచ్చింది. చెవులకు ధరించిన రింగులు..అమ్మడి మ్యాకప్ ప్రతీది శ్రీలీలని మరింత అందంగా ఆవిష్కరించాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. హీరోయిన్ రీఎంట్ర ఇక ఆ బ్యూటీని ఆకాశానికి ఎత్తకుండా ఆపేది ఎవరు? అమ్మడి అభిమానులంతా తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు.



పింక్ మ్యాజిక్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044